జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 04 ఆగస్టు 2025 | సంపుటి: 18 | సంచిక: 149 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , శ్రావణ మాసము , దక్షిణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:04 AM , సూర్యాస్తమయం : 06:46 PM. దిన ఆనందాది యోగము : మానస యోగము, ఫలితము: కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఈ నెల 15 నుంచే ఫాస్టాగ్ యాన్యువల్ పాస్

నేషనల్ హైవేలపై జర్నీ చేయాలంటే టోల్ ఫీజు చెల్లించాల్సిందే. టోల్ ఫీజ్ కట్టకుండా జర్నీ చేయలేం. అయితే గతంలో టోల్ గేట్ల వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో కేంద్రం ఫాస్టాగ్ ఆప్షన్ తీసుకొచ్చింది. ఫాస్టాగ్ ఉంటే చాలు.. టోల్ గేట్ల దగ్గర ఎక్కువసేపు ఆగాల్సిన అవసరం లేకుండా రయ్ మని వెళ్లొచ్చు. ఆ తర్వాత ఫాస్టాగ్ స్కీమ్‌లో కేంద్రం ఎన్నో మార్పులు

మిగతా1 2లో..

## ముగిసిన అమర్ నాథ్ యాత్ర..

కేంద్ర పాలిత ప్రాంతమైన జమ్మూ కాశ్మీర్ లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు పడుతున్నాయి. అయినా.. భక్తులు పట్టువిడవకుండా అమర్ నాథుని దర్శనానికి బయలు దేరారు. అయితే భారీ వర్షం కారణంగా యాత్రా మార్గాలు చాలా మటుకు దెబ్బతిన్నాయి. ముఖ్యంగా బాల్టాల్, పహల్గాం మార్గాల్లో మరమ్మతు పనులు జరుగుతుంటంతో యాత్రను నిలిపివేస్తున్నట్టు కశ్మీర్ డివిజనల్ కమిషనర్ విజయ్ కుమార్ బిధురీ తెలిపారు. అమర్ నాథ్ మంచు గుహలో యేడాది

మిగతా 2లో..

# అందరి కళ్ళు ఆ స్థలం పైనే ..

EPISODE — 4 —

# దర్జాగా కబ్జాకు ప్లాన్

మాయ మవుతున్న 72 సర్వే నెంబర్ స్థలం

దాదాపు 400 ఎకరాలు మాయం

- శ్రీ సత్యసాయి విద్యావిహార్ కు కేటాయించిన స్థలం ఇతరుల కబ్జా
- పట్టించుకోని అధికారులు
- ఆదేశాలు ఉన్నా ఆధీనంలోకి తీసుకోవడానికి అధికారుల వెనుకంజ
- శ్రీ సత్యసాయి విద్యా విహార్ పే రుతో సాయి విద్యానికేతన్ క బ్జాలో భూమి
- సేవా ముసుగులో వ్యాపారం
- కన్నెత్తి చూడని అధికారులు

అధికారుల వ్యవహారం పై అనుమానం

అన్ని రంగాలలో వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లా ఇప్పుడిప్పుడే అభివృద్ధి పథం లోకి అడు గు పెడుతోంది. జిల్లా కేంద్రం ది న దినాన అభివృద్ధి చెందుతు న్న తరుణంలో ఇక్కడి భూము లకు పెద్ద ఎత్తున డిమాండ్ పె రుగుతోంది. ఈ మధ్యనే కేంద్ర ప్రభుత్వం ఆదిలాబాద్ లో ఎ యిర్ పోర్ట్ తో పాటు ఆదిలా బాద్ టు వయా ఆర్మూర్ మీ దుగా పటాన్ చేరువరకు రైల్వే లైన్ మంజూరు చేసింది. ఆ పనులకు సైతం కదం తొక్కడం తో ఇక అందరి కళ్ళు అదిలా బాద్ పైనే పడ్డాయి. వ్యాపార పరంగా ఆదిలాబాద్ మరింత గా అభివృద్ధి లో దూసుకు పో యే అవకాశం ఉంది. వ్యాపార వర్గాలు, ఇతర పారిశ్రామిక వే త్తలు తదితరులు ఈ భూము లపై నజర్ పడింది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఫోర్ లైన్ జా తీయ రహదారి 44 పనులను ఆదిలాబాద్ మీదుగా పూర్తి చే సింది. ఇదే రోడ్డు ను మళ్లీ సిక్స్ లైన్ జాతీయ రహదారిగా ని ర్మించేందుకు పావులు కదుపు తోంది. స్థానిక నేతలు సైతం కేం ద్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచు తున్నారు.



ఆదిలాబాద్ బ్యూరో ఆగష్టు 3 , (ప్రజా జ్యోతి): ఆదిలాబాద్ పార్ల మెంట్ సభ్యుడు గోడం నగేష్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయ ల శంకర్ లు పలు మార్లు కేంద్ర మంత్రులను కలిసి వినతి పత్రా లు సమర్పించారు. మూత పడ్డ సిమెంట్ పరిశ్రమ కూడా మళ్లీ తెరిపించేందుకు ప్రయ త్నాలు జరుపుతున్నాయి. ఇలా అన్ని రంగాలలో అభివృ ద్ధికి ఆస్కారం ఉన్న ఆదిలాబా ద్ జిల్లా కేంద్రం తో పాటు చు ట్టుపక్కల ప్రాంతాలలో భూ ములకు మంచి డిమాండ్ పెరి గింది. వందలాది కోట్ల రూపా యల ధరలు పలుకు తున్నా యి. అయితే ఇప్పుడే తక్కువ ధర ఉన్నప్పుడే భూములను దక్కించుకోవాలన్నా తపనతో బడాబాబులు పావులు కదుపు తున్నారు. ముఖ్యంగా ప్రభు త్వ భూములపై దృష్టి సారిం చారు. ఎక్కడ దొరికితే అక్కడ ప్రభుత్వ స్థలాన్ని ఆధీనంలోకి తీసుకోవా లనే పట్టుదలతో క దం తొక్కుతున్నారు. అధికారు ల అండ దండలు తీసుకొని ఆ విలువైన భూముల పై దృష్టి సారించారు. ఇది వరకే సేవా ముసుగులో, స్వచ్ఛంద సంస్థ ల ముసుగులో, పేదల ముసు గులో వందలాది ఎకరాల

మిగతా 2 లో..

# ఏ పార్టీ నాయకులైన బీజేపీలో చేరొచ్చు

## ముస్లిం మైనార్టీలను బీసీ కోటాలోకి చేర్చడమేంటి?

- కాంగ్రెస్‌తో కాంప్రమైజ్ అయ్యే ప్రసక్తే లేదు
- మరికొన్ని రోజుల్లో పార్టీ స్వరూపమే మారిపోతుంది
- బీజేపీ తెలంగాణ చీఫ్ రాంచందర్ రావు



కరీంనగర్‌లో విభేదాలే తప్ప వర్గపోరు లేదని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు అన్నారు. ఈటలపై ఎక్కడా వ్యతిరేక పోస్టులు రాలేదని.. ఆయనతో అన్ని విషయాలు చర్చించినట్లు తెలిపారు. వలసనేతలకు పార్టీలో అవకాశాలు లేవు అనేది అవాస్తవమని.. ఏ పార్టీ నాయకులైన బీజేపీలో చేరొచ్చని తెలిపారు. మతపరమైన రిజర్వేషన్లకు తాము వ్యతిరేకమని.. ముస్లిం మైనార్టీలను బీసీ కోటాలోకి తేవడం కరెక్ట్ కాదన్నారు. 42శాతం రిజర్వేషన్లలో ముస్లింలకు వాటా ఇస్తే ఒప్పుకునేది లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌తో కాంప్రమైజ్

మిగతా 12 లో..

# టారిఫ్‌లలో ఏ మార్పు ఉండదు

- సుంకాలు తగ్గించే పసక్తేలేదు
- అమెరికా వాణిజ్య ప్రతినిధి వెల్లడి



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పలు దేశాలపై విధించిన సుంకాలు ఆగస్టు 1వ తేదీ నుంచి అమలులోకి వచ్చాయి. ఆగస్టు 1, 2025 గడువులోపు కెనడా, బ్రెజిల్, భారతదేశం, తైవాన్, స్విట్జర్లాండ్ దేశాలపై ట్రంప్ కొత్త టారిఫ్ రేట్లను నిర్ణయించారు. ఈ సమయంలో అమెరికా ట్రేడ్ ప్రతినిధి జేమిసన్ గ్రీర్ ఆదివారం (ఆగస్టు 3, 2025) నాడు ఏ దేశాలపై ట్రంప్ సుంకాలు విధించారో, అందులో ఎటువంటి మార్పు ఉండదని స్పష్టం చేశారు.అమెరికా న్యూస్ ఛానల్ సిబిఎస్ నివేదిక ప్రకారం, అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమిసన్ గ్రీర్ మాట్లాడుతూ.. చాలా దేశాలతో అమెరికా వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నప్పటికీ, అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయించిన సుంకాలు అలాగే

మిగతా 2 లో..



# రాష్ట్రపతితో మోదీ, అమిత్ షా భేటీ

భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా గంటల వ్యవధిలో భేటీ కావడం ఇప్పుడు దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. వీరి వరుస భేటీల వెనక కారణాలు తెలియనప్పటికీ గంటల వ్యవధిలోనే ఇరువురు కీలక నేతలు రాష్ట్రపతితో సమావేశం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆదివారం సాయంత్రం రాష్ట్రపతి భవన్‌కు వెళ్లిన కేంద్ర మంత్రి

మిగతా 2 లో..

## ఎన్నికల కమిషన్ ఆహ్వానం

ఢిల్లీకి వెళ్లనున్న బీఆర్ఎస్ నేతల బృందం

ఢిల్లీలోని నిర్వచన్ సాధన్ ప్రధాన కార్యాలయంలో ఆగస్టు 5 మధ్యాహ్నం 3:00 గంటలకు దేశంలోని రాజకీయ పార్టీలతో ఎన్నికల కమిషన్ సమావేశం నిర్వహించనుంది. ఈ సమావేశానికి భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ప్రతినిధి బృందాన్ని భారత ఎన్నికల కమిషన్

మిగతా 12 లో..

## ఆగస్టు 7న ఇండియా కూటమి కీలక భేటీ

గత ఎన్నికల్లో 70 నుంచి 80 లోక్‌సభ స్థానాల్లో రిగ్గింగ్ జరిగిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆరోపణలు చేసిన మరుసటి రోజే మరో విషయం వెలుగులోకి వచ్చింది. లోక్‌సభ విపక్ష నేత రాహుల్‌గాంధీ తన నివాసంలో ఆగస్టు 7న (గురువారం) రాత్రి విపక్ష ఇండియా

మిగతా 12 లో..

# ఏఐతో కొన్ని ఉద్యోగాలకు ముప్పు తప్పదు

ఏఐ పురోగతి వేగం చాలా ఆశ్చర్యపరిచింది

మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్



కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికత శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో, దాని ప్రభావంపై మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఆసక్తికరమైన విశ్లేషణ చేశారు. ఏఐ రాకతో పారాలీగల్స్, ఎంట్రీ-లెవల్ అకౌంటెంట్ల వంటి కొన్ని ఉద్యోగాలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆయన అంగీకరించారు. అయితే, ఇదే సమయంలో అభివృద్ధి చెందుతున్న

మిగతా 12 లో..



# బాహుబలి సీన్ రిపీట్..

దేశమంతటా కూడా వర్షాలు దంచి కొడుతున్నాయి. ఈ క్రమంలో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఈ నేపథ్యంలో యూపీలోని ప్రయాగ్ రాజ్ లో కుండపోతగా వానలు కురుస్తున్నాయి. దీంతో జనజీవనం అంతా అస్త వ్యస్తంగా మారిపోయింది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయిపోయాయి. జనాలు బైటకు వెళ్లాలంటేనే భయంతో వణికిపోతున్నారు. రోడ్లన్నినీళ్లతో నిండుకుండల్ని తలపిస్తున్నాయి. ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వానలతో గంగా నది ఉగ్రరూపం దాల్చింది. అయితే.. వరదతో

మిగతా 2 లో..

# యూపీలో ఘోర ప్రమాదం..

కాలువలోకి దూసుకెళ్లిన కారు

11మంది మృతి, నలుగురికి గాయాలు

ఉత్తరప్రదేశ్‌లో ఆదివారం నాడు ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. భక్తులతో వెళుతున్న ఒక వాహనం అదుపుతప్పి కాలువలో పడటంతో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ హృదయ విదారక ఘటన గోండా జిల్లాలో జరిగింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ ప్రమాదంలో మరో

మిగతా 12 లో..



# సంపాదకీయం

## సోలార్ కంపెనీలను ప్రోత్సహించాలి

ఇంధన వనరులు తరగిపోవడం, జలవిద్యుత్ ప్రాజెక్టులు ఖరీదైనవిగా మారడంతో ఇప్పుడు సోలార్ విద్యుత్‌పై దృష్టి పడింది. కేంద్రం కూడా సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం ఇస్తోంది. అందుకు తగ్గట్లుగా వ్యక్తిగత ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే సబ్సిడీలు ఇస్తున్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో సోలార్‌పై పరిశోధనలు పెరగాలి. ఎపి సిఎం చంద్రబాబు నాయుడు సోలార్ పవర్ ఉత్పత్తిపై పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టారు. అలాగే సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రీన్ ఎనర్జీ తమ ప్రాధాన్యంగా చెబుతున్నారు. ఇది సాకారమైతే మంచి ఫలితాలు వస్తాయి. అలాగే సోలార్ ఎనర్జీ ఉత్పత్తితో పాటు నిల్వ చేసుకునే అవకాశాలపైనా పరిశోధనలు జరగాలి. కేంద్ర రాష్ట్రాలు కలసి ఈ దిశగా అడుగులు వేయాలి. సోలార్ విద్యుత్‌పై జాతీయ విధానాలకు ప్రయత్నాలు చేయాలి. తక్కువ ఖర్చుతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా గ్రామాలకు వెలుగులు విరజిమ్మాలి. అయితే ఇది జాతీయ సమస్య. దీనిపై జాతీయ విధానం రావాలి. సంప్రదాయ విద్యుత్‌తో పోలిస్తే సోలార్ విద్యుత్ ఖరీదైనదిగా చెబుతున్నారు. కానీ అధ్యయనం, పరిశోధనలు చేస్తే దీనిని చౌకగా తాయరు చేసే విధంగా అవకాశాలను అందిపుచ్చుకోవాలి. ఈ క్రమంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తిని చౌకగా ఉత్పత్తి చేసి దేశంలో మారుమూల గ్రామాల్లో సైతం వెలుగులు నింపేలా చేయవచ్చు. ఇది పాలకుల చిత్తశుద్ధి, సమర్థతపై ఆధారపడి ఉంటుంది. నిరంతర విద్యుత్ అందితేనే ప్రగతి వేగం పుంజుకుంటుంది. భవిష్యత్‌లో మరిన్ని పరిశ్రమలు రావడానికి ఆస్కారం ఉంటుంది. నిజానికి మనదేశంలో అనేక సహజ వనరులు ఉన్నాయి. వాటిని ఉపయోగించాలి. నిరంతర విద్యుత్ సాధిస్తే దానికి అనుబంధంగా అనేక విధాలుగా దేశం పురోగమిస్తుంది. సోలార్‌తో నడిచే వాహనాలు కూడా రాగలవు. ఎలక్ట్రిక్ వాహనాలు మెల్లగా వస్తున్నాయి. దీని మార్కెట్ కూడా పెరుగుతోంది. దీంతో సోలార్ విద్యుత్ పెరిగితే అప్పుడు పెట్రో ఉత్పత్తులపైనా భారం తగ్గుతుంది. దేశంలోనే సోలార్ ఉత్పత్తుల కు మంచి ఆదరణ ఉంటుంది. నిజానికి రోడ్లు, మంచినీరు, విద్యుత్ అన్ని గ్రామాలకు ఇవ్వగలిగితే అంతకుమించిన అభివృద్ధి మరోటి ఉండదు. మనదేశంలో వనరులకు కొదవ లేదు. సోలార్ అందుబాటులోకి వస్తే ...కాలుష్య రహిత పరిశ్రమలకు ప్రాధాన్యత పెరుగుతుంది. అలాగే సోలార్ విద్యుత్ ఉత్పత్తిని కూడా చేపడుతున్న కంపెనీలు ముందుకు రాగలవు. పారిశ్రామిక సెజ్‌లలో ప్రత్యేక రాయితీలు కల్పించవచ్చు. దీంతో పెట్టుబడి దారులకు ఎలాంటి ఇబ్బందులు కలగడం లేదు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసే కంపెనీలను ప్రోత్సహించాలి. ఆ దిశంగా మన ఐఐటిలు పరిశోధనలు జరపాలి. దీనిపై పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మేకిన్ ఇండియా అంటున్న ప్రధాని మన ఐఐటిల్లో సోలార్ విద్యుత్ పరిశోధనలకు పెద్దపీట వేయాలి. అంతే కాకుండా ఉన్న పరిశ్రమలను సోలార్‌తో నడిపించే అవకాశం ఉన్నవాటికి అదనంగా విస్తరించుకోవడానికి రాయితీలు ఇచ్చి ప్రోత్సహించాలి. టెస్లా, మహింద్రా, టాటా సహా అనేక కంపెనీలు విద్యుత్ వాహనాలు విడుదల చేస్తున్నాయి. వీటికి ఛార్జింగ్ సమస్యలు ఉన్నాయి. విదేశాల్లో ముఖ్యంగా అమెరికా తదితర యూరోప్ దేశాల్లో ఉన్నట్లుగా దారిపొడవునా ఛార్జింగ్ స్టేషన్లు రావాలి. అప్పుడే విద్యుత్ వాహనాలకు గిరాకీ పెరుగుతుంది. తద్వారా కర్బన ఉద్గారాల విడుదల తగ్గుతుంది. దేశంలో తొలి సారిగా ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆటోమోటివ్ టెక్నాలజీ ధృవీకరణ పొందిన ఉత్పాదనతో ఎలక్ట్రిక్ వాహనాలను విడుదల చేసింది. గుమ్మడిదల మండలం అన్నారం పారిశ్రామికవాడ లోని సోలార్ ప్రీమియర్ మాడ్యుల్ పరిశ్రమ రాయితీలను సద్వినియోగం చేసుకోవడానికి అదనంగా మరో సోలార్ యూనిట్‌ను విస్తరించింది. పెట్టుబడులు పెట్టి ఉన్న పరిశ్రమను అదనంగా విస్తరించింది. దీంతో అదనంగా 200 మెగావాట్ల విద్యుత్ తయారుచేయనుంది. అంతే కాకుండా సోలార్‌తో నడిచే ఎలక్ట్రిక్ వాహనాలను తయారు చేసి విడుదల చేశారు. అవసరమైన నైపుణ్య శిక్షణ ఇచ్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. సోలార్ ఉత్పత్తి పెరిగితే పెట్రోల్, డీజిల్ వాహనాలకు స్వస్తి పలకనుంది. ఈ-వాహనాలు వస్తే వాయు కాలుష్యం తగ్గి పర్యావరణం ను రక్షించే విధంగా మారనుంది. సోలార్ పరిశ్రమలను స్థాపించే వారికి రాయితీలను విస్తరిస్తామని కూడా ప్రభుత్వాలు ప్రకటించాయి. సంగారెడ్డి పరిశ్రమ వ్యాపార విస్తరణలో భాగంగా వచ్చే ఐదేండ్ల కాలంలో ఈయూనిట్ సామర్థ్యాన్ని వెయ్యి మెగావాట్ల పెంచనున్నారు. దీంతో రాష్ట్రంలో నీటి విద్యుత్‌కు తోడుగా సోలార్ విద్యుత్ రానుంది. ఇందు కోసం రూ. 12 వందల కోట్ల పెట్టుబడితో ప్రత్యేక యూనిట్‌ను ఏర్పాటు కానుంది. పైలట్ ప్రాజెక్ట్‌గా పరిశ్రమలో సోలార్ వాహనాలు, అదనంగా సోలార్ విద్యుత్‌ను తయారు చేయనున్నారు. దీని వల్ల ప్రత్యక్షంగా పరోక్షంగా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి.

## బాహుబలి సీన్ రిపీట్..

మొదటిపేజీ తరువాయి..

యూపీలోని పలునగరాలు నీళ్లలో చిక్కుకున్నాయి. ముఖ్యంగా ప్రయాగ్ రాజ్ లో భారీ వరద నీరు నివాస సముదాయంలో వచ్చింది. అయితే.. ఒకచోట మెడవరకు ఉన్న నీటిలో నుంచి తమ నవ జాత శిశువును తల్లిదండ్రులు మరో ప్రదేశానికి తీసుకెళ్లారు. చోటా బఘాడా ప్రాంతానికి చెందిన దంపతులు తమ నవజాత శిశువును ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు అష్టకష్టాలు పడ్డారు. పీకల్లోతున్న వరద నీటిలో వారిద్దరూ చిన్నారిని తీసుకెళ్తున్నారు. అక్కడున్న కొంత మంది ప్రజల అవస్థల్ని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది కాస్త వైరల్ గా మారింది. దీనిపై యూపీలోని అపోసిషన్ పార్టీలు మండిపడుతున్నాయి.

## రాష్ట్రపతితో మోదీ, అమిత్ షా భేటీ

మొదటిపేజీ తరువాయి..



అమిత్ షా, ద్రౌపదీ ముర్ముతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆ విషయాన్ని రాష్ట్రపతి కార్యాలయ వర్గాలు అధికారికంగా వెల్లడించాయి. ఫొటోను కూడా షేర్ చేశాయి. అంతకుముందు మధ్యాహ్న సమయంలో ప్రధాని మోదీ కూడా రాష్ట్రపతితో భేటీ అయ్యారు. ఆ విషయాన్ని కూడా రాష్ట్రపతి వర్గాలు తెలిపాయి. రాష్ట్రపతితో ప్రధానమంత్రి, హోంమంత్రి సమావేశాల వెనుక గల కారణాలు తెలియరాలేదు. ఇటీవల యునైటెడ్ కింగ్‌డమ్, మాల్దీవులకు వెళ్లిన తర్వాత ప్రధానితో రాష్ట్రపతి సమావేశం ఇది మొదటిది. ప్రస్తుతం పార్లమెంటు వర్షాకాల సమావేశాలు కొనసాగుతున్నాయి. జులై 21న మొదలైన సమావేశాలు ఆగస్టు 12 వరకు జరగనున్నాయి. ఇటీవలే ఆపరేషన్ సిందూర్‌పై ఉభయ సభల్లో చర్చ జరిగింది. ఆ తర్వాత బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎలక్షన్ కమిషన్ నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేయడంపై పార్లమెంటులో ప్రతిష్టంభన నెలకొంది. అలాగే, గతవారం మణిపుర్‌లో రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలలు పొడిగించాలని లోక్‌సభ ఆమోదించింది. రాజ్యసభ ఇంకా ఈ ప్రతిపాదనను చర్చకు తీసుకోలేదు. ఫిబ్రవరి 13న ఈశాన్య రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారు. మరోవైపు, భారత్ నుంచి ఎగుమతులపై 25 శాతం సుంకాలతోపాటు రష్యా నుంచి సైనిక పరికరాలు, చమురు కొనుగోలు కారణంగా జరిమానా వేసినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన కొన్ని రోజుల తర్వాత కూడా ప్రధాని రాష్ట్రపతితో సమావేశం జరిగింది.

జూలై 21న జగదీప్ ధన్‌ఖడ్ ఆరోగ్య కారణాలను పేర్కొంటూ ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేసిన దాదాపు రెండు వారాల తర్వాత కూడా ఇదే జరిగిన సమావేశం. ఉపాధ్యక్షుడి ఎన్నిక సెప్టెంబర్ 9న జరుగుతుందని ఎన్నికల సంఘం ఇటీవల ప్రకటించింది. ఉపాధ్యక్ష ఎన్నిక కోసం ఎలక్టోరల్ కాలేజీలో రాజ్యసభకు ఎన్నికైన, నామినేట్ అయిన సభ్యులతోపాటు లోక్‌సభ సభ్యులందరూ ఉంటారు.

# దర్జాగా కబ్జాకు ప్లాన్



మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమయ్యాయి. అధికారులు కొందరు ప్రభుత్వ భూములను అప్పనంగా దారాదత్తం చేశారు. అందిన కాడికి దండుకొని, వారికి నచ్చిన రీతిలో పెద్ద మొత్తంలో ముడుపులు స్వీకరించి ప్రభుత్వ భూములను పంచి పెట్టారు. ఇందులో భాగంగా ప్రస్తుతం వివాదస్పదంగా ఉన్న ఆదిలాబాద్ జిల్లా మావల మండలం బట్టి సావర్గాం గ్రామ శివారులో ఉన్న 72 సర్వే నంబర్ స్థలం పైనే అందరి కళ్ళు కేంద్రీకృతమై ఉన్నాయి. సర్వే నంబర్ లోని ఇప్పటికే అనేక మంది బడా బాబుల చేతిలో ఉన్నాయి. ఈ భూమి పై ముఖ్యంగా పెద్దల కన్ను బాగా ఉంది. దాదాపు 4వందల ఎకరాల్లో ఉన్న ఈ సర్వే నంబర్ స్థలంను కొద్ది కొద్దిగా బడాబాబులు ఆక్రమించుకున్నారు. చాలా మంది చేతుల్లోకి వెళ్లింది. ఉన్న అతి కొద్ది స్థలం ను సైతం నొక్కేసేందుకు కూడా ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ స్థలం స్వాధీనం కొరకు అనేక కుట్రలు పన్నుతున్నారు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఈ స్థలం ను దశల వారిగా భూ బకాసురులు నొక్కేస్తునే ఉన్నారు. సొసైటీల పేరుతో అనేక మంది పెద్దలు ఇందులో వందల ఎకరాల స్థలంను తమ కబంద హస్తాల్లోకి తీసుకున్నారు. అనేక మంది సొసైటీల పేరుతో, పేద రైతుల పేరుతో ప్రభుత్వంకు దరఖాస్తులు చేసుకుని, అధికారుల అండదండలుతో పట్టాలు చేసుకున్నారు. కొందరైతే ఈ స్థలం మాదీ అంటూ ఇళ్లను సైతం నిర్మించుకున్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ లో ఉన్న లోసుగులను ఆసరాగా చేసుకొని అధికారులకు అంతో ఇంతో ముట్ట జెప్పి నకిలీ పత్రాలు సృష్టించి, అధికారులను తప్పు దోవ పట్టించి తమ పేరు పై రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మరికొందరు సొసైటీల పేరుతో ప్రభుత్వం నుంచి ఆ స్థలంను అతి తక్కువ ధరకు తీసుకుని అధికారులను బుకాయించి పట్టాలు చేసుకొని ఇళ్ల స్థలాలు గా మార్చి విక్రయిస్తున్నారు. ప్రస్తుతం ఈ స్థలం కు అధిక డిమాండ్ ఉంది. ప్రభుత్వం అనేక ప్రభుత్వ కార్యాలయాలను ఈ స్థలంలోనే నిర్మిస్తోంది. ప్రస్తుతం నూతన కలెక్టరేట్ భవనం కూడా నిర్మిత మవుతోంది. ఇందు లో దాదాపు 25 లక్షల నుంచి 50 లక్షలకు ఒక ప్లాటు చొప్పున విక్రయిస్తున్నారు. అయితే ఈ స్థలంకు అధిక డిమాండ్ ఉండడంతో పెద్దల కన్ను పడింది. ఈ భూములు కోట్లాది రూపాయల, విలువ పలుకుతున్నాయి. ఇదివరకే అనేక మంది ఈ స్థలం పై నకిలీ పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్ చేసుకున్న ఘటనలు కూడా వెలుగులోకి వచ్చాయి. కొందరు ఇందులో పట్టాలు చేసుకున్న నకిలీలు కోర్టు స్టేలతో కొనసాగుతున్నారు.

**వివాదం లో పుట్టపర్తి శ్రీ భగవాన్ సత్యసాయి సేవా సమితి స్థలం**

శ్రీ శ్రీ భగవాన్ పుట్టపర్తి సత్య సాయి సేవా సమితి ఆర్గనైజేషన్ పేరుతో విద్యా సంస్థను నెలకొల్పేందుకు ప్రభుత్వానికి 1996 లో ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుంది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఓ ప్రముఖ వైద్యుడు ఆ సేవా సమితి కి అధ్యక్షుడి హోదాలో ప్రభుత్వానికి విద్యావిహార్ నెలకొల్పడానికి దరఖాస్తు చేశారు. అయితే ప్రభుత్వం బట్టి సావర్‌గాం శివారులోని 72 సర్వే నంబర్ లో 13.31 ఎకరముల స్థలమును సత్యసాయి ఆర్గనైజేషన్ వారికి విద్యా సంస్థను నెలకొల్పేందు కు కేటాయించింది. దాదాపు 40 నుంచి 50 ఎకరాలు స్థలం అవసర మని వారు దరఖాస్తు చేసుకోగా అందులో నుండి కేవలం 13.31ఎకరములు మాత్రమే ప్రభుత్వం కేటాయించింది. అది కూడా పలు షరుతులు, నిబంధనలు విధించి ఆ భూమి ని కేటాయించింది. 50 శాతం మంది పేదలకు ఇందులో ఉచిత విద్యను అందించాలని, అన్ని వసతులతో కూడిన పక్కా భవనాన్ని నిర్మించాలని, స్వలాబాపేక్షకు ఉపయోగించరాద ని, దీనికి పదివేల రూపాయలు చొప్పున ఎకరానికిరాయల్టీ చెల్లించాలని, నిబంధనలు విధించి కాల పరిమితిని విధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో సత్యసాయి అర్గనైజేషన్ అనే సంస్థను నెలకొల్పి దానికి స్థానిక ఓ ప్రముఖ వైద్యుడు డాక్టర్ ప్రకాష్ చైర్మన్ హోదాలో సత్యసాయి విద్యా విహార్ అనే ట్రస్ట్ ని ఏర్పాటు చేశారు. అయితే ఆ ట్రస్టు ముసుగులో చాకచక్యంగా వ్యవహారించి ఆ ప్రముఖ వైద్యుడు 1997 ఫిబ్రవరి 4న తన కుటుంబ సభ్యులతో కూడిన శ్రీ సత్యసాయి విద్యా విహార్ పేరుతో ట్రస్టును ఏర్పాటు చేశారు. అంతే కాదు ప్రభుత్వం విధించిన నిబంధనలను అనుసరించి రూ 10 వేల చొప్పున ఎకరానికి చాలాన్ రూపంలో ప్రభుత్వానికి చెల్లించారు. మొత్తం 1,37,750 వేల రూపాయలను ప్రభుత్వానికి చాలానా రూపంలో చెల్లించారు. దీంతో అప్పటి జిల్లా కలెక్టర్ 13.31 ఎకరాలు స్థలం ను సత్యసాయి ఆర్గనైజేషన్ సంస్థకు కేటాయించారు. 1999 జులై 31న పదివేల రూపాయల చొప్పున చెల్లించారు. సత్యసాయి విద్యా విహార ఆర్గనైజేషన్ కు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే శ్రీ సత్యసాయి సేవాసమితి ఆర్గనైజేషన్ ఆదిలాబాద్ చైర్మన్ గా కొనసాగుతున్న డాక్టర్ ప్రకాష్ 16–2–1999లో మళ్లీ దరఖాస్తు చేసుకోగా అప్పటి ప్రభుత్వం జీవో ఎంఎస్ 602 ప్రకారం తేదీ 31–7–1999లో 13.31 ఎకరాల స్థలంను పదివేల రూపాయలకు ఎకరానికి చొప్పున పలు నిబంధనల ప్రకారం కేటాయించింది. సత్యసాయి సేవా సమితి ఆర్గనైజేషన్ కు 13.31 ఎకరాలు స్థలం కేటాయిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీచేశారు. అయితే పుట్టపర్తి శ్రీ భగవాన్ సత్య సాయి సేవా సమితికి ఎలాంటి సంబంధం లేని శ్రీ సత్య సాయి విద్యాని కేతన్ పేరుతో ప్రముఖ వైద్యుడు ఆ స్థలంను రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, ఆ స్థలంను సత్యసాయి విద్యా విహార్ కు అప్పగించాలని 2011లో అప్పటి కలెక్టర్ తో పాటు రాష్ట్ర రెవెన్యూ కమిషనర్ కు సైతం కొందరు సత్యసాయి సేవా సమితి సభ్యులు ఫిర్యాదులు చేశారు. అప్పటికి ఆ పాఠశాలకు సంబంధించిన భవనాన్ని నిర్మించ లేకపోయారు. దీంతో ప్రభుత్వం రెండు నెలలు గడువు విధించడంతో గడువులోపు బిల్డింగ్ నిర్మించక పోవడం వల్ల అధికారులు నోటీసులు జారీ చేశారు. దీంతో చకచక అక్కడ బిల్డింగ్ నిర్మాణం చేపట్టారు. కానీ నిబంధనల మేరకు 50 శాతం మంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలనే నిబంధన ను పాటించలేదు. దీంతో ట్రస్ట్ కు చెందిన కొందరు మళ్లీ ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ఆ స్థలం శ్రీ సత్యసాయి విద్యా విహారకు చెందిందని, అయితే ప్రముఖ వైద్యుడు తన కుటుంబ సభ్యులపై రిజిస్ట్రేషన్ చేయించుకుని, ఆక్రమించుకునే కుట్ర పన్నుతున్నారని, ప్రభుత్వం విధించిన నిబంధనలు ఏమాత్రం పాటించడం లేదని, రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. దీంతో విచారణ జరిపిన అధికారులు రాష్ట్రరెవెన్యూ శాఖ నుంచి ఆ భూమిని ప్రభుత్వం సత్యసాయి విద్యాని కేతన్ పేరిట చేసుకున్న రిజిస్ట్రేషన్ ను రద్దు చేస్తూ తమ ఆధీనం లోకి తీసుకోవాలని కలెక్టర్ కు, సీసీఎల్ నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రభుత్వం ఆ భూమిని ఆధీనంలోకి తీసుకు నేందుకు ప్రయత్నాలు కావడం తో అప్పుడే సత్యసాయి విద్యా విహార్ కు కేటాయించిన స్థలం లో సత్యసాయి విద్యాని కేతన్ పేరుతో ఒక పాఠశాల భవనం ను నిర్మించారు. శ్రీ సత్యసాయి విద్యా విహార్ కు కేటాయించిన స్థలమును ప్రముఖ వైద్యుడు పేరు మార్పు చేసి విద్యాని కేతన్ గా అధికారులను తప్పు దోవ పట్టించి రిజిస్ట్రేషన్ చేయించుకుని పాఠశాల నెల కొలిపారని ఆ ప్రముఖ వైద్యుని కి ప్రస్తుతం అందులో నిర్మించిన పాఠశాలకు, శ్రీ సత్యసాయి విద్యావిహార్ కు ఎలాంటి సంబంధం లేదని, దానిని వెంటనే ప్రభుత్వం తన కస్టడీ లోకి తీసుకొని సత్యసాయి విద్యావిహార్ కు అప్పగించాలని, సిసిఎల్ కు అప్పట్లో వినతి పత్రం సమర్పించారు. ఈ మేరకు ప్రభుత్వం విచారణ జరిపి జుమ్మా పత్రిక ద్వారా 2–1–2014 లో ఆస్థలం ను తమ ఆధీనంలోకి తీసుకుంది. ప్రభుత్వం ఆధీనం లో తీసుకున్న దృష్ట్యా సత్య సాయి విద్యానికేతన్ ను నెల కొల్పిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ ప్రకాష్ దాని పై హైకోర్టు నుండి స్టే తీసుక వచ్చి ఆ పాఠశాల ను ఇతరులకు అద్దెకు ఇచ్చారు. మొదట ప్రభుత్వం సొంత లాభాపేక్షకు ఆ స్థలం వాడుకోరాదని, కేవలం సేవ కోసం వాడుకోవాలని, 50 % విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలని, తదితర నిబంధనలు తుంగలో తొక్కి స్థలంను వ్యాపారానికి ఉపయోగించడం కలకలం రేపుతోంది. ప్రముఖ ఓ రాజకీయ నాయకుడు ఈ పాఠశాలను ఆ ప్రముఖ వైద్యుని వద్ద అద్దెకు తీసుకొని కొనసాగిస్తున్నారు. ఈ స్థలంను సొంతం చేసుకోవడానికి అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ ఆయన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. సత్యసాయి విద్యాని కేతన్ ను వెంటనే ఖాళీ చేయాలని, ప్రభుత్వం ఈ స్థలమును తమ ఆధీనంలోకి తీసుకుందని పేర్కొంటూ దానికి 2020లో మావల మండలం ఎమ్మార్వో ఆ పాఠశాల యజమాన్యానికి నోటీసులు జారీ చేసినప్పటికీ ప్రభుత్వం ఆ స్థలం ను తమ కస్టడీ లోకి ఇంతవరకు తీసుకోలేక పోయింది. ప్రస్తుతం ఆ పాఠశాల ను ఇతరులు అద్దెకు తీసుకొని కొనసాగిస్తున్నారు. ఇప్పటి కైనా ప్రభుత్వం ఆ స్థలమును తమ ఆధీనంలోకి తీసుకొని ఇతర ప్రభుత్వ కార్యాలయాల కు కానీ, కళాశాలలకు కానీ కేటాయించాలని స్థానికులు కోరుతున్నారు.



**బెడిసి కొట్టిన నేతల ప్రయత్నాలు**

బట్టిసావర్ గాం శివారం లోని 72 సర్వే నంబర్ లో ఉన్న శ్రీ సత్యసాయి విద్యా విహార్ కు కేటాయించిన 13. 31 ఎకరాలు స్థలంను నొక్కేసేందుకు అనేక మంది నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఈ స్థలం నుంచి జాతీయ రహదారి 44 నిర్మాణ పనులు జరగడం తో అందులో కొద్దిగా స్థలం జాతీయ రహదారికి పోగా ప్రస్తుతం అక్కడ మిగిలింది 13 ఎకరా లు మాత్రమే. ఈ స్థలంను నొక్కేయడానికి అనేక మంది నేత లు తీవ్ర ప్రయత్నాలు జరుపు తున్నట్లు తెలుస్తోంది. ఈ స్థలం నుండి జాతీయ రహదారి నిర్మాణం కావడం వల్ల ప్రస్తుతం ఆ స్థలం ధర కోట్లాది రూపాయలు పలుకుతుంది. నేతలు చేసిన ఆ ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. గతంలో మంత్రిగా కొనసాగిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిలుకూరి రామచంద్రారెడ్డి ఈ స్థలంను ఎట్టి పరిస్థితుల్లో తన అధీనం లోకి తీసుకోవాలని తీవ్ర ప్రయత్నాలు జరిపి విఫలమైనట్లు తెలిసింది. ఆ తర్వాత వచ్చిన ఎమ్మెల్యే వామన్ రెడ్డి, ఆ తర్వాత వచ్చిన జోగు రామన్నల కన్ను కూడా ఈ స్థలం పై పడ్డట్లు తెలిసింది. వారు తమ ఆధీనంలోకి తీసుకోవడానికి అనేక ప్రయత్నాలు జరిపారు. అయినప్పటికీ వారి ప్రయత్నాలు ఫలించలేదు. అయితే ప్రస్తుతం కొందరు బిజెపి నాయకులు కూడా ఈ స్థలం ను నొక్కేయడానికి ప్రయత్నాలు చేసినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఇటీవల ఒక బీజేపీ నాయకుడు ఈ స్థలము ను తన ఆధీనంలోకి తీసుకోవడానికి నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి స్థలమును కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరిపినట్లు సమాచారం. పలుగు కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నాయకులతోపాటు పలువురు ప్రముఖ వ్యాపారులు కూడా ఈ స్థలంను నొక్కేయడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

**ప్రభుత్వ స్థలం లేక వెనక్కి మళ్ళిన ప్రభుత్వ కళాశాలలు**

అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నెలకొల్పేందుకు ప్రభుత్వం పలు కళాశాలలను మంజూరు చేసింది. అయితే ఇక్కడ ప్రభుత్వ స్థలం లేకపోవడం వల్ల అవి వెనక్కి మళ్ళీ పోతున్నాయి. ఇదివరకే జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, గిరిజన యూనివర్సిటీ కళాశాలలు మరికొన్ని యూనివర్సిటీలు వెనక్కి మళ్ళీ పోయాయి. ఇలా మరికొన్ని కేంద్ర ప్రభుత్వ సంస్థలు కూడా వెనక్కి మళ్ళీ పోయినట్టు తెలుస్తోంది. ప్రభుత్వం స్థలాలు కేటాయిస్తే అనేక పరిశ్రమలు కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వం ఇటీవలే ఎయిర్ పోర్టును సైతం ఆదిలాబాద్ లో మంజూరు చేసింది. ఆదిలాబాద్ నుండి వయా ఆర్మూర్ మీదుగా పటాన్ చేరు వరకు రైలు మార్గం మంజూరు చేసింది. దాని పనులు కూడా త్వరలోనే ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీనితో ఈ పనులు ప్రారంభమైతే ఆదిలాబాద్ భూములకు మరింత డిమాండ్ పెరిగే అవకాశం ఉంది. అనేక పరిశ్రమలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. అయితే ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసుకునేందుకు అనేకమంది తీవ్ర ప్రయత్నాలు జరుపుతున్నారు. అద్దె రూపంలో తమ ధీనంలోకి తీసుకొని నకిలీ పత్రాలు సృష్టించి వాటిని రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. అద్దే రూపంలో తీసుకొని వాటిని నొక్కేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

## ఈ నెల 15 నుంచే ఫాస్టాగ్ యాన్యువల్ పాస్

మొదటిపేజీ తరువాయి..

చేసింది. ఫాస్టాగ్ యాన్యువల్ ప్లాన్‌ను తీసుకొచ్చింది. ఆగస్టు 15 నుంచి ఇది అందుబాటులోకి రానుంది. ప్రస్తుత ఫాస్టాగ్ వ్యవస్థ మునుపటిలాగే కొనసాగుతుంది. అయితే పాస్ తీసుకునే ముందు మీరు దానికి అర్హులా..? కాదా అనే విషయం తెలుసుకోవాలి. మీరు ఈ పాస్ కోసం కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చు లేదా ఇప్పటికే ఉన్న ఫాస్టాగ్‌ను ఉపయోగించవచ్చు. కానీ మీ వాహనం %వాహానాచీ% డేటాబేస్‌లో చెల్లుబాటులో ఉండాలి. ఫాస్టాగ్ స్టిక్కర్‌ను వాహనం యొక్క విండ్‌షీల్డ్‌పై అతికించాలి. వాహనం యొక్క రిజిస్ట్రేషన్ నంబర్ బ్లాక్‌లిస్ట్‌లో ఉండకూడదు వంటి కొన్ని షరతులు ఉన్నాయి. ఫాస్టాగ్‌లో ఛాసిస్ నంబర్ మాత్రమే నమోదు చేస్తే.. దానిపై వార్షిక పాస్ ఇవ్వరు. దీని కోసం మీరు వాహనం యొక్క రిజిస్ట్రేషన్ నంబర్‌ను అప్‌డేట్ చేయించాలి. ఈ పాస్ కార్లు, జీపులు, వ్యాన్లు వంటి ప్రైవేట్ వాణిజ్యేతర వాహనాలకు మాత్రమే చెల్లుతుంది. ఫాస్టాగ్‌ను యాక్టివేట్ చేసే ముందు %వాహానాచీ% డేటాబేస్‌తో కన్ఫార్మ్ చేసుకుంటారు. ఒకవేళ వాణిజ్య వాహనం ఈ పాస్‌ను ఉపయోగిస్తే.. అది ఎటువంటి నోటీసు లేకుండా వెంటనే రద్దు చేయబడుతుంది. ఈ పాస్ జాతీయ రహదారి, జాతీయ ఎక్స్‌ప్రెస్‌వే యొక్క టోల్ ప్లాజాలలో మాత్రమే చెల్లుతుంది. మీరు రాష్ట్ర రహదారి లేదా స్థానిక సంస్థ నిర్వహించే ఎక్స్‌ప్రెస్‌వే టోల్‌లో దీనిని ఉపయోగించలేరు. లేదు. ఈ పాస్ ట్రాన్స్‌ఫర్ అవ్వదు. ట్యాగ్ అతికించిన వాహనానికి మాత్రమే చెల్లుతుంది. పాస్‌ను ఇతర వాహనంలో ఉపయోగిస్తే వెంటనే రద్దు చేస్తారు. పేమెంట్ కట్టాక.. రెండు గంటల్లోపు పాస్ యాక్టివేట్ అవుతుంది. ఈ పాస్ ప్రైవేట్ కార్లు, జీపులు, వ్యాన్లు నేషనల్ హైవేలపై ఒక సంవత్సరం లేదా 200 ట్రిప్పులు.. (ఏది ముందుగా పూర్తయితే అది) ఉచితంగా ప్రయాణించడానికి అనుమతిస్తుంది. పరిమితి చేరుకున్న తర్వాత.. పాస్ సాధారణ ఫాస్ట్‌ట్యాగ్‌గా మారుతుంది.

## ముగిసిన అమర్ నాథ్ యాత్ర..

మొదటిపేజీ తరువాయి..

పొడువునా హిమానీ నదాలు.. మంచుతో కప్పబడి ఉంటుంది. అమర్ నాథ్ యాత్ర చేసేవాళ్లకు ఆరోగ్య ధృవీకరణ పత్రం తప్పనిసరి. అమర్ నాథ్ యాత్రను తిరిగి ప్రారంభించడం సాధ్యం కాదని క్లారిటీ ఇచ్చారు. ఆదివారం నుంచి అన్ని మార్గాల్లో యాత్రను నిలిపివేస్తున్నట్టు తెలిపారు. అమర్ నాథ్ యాత్ర జూలై 3న ప్రారంభమైంది. షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 9 వరకు యాత్ర కొనసాగాలి. కానీ ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగానే ముందస్తుగానే రద్దు చేశారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 4.10 లక్షల మంది భక్తులు అమర్‌నాథ్‌ను సందర్శించినట్టు అధికారులు అంచనా వేస్తున్నారు. గతేడాది 5 లక్షల మంది అమరనాథ్ ఆలయాన్ని సందర్శించారు. హిమగిరుల్లో కొలువైన ఆ దేవదేవుడిని దర్శించుకొని తరలించాలని భక్తులు పరితపిస్తుంటారు. అమర్ నాథ్ మార్గంలో భారీ వర్షాలతో పాటు ఉగ్రవాదులు మాటు వేసి ఉన్నట్టు సమాచారం ఉంది. ఇప్పటికే ఆపరేషన్ మహాకాల్ పేరుతో పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడ్డ వారిని కేవలం 100 రోజుల్లోనే మట్టు పెడుతుంది. ఓ వైపు ఆపరేషన్ ఆలౌట్ లో భాగంగా ఇప్పటికే జమ్మూ కశ్మీర్ లో టెర్రరిస్టులను న్యూట్రలైజ్ చేశారు. భారత్ దెబ్బకు ఎవడైనా ఉగ్రదాడికి పాల్పడలంటే భయపడే పరిస్థితిలు తీసుకొచ్చారు. అమర్‌నాథ్ మంచు గుహ జమ్మూ కాశ్మీర్ రాజధాని శ్రీ నగర్ నుంచి 141 కిలో మీటర్ల డిస్టన్స్ లో ఉంది. ఇది సీ లెవల్ కు 12,756 అడుగుల ఎత్తైన లోయలో ఈ మంచు గుహలో మహాశివుడు అమరనాథుడిగా కొలువై ఉన్నాడు. మొత్తంగా 2025 యేడాదిలో అమర్ నాథ్ యాత్రకు ఇక్కడితో ఫులిస్టాప్ పడిందనే చెప్పాలి.

## టారిఫ్‌లలో ఏ మార్పు ఉండదు

మొదటిపేజీ తరువాయి..

ఉంటాయన్నారు. ట్రంప్ కెనడా నుండి వచ్చే అనేక ఉత్పత్తులపై 35 శాతం, బ్రెజిల్ మీద 50 శాతం, భారతదేశం నుంచి వచ్చే ఉత్పత్తులపై 25 శాతం, తైవాన్ పై 20 శాతం, స్విట్జర్లాండ్ నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే వస్తువులపై 39 శాతం సుంకాలు విధించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల భారతదేశంపై 25 శాతం టారిఫ్ విధిస్తున్నట్లు ప్రకటించారు. ఆగస్టు 1వ తేదీ



నుంచి ఆ సుంకాలు అములోకి వస్తాయని పేర్కొన్న ట్రంప్ ఆర్డర్స్ మీద సంతకం సైతం చేశారు. సుంకాలు విధిస్తున్న సమయంలో భారత ఆర్థిక వ్యవస్థను డెడ్ ఎకానమీ అని అన్నారు. భారతదేశం చెబుతున్న దాని ప్రకారం, ఇంకా వాణిజ్య ఒప్పందంపై అమెరికాతో చర్చలు జరుగుతున్నాయి. ట్రేడ్ డీల్ సంబంధించి అమెరికా ప్రతినిధి బృందం ఈ నెలలో భారత పర్యటనకు వచ్చే అవకాశం ఉంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సన్నిహితుడు జేమిసన్ గ్రీర్ మాట్లాడుతూ.. 70 దేశాలపై సుంకాల రేట్లు పెరిగాయి. రాబోయే రోజుల్లో సుంకాల రేట్లపై చర్చలు జరిపి వాటిని తగ్గిస్తారా అని అడగ్గా, "అలాంటిదేమీ లేదు, రాబోయే రోజుల్లో అలా ఏం జరగదు. ప్రస్తుతం ట్రంప్ నిర్ణయించిన రేట్లు ఒప్పందాల ప్రకారం ఉన్నాయి. చాలా దేశాల మంత్రులు నాతో దీని గురించి మాట్లాడాలని భావించారు. వారు అమెరికాతో ఎలా భిన్నంగా పని చేయగలరు. ట్రంప్ టారిఫ్ లకు అనుగుణంగా నడుచుకోవడం తప్ప మరో మార్గం లేదు"జేమిసన్ గ్రీర్ మాట్లాడుతూ.. ఇటీవల చైనాతో వాణిజ్య ఒప్పందం పై సానుకూల చర్చలు జరిగాయి. "మేము సిబ్బంది స్థాయిలో, నా స్థాయిలో, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో చర్చలు జరిగాయి. మేము కొన్ని సాంకేతిక సమస్యలపై పని చేస్తున్నాము. త్వరలోనే వీటికి సంబంధించి టారిఫ్ ప్రకటిస్తాం" అన్నారు.

## స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం



**బెల్లంపల్లి, ఆగస్టు 03(ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఇంటర్నల్ స్లైడింగ్ అనంతరం వివిధ కోర్సులలో ఖాళీగా ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ దేవేందర్ ఆదివారం తెలిపారు. ఎలక్ట్రానిక్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్ లో 36, మైనింగ్ ఇంజనీరింగ్ లో 12, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ లో రెండు సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు.

## గూడెంలో భరగా తరలివచ్చిన భక్తులు



**దండేపల్లి, ఆగస్టు 03 ప్రజాజ్యోతి :** మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలోని తెలంగాణ అన్నవరంగ ప్రసిద్ధి చెందిన గూడెం శ్రీ రమ సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో శ్రావణమాసంలో ఆదివారం సెలవు దినం కావడంతో ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లా తో పక్కల జిల్లాల నుంచి వందలాది మంది భక్తులు తరలివచ్చారు.ఆలయంలో దంపతులు వ్రతాలు చేసుకున్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తులతో కిటకిటలాడింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఫేక్ న్యూస్‌తో పత్రిక ప్రతిష్ఠను దెబ్బతీశాడు!

**– నవతెలంగాణ పత్రికలో వచ్చినట్లు మార్ఫింగ్ చేసిన వ్యక్తిపై జర్నలిస్టుల ఫిర్యాదు**

**కాగజ్‌నగర్ రూరల్: ఆగస్టు 03 (ప్రజా జ్యోతి) :** పత్రికలో రాని వార్తను ప్రచురించినట్లు నవతెలంగాణ పత్రిక లోగోతో మార్ఫింగ్ చేసి, సోషల్ మీడియాలో ప్రచారం చేసిన ఘటనపై కాగజ్‌నగర్ ప్రెస్ క్లబ్ తీవ్రంగా స్పందించింది. ఈ చర్య జర్నలిజం పట్ల అపనమ్మకాన్ని కలిగించడంతో పాటు, పత్రిక ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా మారిందని పేర్కొన్నారు. ఈ ఫేక్ న్యూస్‌ను చింతగూడ కోయవాగుకు చెందిన లెండుగురే శ్యామ్ రావు అనే వ్యక్తి రూపొందించి, 02-08-2025న మధ్యాహ్నం 4:53 నిమిషాలకు వాట్సాప్ గ్రూపులలో షేర్ చేశాడు. ఇది వైరల్ అవడంతో పత్రికను తక్కువ చేసే రీతిలో వ్యవహరించాడని ఆరోపణలు వచ్చాయి. ఈ విషయంపై డీఎస్పీ రామానుజం, టౌన్ సీఐ ప్రేమ్ కుమార్, ఎస్సై సుధాకర్ లకు కాగజ్ నగర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఫిర్యాదు అందజేశారు. ఈ చర్య వెనుక ఉన్న అసలు వ్యక్తులను కూడా బయటకు తీసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. డీఎస్పీ రామానుజం మాట్లాడుతూ, లెండుగురే శ్యామ్ రావుపై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని, ఈ చర్యలు భవిష్యత్తులో ఇలాంటి తప్పుడు ప్రచారాలకు అడ్డుకట్ట వేస్తాయని ప్రెస్ క్లబ్ యూనియన్ వారికి హామీ ఇచ్చారు.

## రైల్వే కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంపై మాజీ కౌన్సిలర్ పిర్సింగుల జైచందర్ ఆగ్రహం





**కాగజ్‌నగర్ రూరల్, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి) :** కాగజ్‌నగర్ పట్టణం లోని కాపువాడ వార్డు నం.06లో రైల్వే అభి వృద్ధి పనులు నిర్వాహ కుల నిర్లక్ష్యం ప్రజలకు ముప్పుగా మారింది. మున్సిపల్ ప్రధాన రహదారి పై మున్సిపాలిటీ నిధులతో వేసిన కంకర రైల్వే కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల చెరి గిపోయి బురదలో కలిసిపోయింది. రోడ్డు పూర్తిగా చిత్తడిగా మారి, వాహనదారులు కిందపడే స్థితికి చేరుకున్నారు. ఈ తీవ్రమైన సమస్యపై స్పందించిన మాజీ కౌన్సిలర్ పిర్సింగుల జైచందర్, కాలనీవాసులతో కలిసి మున్సిపల్ కమిషనర్ ఏల్పుల రాజేందర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. రైల్వే టెండర్ దక్కించుకున్న సిద్దిపేట కాంట్రాక్టర్ సూపర్వైజర్లు పనులను నిబంధనలు పాటించకుండా అప్రామాణికంగా నిర్వహిస్తున్నారని, దీనివల్ల మున్సిపల్ ఆస్తులకు, ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ నిధులతో చేసే పనుల్లో సదుద్దేశ్యం ఉండాలి. ప్రజలకు అసౌకర్యం కలగకూడదు అని జైచందర్ హెచ్చరించారు.

## దేవాపూర్ సున్నపు రాయి గనిని సందర్శించిన గనుల భద్రత డైరెక్టర్లు

**కాసిపేట ఆగస్టు 3 (ప్రజా జ్యోతి) :** కాసిపేట మండలంలోని దేవాపూర్ సున్నపు రాయి గని ని గనుల భద్రత డిప్యూటీ డైరెక్టర్ జనరల్ టి. ఆర్. కన్నన్, (సౌత్ సెంట్రల్ జోన్) అశోక్ కుమార్, గనుల భద్రత డైరెక్టర్ (హైదరాబాద్ రీజియన్-%॥%) ఎన్. నాగేశ్వర్ రావు, టి.ఎస్.ఎం.డి.సి. లిమిటెడ్ వారి దేవాపూర్ సున్నపు రాయి గని ని సందర్శించారు.యూనిట్ హెడ్ బాలగిరిధర్, రాజశేఖర్ రెడ్డి జిఎం-మైన్స్ ఆఫ్ మెస్సర్స్. టిఎస్-ఎమ్‌డిసి లిమిటెడ్, ఎన్‌పి సహారే-హెచ్‌ఓడి మైన్స్, ఆనంద్ కులకర్ణి-హెచ్‌ఓడి-హెచ్‌ఆర్ మైన్స్ అధికారులు తనిఖీ అధికారులకు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు తనిఖీ అధికారులు పని ప్రాంతాలను తనిఖీ చేసి, గనులలో భద్రతను మెరుగుపరచడానికి టిఎస్-ఎమ్‌డిసి అధికారులతో చర్చలు జరిపారు. గని కార్మికులలో అవగాహన కల్పించాలని డిజిఎంఎస్ అధికారులు గని యాజమాన్యానికి సూచించారు. కార్మికులకు సరైన శిక్షణ అందించడానికి వారి నైపుణ్యాలను మెరుగుపరచడానికి అన్ని ప్రయత్నాలు చేయాలని యాజమాన్యానికి సూచించారు గని కార్మికులకు అందిస్తున్న సంక్షేమ సౌకర్యాలను సమీక్షించి.దేవాపూర్ గనులను ప్రమాద రహిత గనులుగా మార్చడానికి భద్రతా జాగ్రత్తలు తీసుకోవాలని సురక్షితమైన ఆపరేటింగ్ విధానాలను అనుసరించాలని గని నిర్వాహకులకు అధికారులు సూచించారు.

## ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పాదయాత్రకు భారీ బందోబస్తు





**200 మంది పోలీసులకు అవగాహన కల్పించిన ఎస్పీ డాక్టర్ జి.జానకి షర్మిల**

**ఖానాపూర్ ఆగస్టు 3(ప్రజాజ్యోతి) :** అధికార పార్టీ ఏఐసిసి సభ్యులు తెలంగాణ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తో పాటు మంత్రులు పిసిసి అధ్యక్షులు డిసిసి అధ్యక్షులు నియోజకవర్గాల ఉమ్మడి జిల్లా ఇన్చార్జులు స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తదితరులతో ఆది సోమవారాలు ఖానాపూర్ పట్టణంలో జరగనున్న వివిధ కార్య క్రమాలకు నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక ఎఎంకే ఫంక్షన్ హాల్‌లో పోలీసులకు ప్రత్యక్ష అవగాహన కల్పించి దశ దిశలను సూచించారు. ఈ సందర్భంగా పాదయాత్ర శ్రమదాన కార్యక్రమాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా పోలీసులు చాకచక్యంగా మెలగాలన్నారు దురుసుగా ప్రవర్తించకుండా ఆప్యాయంగా ప్రజల్ని ప్రజా నాయకుల్ని మభ్య పెట్టి కార్యక్రమం విజయవంతం అయ్యేలా మెలగాలని ఆదేశించారు మరో జెకె ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నైట్ ఆల్ట్ చేయనున్న ఏసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌తొ పాటు సోమవారం ఉదయం జరగనున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సమావేశం స్థితిగతులను తెలుసుకొని బందోబస్తును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీలు ఉపేంద్ర రెడ్డి అవినాష్లతో పాటు డి.ఎస్.పి సీఐలు ఎస్ఎల్‌తో పాటు వందలాది మంది పోలీసులు మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## సుదర్శన భగవానుడే సర్వ రక్షకుడు భక్తి శ్రద్దలతో రెండవ సుదర్శన యాగం





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 3, (ప్రజాజ్యోతి) :** సుదర్శన భగవానుడే సర్వ అభీష్ట కారకుడని వేద పండితులు రామకన్నన్ అన్నారు. నిర్మల్ పట్టణం బాలాజీవాడలోని శ్రీ అలివేలు మంగ దేవాలయంలో ఆదివారం రెండవ మహ సుదర్శన యాగం వైభవంగా నిర్వహించారు. వేద మంత్రాలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభతో వెల్లివిరిసింది.లోక కల్యాణం భక్తులు సంకల్పించిన శ్రేయస్సు కోసం శాస్త్రోక్తంగా హోమ క్రతువును నిర్వహిస్తున్నామన్నారు. సాక్షత్ లక్ష్మీ నారాయణుని కుడి చేతిలో వేంచేసి వుండే ఈ సుదర్శనం అత్యంత మహిమన్వితమైందని వివరించారు. ఆయా అవతారాలలో సుదర్శనుడు ఆయా ఆయుధాలతో లోక సంరక్షణ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మికవేత్త క్లాస్ వన్ కాంట్రాక్టర్ లక్కాడి జగన్మోహన్ రెడ్డి ధర్మకర్తలు ధనాని వాల పరివారం, దేవరకోట మాజీ ఛైర్మన్ ఆమెడ శ్రీధర్, డాక్టర్ ప్రవీణ్, గంధం సుధాకర్, పూసల శ్రీకాంత్, అనిల్ ధనానివల, గోనె రాజు,పతికే రమేష్, రాజశేఖర్, శ్రీహరి, శేఖర్, పద్మ, ఎ.విజయలక్ష్మి అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు. భక్తులకు యాగ సమితి నిర్వాహకులు అన్ని సౌకర్యాలను కల్పించారు. పెద్ద ఎత్తున అన్న ప్రసాదాన్ని అందించారు.

## స్నేహితుల దినోత్సవ సందర్భంగా అన్నం పరబ్రహ్మా స్వరూపం అన్నిదాలకంటే-అన్నదానం గొప్పది








**బెల్లంపల్లి, ఆగస్టు 03(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పట్టణం ఆదివారం రోజున కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ ప్రాంతంలో అమ్మ ఒడి ఎన్‌జిఒ అన్నదాత ప్రాజెక్ట్, టెక్నో డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో... ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి పట్టణం లో 340వ వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈరోజు స్వర్గీయ శ్రీ తడక దినేష్ కుమార్ జ్ఞాపకార్థంగా వారి స్నేహితులు సహకారంతో స్నేహితుల దినోత్సవ సందర్భంగా అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు, దినసరి అడ్డ కూలీలకు,బాటసారులకు సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజేక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 340వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్ర మం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిం దన్నారు. ఈ కార్యక్రమంలో వారి మిత్రులు గాజర్ల భీమ్,తడక ప్రశాంత్, బొద్దున చంటి, ఆరెపల్లి శేశి కుమార్, కె సందిప్ అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, గన్నెవరం తిరుమల చారి,సిద్దమల్ల రఘు, మాటూరి వర ప్రసాద్, యుసుఫ్, చెందుపట్ల లింగమూర్తి పాల్గొన్నారు.

## ఎందుకమ్మా నన్ను ఈ గ్రామాల్లో కన్నావు..

## కనీసం మనుషులు నడవలేని ధారమ్మ మనది







**ఆసిఫాబాద్, (ప్రజాజ్యోతి) ఆగస్టు 03 :** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలోని సిర్పూర్ (టి) మండలం చీలపల్లి గ్రామపంచాయతీ పూసిగూడలో పిల్లలు గ్రామంలోని పాఠశాలకు వెళ్లాలన్న, ఇంటి నుంచి బయట అడుగు పెట్టాలన్నా బురదలో కాలు పెట్టి కాలు తీయాల్సిందే.. గ్రామానికి వెళ్లాలంటే, గ్రామస్తులు బయట ప్రపంచానికి పట్టణానికి రావాలంటే ఇదో గండం అదే వారికి రహదారి నరక ప్రయాణం. ఎందుకమ్మా నన్ను ఈ గ్రామంలో కన్నావు. అనే పదం గుర్తుకొస్తుంది.గ్రామంలోని పాఠశాలలకు వచ్చే ఉపాధ్యాయులు సైతం ఇలా అయ్యో మేము ఏం పాపం చేశాము. దేవుడా మమ్మల్ని ఇలాంటి గ్రామంలోని పాఠశాలలకు ఉపాధ్యాయులుగా పెట్టావు. అంటూ తలపట్టు కుంటున్నారు. నొసలు కొట్టుకుంటూ ప్రతిరోజూ కిలోమీటర్ల మేర అధ్వాన్నంగా ఉన్న గ్రామాల రహదారులను దాటుతు కుటుంబాన్ని పోషించి బతకడం కోసం భరించలేని బతుకు బాట అయిన తప్పని పరిస్థితుల్లోను గ్రామాలకు చేరుకుని అక్కడి గిరిజనుల పిల్లలకు విద్యను బోధిస్తున్నామని, ఉపాధ్యాయులు వాపోతున్నారు. గ్రామస్తులకు విద్య విలువ తెలియక పిల్లలను బడికి పంపడానికి ఆసక్తి చూపడం లేదంటున్నారు.అక్కడ బోధిస్తున్నా.. ఉపాధ్యాయులు. లాంగ్వేజ్ ప్రాబ్లమ్స్ పిల్లల్లో ఉందని ఉపాధ్యాయులు కష్టతరమైన తమకు వచ్చిన భాషను నేర్చుకుని విద్యను నేర్పు తున్నామంటున్నారు. ఎక్కడో మారుమూల అటవీ ప్రాంత ప్రదేశాల్లో తల దాచుకున్న తమను అధికారులు, ప్రభుత్వాలు గిరిజన ఆదివాసీల బతుకులు మార్చలంటున్నారు. ప్రభుత్వాలు మారిన గ్రామాల రహదారుల పరిస్థితులు మాత్రం చూస్తుంటే ఒకాంతకు ఏడుపే వస్తుంది. అంటున్నారు. ఆ గ్రామస్తులు. చినుకు పడితే ఇంటిముందు నుంచి మొదలు పెడితే మళ్ళీ ఇంట్లోకి అడుగు పెట్టె వరకు బురదామయంగా గ్రామం.

**వాగు దాటేలోగా ప్రాణాలు కోల్పోయో పరిస్థితి ఉంది: సిడం భీంరావు పూసిగూడా :** పూసిగూడా గ్రామానికి చెందిన సిడం భీంరావు ప్రజాజ్యోతితో తమ గ్రామ రహదారిపై పరిస్థితిని చెప్పుకొచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో జ్వరాలు, ఇతర అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో గ్రామానికి చెందిన వాగు దాటేలోగా గ్రామస్తులము ప్రాణాలు కోల్పోయిన సంఘటన ఉన్నాయని ఆరోపించారు. అధికారులు స్పందించి గ్రామ వాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని, రహదారి బాగు చేయాలని కోరారు.



**తరాలు అంతరించి పోతున్న అంధకారంలోనే ఆదివాసీల బతుకులు :** సిర్పూర్ కాగజ్ నియోజకవర్గంలోని కొన్ని మండలాల్లోని గ్రామాల ప్రజలు అనేక సమస్యలతో సరైన సౌకర్యాలు లేక సతమతమవుతూ అంతరించి పోతున్న తమను ఇకనైనా అధికారులు, ప్రభుత్వం గుర్తించి సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు. కాగజ్ మండలంలోని పెద్దమాలిని గ్రామంలో దాదాపు 500 వందల మంది జనాభా ఉందని గ్రామంలో టవర్లు, మొబైల్స్ కి సిగ్నల్స్,రహదారి,సిసి రోడ్లు లేవని మొబైల్ సిగ్నల్స్ కోసం ట్యాన్కర్ ఎక్కాలని గ్రామస్తులు, గ్రామ పటేల్ ధౌలత్ తెలిపారు.తదితర సౌకర్యాలు లేక అంధకారంలోనే నేటికి బతుకు ఏళ్లదిస్తున్నామని వాపోతున్నారు.పూసిగూడలో తరాలుగా జీవిస్తున్న వారికి సరైన వసతులు లేవు సిగ్నల్ టవర్లు లేవు,బాగు పడ్డ రహదారులు లేవు.కొన్ని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయి ఉన్న ప్రధాన రహదారి మాత్రం గ్రామస్తులకు అదొక్కటే ఉంటుంది. ఆ గ్రామానికి వెళ్లాలంటే వాగులు,వంకలు,ఒర్రెలు నరకాన్ని అనుభవిస్తూ వెళ్లాల్సిందే.ఏదైనా జరగరాని ప్రమాదంలో గాయపడితే ఫోన్ చేయడానికి సమాచారాన్ని అందివ్వడానికి వీలుగా ఉండదు. ఎవరో ఒకరు నిత్యావసర సరుకుల, తదితర ఎమర్జెన్సీ పనుల నిమిత్తము మాత్రమే దారి ప్రయాణంలో కలుస్తారు.లేదంటే ఆ దారుల్లో ఆ గ్రామాలకు రాకపోకలు ఒంటరి ప్రయాణం అంతే సంగతి అన్నట్లుగా ఉంటున్నట్లు ఉంది అనిపిస్తుంది.

**ఇక రాత్రుల్లో ప్రయాణం అమ్మో నాకొద్దు ఆ గ్రామానికి ప్రయాణం :** సామాన్యంగా పగలే ఒకటి రెండు బైకులు, ఇద్దరు ఒకరు మనుషులు చుట్టుపక్కల భయానక గుంతలు లోయలు, దట్టమైన అటవీ ప్రాంతం లోని అడవులు దాటాక పొలాల్లో వ్యవసాయ రైతులు అంతే ఇది పగలు కనిపిస్తారు. ఇక రాత్రి అయితే చిమ్మటి చీకట్లో అసలే రహదారులు గుంతలుగా చెప్పలేని విధంగా నడవలేని మాదిరిగా ఉన్న రోడ్లు రాత్రుల్లో ప్రయాణం అంటే గుండెల్లో వణుకు పుట్టాలి లేదా బతకలన్న ఆశ వదులు కోవాలి.గ్రామాల రహదారి ప్రయాణంలో మార్గమధ్యంలో వర్షం వస్తే అంతే సంగతి స్థానికంగా ఆ ప్రయాణికులు అంతుచిక్కని జాడలో ఉంటారు. తలరాతలు రాసింటే ఇంటికి చేరుకుంటారు. లేదంటే అదే ప్రయాణంలో అంతం అవుతారు.ఇది నేటికీ మారని మా ఆదివాసీల గ్రామాల రహదారులు, ఆదివాసీల బతుకులు మరెన్నడు మారెను సారు అంటూ గోడు వెళ్లగక్కుతున్న గ్రామాల ప్రజలు.

## నేటి శ్రమదానం పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్ ఆగస్టు 3(ప్రజాజ్యోతి) :** అధికార పార్టీ ఏఐసీసీ సభ్యులు తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తో పాటు జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు టిపిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ తో పాటు రాంభూపాల్ ఎంబటి రాజేశ్వర్ పరీక్షలకు పలువురు ఎమ్మెల్సీలు పార్టీ శ్రేణులు తో కలిసి సోమవారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం కేంద్రంలో ఉదయం శ్రమదానం చేసే ప్రాంతాలను ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్‌ను పరిశీలించారు. జనహిత కార్యక్రమాల్లో భాగంగా పాదయాత్ర పట్టణంలో జరిపిన సందర్భంగా మరుసటి రోజు శ్రమదాన కార్యక్రమాలు ఉదయం బాలికల పాఠశాల ఎంపీపీ కార్యాలయ ఆవరణతోపాటు పాత బస్టాండ్ కొత్త బస్టాండ్ ప్రభుత్వ ఆస్పత్రి ప్రాంతాల్లో శ్రమ శ్రమదానం జరపనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు తో పాటు డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు పాదయాత్ర కార్యక్రమాన్ని సమీక్షించేందుకు విచ్చేసిన జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల వెంబటి రాజేశ్వర్ అనిల్ కుమార్ ఆసిఫాబాద్ పార్టీ ఇంచార్జ్ అజ్మీర శ్యాం నాయక్ తదితరులు శ్రమదాన కార్యక్రమాలను పరిశీలించారు.

## జనాలకి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా జనహిత పాదయాత్రనా ?

**– మాచర్ల రాంబాబు, ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి విమర్శ**



**ఖానాపూర్ ఆగస్టు 3(ప్రజా జ్యోతి) :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ గారు నిర్వహిస్తున్న జనహిత పాదయాత్ర కార్యక్రమం పై ఏబీవీపీ ఖానాపూర్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కార్య దర్శి మాచర్ల రాంబాబు మాట్లాడుతూ జనహితం పేరు మీద మీనాక్షి నటరాజన్ పాదయాత్రలు చేస్తున్నారు కానీ తెలంగాణ విద్యార్థుల సమస్యలు ఎందుకు పట్టించుకోవడం లేదు రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న దాదాపు 8500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేసే విధంగా అధికారంలో ఉన్న పార్టీ మీరే కాబట్టి గురించి ప్రశ్నించండి అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాలలో ఇప్పటివరకు 103విద్యార్థులు ఫుడ్ పాయిజన్ల వల్ల ఆత్మహత్యల వల్ల చనిపోయారని ఆరోపించారు తెలంగాణ విద్యార్థులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వచ్చి 20 నెలలు గడుస్తున్న కూడా నెరవేర్చలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందూరు విభాగ్ కన్వీనర్ కైరి శశిధర్ నిర్మల్ జిల్లా కన్వీనర్ మూడాపల్లి దినేష్ జిల్లా ఎస్ ఎఫ్ డి కన్వీనర్ దుర్గాప్రసాద్ సాయికుమార్ దశరథ్ శశాంక్ మహేంద్ర పవన్ తదితరులు పాల్గొన్నారు.

## జనహిత పాదయాత్రకు తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



**జైనూర్, ఆగస్టు 03 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిర్వహించతలపెట్టిన జనహిత పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా ఖానాపూర్ నియోజక వర్గంలో ఆదివారం పర్యటించనున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజ్ కార్యక్రమానికి జైనూర్, సిర్పూర్, యూ లింగాపూర్ మండలాల నాయకులు పెద్ద ఎత్తున్న తరలి వెళ్లారు. ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ఆదేశాల మేరకు జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావ్ ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జైనూర్, సిర్పూర్ యూ మండలాల అధ్యక్షులు అబ్దుల్ ముఖీద్, ఆత్రం శంకర్, మాజీ వైస్ ఎంపీపీ చిర్లె లక్ష్మణ్, ఆత్రం ప్రకాష్, నాయకులు ఆత్రం అనిల్, మాజీ సర్పంచ్ కనక ప్రతిభ, ఆత్రం జలింషా, మెస్రం భూపతి,వసీం, దౌలత్, హైదర్ తదితరులు పాల్గొన్నారు.

## కేయూ దూరవిద్య పీజీ, డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

**ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్**




**బెల్లంపల్లి, ఆగస్టు 03(ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో గల కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య (%ఐఈఉ్పుజూ%) పిజి మరియు డిగ్రీ కోర్సులలో ప్రవేశానికి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ప్రాతిపదికన దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరం 2025-26 లో పీజీ లేదా డిగ్రీ చేసేందుకుగాను ఈనెల 11వ తేదీలోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓపెన్ పీజీలో ఎంఏ, ఎంకామ్, ఎంఎస్సీలో అన్ని సబ్జెక్టులలో చదివేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే ఓపెన్ డిగ్రీలో బిఏ, బీకాం, బీఎస్సీ అన్ని కోర్సులలో అడ్మిషన్లు ఉన్నాయని తెలిపారు. దూరవిద్య ద్వారా పీజీ లేదా డిగ్రీ చేయాలనుకునేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పీజీ చేసేందుకు స్టడీ సెంటర్ కోడ్ నెంబర్-770 ద్వారా, మరియు డిగ్రీ చదివేందుకు స్టడీ సెంటర్ కోడ్ నెంబర్-043 ద్వారా ఆన్లైన్ లో %గిగిగి.రిఖిజిబీలిదితి.బీళి.రిదీ% వెబ్సైట్లో దరఖాస్తు చేసుకొని ప్రింట్ అవుట్ కు సంబంధిత సర్టిఫికెట్లు జతచేసి 2 సెట్లు బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో అక్కడ కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య స్టడీ సెంటర్లో అందజేయాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ కోరారు. వివరాలకు 9959269975 నంబర్ లో సంప్రదించాలని సూచించారు.

# న్యాయమైన పరిహారం ఇవ్వాలని భూ నిర్వాసితులు రాస్తారోకో

– బహిరంగ మార్కెట్ ధర కనుగుణంగా పరిహారం ఇవ్వాలని నిర్వాసితులు డిమాండ్







**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 03 (ప్రజా జ్యోతి):** గత 20 రోజుల నుండి మఖ్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న తమను రాష్ట్ర ప్రభుత్వం న్యాయపరమైన పరిహారం చెల్లించాలని నిరసన కార్యక్రమాలు చేపడుతున్న ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేకపోవడం చాలా బాధాకరంగా ఉందని భూ నిర్వాసితులు వాపోయారు. కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయపరమైన ధర చెల్లించాలని గత 20 రోజులుగా జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న నిరసన కార్యక్రమాలలో భాగంగా భూ నిర్వాసితులు రాస్తారోకో చేపట్టాలని పిలుపునివ్వడంతో ఆదివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో 167 జాతీయ రహదారిపై కొడంగల్ ఎత్తిపోతల భూ నిర్వాసితులు రాస్తారోకో చేపట్టారు. కొడంగల్ లగచర్ల ఫార్మా కంపెనీలలో భూములు కోల్పోతున్న వారికి చెల్లించిన నష్టపరిహారం మాదిరిగానే మఖ్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల్లో భూములు కోల్పోతున్న తమను కూడా సీఎం రేవంత్ రెడ్డి గుర్తించి న్యాయమైన పరిహారం చెల్లించాలని భూ నిర్వాసితులు డిమాండ్ చేశారు. తమకు న్యాయం చేయాలని సర్వే కానీ ఇతరత్రా ఎత్తిపోతల కార్యక్రమాలను తమ పొలాల వద్ద వచ్చిన అధికారులకు సరైన నష్టపరిహారం ఇవ్వాలని కోరినా కూడా అభివృద్ధికి అడ్డుపడుతున్నారని అధికార పార్టీ నాయకులు అంటున్నారే కానీ రైతులకు జరుగుతున్న నష్టాన్ని ఎవరు గుర్తించడం లేదని భూ నిర్వాసితులు అంటున్నారు. ఏది ఏమైనా మఖ్తల్ నారాయణ పేట్ కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు బహిరంగ మార్కెట్ ధర కనుగుణంగా ధర ఎకరాకు ముప్పై లక్షలు రూపాయలు పరిహారం చెల్లించి,2013భూ సేకరణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం సంగంబండ, భూత్పూర్ రిజర్వాయర్ల ద్వారా పూర్తిస్థాయిలో తమ భూముల సాగు ఉండి ఆర్థికంగా లబ్ధి పొందుతున్న తరుణంలో కొడంగల్ ఎత్తిపోతల పథకంలో తమ భూములు కోల్పోవడం సరైన పరిహారం రాకపోవడంతో తమ కుటుంబాలను బజారు పాలు చేసినట్టు అవుతుందని బాధిత రైతులు అన్నారు. రెండు ప్రాజెక్టుల వల్ల ఈ ప్రాంతంలో సాగు పెరగడంతో తమ భూముల విలువ 20 నుండి 40 లక్షల వరకు చేరిందని అయినా కూడా తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా తమకు వచ్చినటువంటి భూములను కొడంగల్ ఎత్తిపోతల పథకంలో పోయినప్పటికీ కూడా ప్రభుత్వం చెల్లిస్తానన్న పరిహారంతో వేరేచోట భూమిని కొనలేని పరిస్థితి ఏర్పడుతుందని కాబట్టి మంత్రివర్యులు వాకిటి శ్రీహరి తమ యొక్క గోడును రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి బహిరంగ మార్కెట్ ధర 30 లక్షల రూపాయలు పరిహారం ఇచ్చే దిశగా కృషి చేయాలని అప్పుడే వచ్చినటువంటి ఆ నగదుతో మరో దగ్గర భూములు ఖరీదు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని భూ నిర్వాసితులు కోరారు. మరి ముఖ్యంగా కొడంగల్ ఎత్తిపోతల పథకంలో కాట్రేవుపల్లి, ఎర్నాగన్ పల్లి గ్రామాల రైతుల భూములలో సంపొజ్ ఏర్పాటు చేయడంతో పూర్తిగా భూములు కోల్పోతున్న రైతులకు న్యాయబద్ధమైన సహకారం అందించాలని మరికొందరు రైతులు అంటున్నారు. ఈ రాస్తారోకోలో ఆంజనేయులు, గోవిందరాజు తోపాటు కాట్రేవుపల్లి, ఎర్నాగన్ పల్లి, కాచువార్ గ్రామాల భూ భూ నిర్వాసితులు ఆంజనేయులు, హనుమంతు నరసింహులు, కృష్ణ, మాల గజలప్ప, జిలాని, నారాయణ గౌడ్ సత్యనారాయణ గౌడ్, అంజప్ప, బొంబాయి సోమన్న, అశోక్ గౌడ్, పెద్ద తమ్మ, సోమన్న, రాజు, వెంకట్ రెడ్డి, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు





**దేవరకద్ర ఆగస్టు3 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో ఆదివారం స్నేహితుల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వివిధ గ్రామాల్లో ఉన్న స్నేహితులు అందరూ కూడా ఆదివారము కలుసుకొని ఒకరికి ఒకరు హ్యాపీ ఫ్రెండ్షిప్ డే అని చెప్పుకున్నారు. తదుపరి స్నేహితులు కేబుల్ కట్ చేసుకుని ఒకరికి ఒకరు పంచి పెట్టుకున్నారు. సంవత్సరానికి ఒకసారి వచ్చే స్నేహితుల దినోత్సవం వేడుకలను స్నేహితులు అందరూ కూడా కలుసుకొని ఒక పండుగ వాతావరణం లా కనిపించింది.

# గ్రామీణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

– మాజీ హైదరాబాద్ మేయర్ బండ కార్తీక రెడ్డి





**ధన్వాడ ఆగస్టు 3(ప్రజా జ్యోతి)** ధన్వాడ మండలం లో బి జె పి మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా ముఖ్య అతిథి హైదరాబాద్ మాజీ మేయర్ ఇంటింటా ప్రచారం చేశారు ప్రతి ఇంటికి ప్రధాని నరేంద్ర మోదీ 11 సంవత్సరములో చేసిన అభివృద్ధి, కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు వాటి ప్రయోజనాలు మొదలగు వివరాలను ప్రజలకు చెప్పడం జరిగింది గ్రామాల అభివృద్ధి బి జె పి తోనే సాధ్యం అని అన్నారు గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అరాచక పాలనా చేసిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా కూడా నెరవేర్చని హామీలు అవినీతి విధానాలు అసమర్థత పాలనా అస్తవ్యస్తా ఆర్థిక విధానాలు పేదల పట్ల నిర్లక్ష్యం గా వ్యాహరిస్తుంది అని అన్నారు. కావున బీజేపీ కి మద్దతుగానివాలని కోరారు. ఈ కార్యక్రమం లో నారాయణపేట జిల్లా బి జె పి అధ్యక్షులు సత్య యాదవ్ కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ గౌడ్ బీజేపీ సీనియర్ నాయకులు రామచంద్రయ్య, ఉదయభాను, ఉమేష్ కుమార్, మాజీ ఎంపీటీసీ మాధవి మాకం సురేందర్ ,కురువ చంద్రప్ప ,రాఘవేందర్ గౌడ్ ,భాస్కర్ ,యువ మోర్చా నాయకులు కురుమూర్తి యాదవ్ చక్రి సుదర్శన్ చరణ్ దాస్ లక్ష్మీ నారాయణ రవి కుమార్ మొదలగు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రతి మానవుడు భగవంతుని శరణాగతితోనే ముక్తి మార్గం

– శ్రీ త్రిదండి దేవనాథ జీయర్ స్వామి – భగవంతుని శరణాగతితోనే మానవ జీవితం







**మల్దకల్ ఆగస్ట్ 03(ప్రజా జ్యోతి డివిజన్):** ఆదివారం అమరవాయి గ్రామంలో వికాస తరంగిణి సభ్యులు వెంకటేశ్వర రెడ్డి గృహంలో వెంకట్ రామ్ రెడ్డి పరమావధి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జీయర్ స్వామికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వెంకటేశ్వర రెడ్డి కుటుంబాన్ని స్వామీజీ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా శ్రీమన్నారాయణ పూజలను నిర్వహించి భక్తులను ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని అన్నారు. భగవంతుని చేరడానికి నాలుగు మార్గాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు కృష్ణారెడ్డి, భక్తులు, వికాస తరంగిణి సభ్యులు పాల్గొన్నారు.

## అక్షరాంజలి పత్రిక వారిచే డైరీ ఆవిష్కరణ

**దేవరకద్ర ఆగస్టు 3 (ప్రజా జ్యోతి)** అక్షరయాన్ వుమెన్స్ రైటర్స్ ఫోరం



అధినేత్రి అయినంపూడి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో ఆదివారం 'అక్షరాంజలి' పత్రిక వారిచే ప్రచురించబడిన రచయిత్రుల డైరెక్టరీని వాగ్దేవి జూనియర్ కాలేజీలో మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి పులి జమున ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో కె.ఏ.ఎల్. సత్యవతి,ఊర్మిళా జ్యోతి, రావూరి వనజ,శాంతారెడ్డి, మేకల అనురాధ,గడ్డం వనజ,సరస్వతి, ఎల్కుటి థామస్ ,మంతా సక్కుబాయి,కొండా సాయి ప్రణవి తదితరులు పాల్గొన్నారు.

ఇటిక్యాల మండల నూతన ఎస్ఐని

## మర్యాదపూర్వకంగా కలిసిన సోమనాద్రి



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 03:** ఇటిక్యాల మండల నూతన ఎస్ఐ కే,రవి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపిన ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సోమనాద్రి పోతురాజు ఈకార్యక్రమంలో హెూటల్ బాబు,కాశపోగు బీచుపల్లి,జి వెంకటేశ్వరులు,ఇ. తిమ్మప్పగౌడ్,బి ప్రతాప్ నాయుడు,సిరాజ్ మిరాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐని కలిసి సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 03:** అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలనికి నూతన ఎస్సైగా రవి శనివారం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రుక్మందర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రవి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఇటికాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రుక్మానంద రెడ్డి, మునగాల ప్రభాకర్ రెడ్డి, నక్కలపల్లి జైపాల్ రెడ్డి, సాతర్ల జై చంద్రారెడ్డి, పెద్దదిన్నె మద్దిలేటి, ఇటిక్యాల రామచంద్రారెడ్డి రాజు,శాంతన్న,గోవర్ధన్, అల్లా బాకాష్,చెన్నిపాటి రాముడు,మల్లికార్జున్ గౌడ్,వెంకట్ స్వామి, కాజా,లింగన్న,రామకృష్ణ, ఉ దండాపురం,రంగారెడ్డి, అశోక్,మునగాల రఫీ, ఇబ్రహీం,బుడ్డారెడ్డి పల్లె తిరుమల,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఔట్సోర్సింగ్ ఉద్యోగుల

## పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

– ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు
భరత్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వినోద్ సాగర్



**వనపర్తి టౌన్, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని వనపర్తి జిల్లా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు భరత్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వినోద్ సాగర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి కార్పొరేషన్ వ్యవస్థను తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇంకా పలు శాఖల్లో రెన్యువల్ చేయని ఉద్యోగులను వెంటనే రెన్యువల్ చేస్తూ జీవోలు జారీ చేయాలన్నారు. చాలీచాలని జీతాలతో జీవితాన్ని గడుపుతున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందజేసి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అవుట్సోర్సింగ్ జేఏసీ జిల్లా అధ్యక్షులు భరత్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వినోద్, జిల్లా ఉపాధ్యక్షులు రఘు, మహేందర్, శ్రీహరి, ధర్మ , నరసింహ, లక్ష్మి, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల బకాయి

## మొత్తాన్ని వేంటనే చెల్లించాలి

– ఉద్యోగుల జేఏసి డిమాండ్




**నాగర్ కర్నూల్ : ( టౌన్ )ఆగస్టు 03 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేద్రం లో %×ఙూజ% భవనం కొల్లాపూర్ చౌరస్తాలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర పభుత్వ ఉద్యోగస్తుల ఐక్య కార్యాచరణ వేదిక (%ు+జుజీూజ%)కార్యవర్గ సమావేశం నిర్వహించారు. %జీూజ% అధ్యక్షులు భావండ్ల వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో ఉద్యగ,ఉపాధ్యాయ పెంన్షనర్ ల సంఘ నాయకులు పాల్గొని రాష్ట్ర %జీూజ% పిలుపు మేరకు ఆగస్టు 15 లోపు ప్రభుత్వం ఉద్యోగస్తుల సమస్యల ప్రత్యక్ష కార్యాచరణకు ఉద్యోగులను సమాయత్తం చేస్తూ సన్నహక సమావేశం జరిపి రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు న్యాయంగా ఇవ్వవలసిన ప్రభుత్వం బకాయి పడిన మొత్తాన్ని వెంటనే చెల్లించాలి అని డిమాండ్ చేశారు. ఆర్థికేతర విషయాలతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని వాటిని పరిశీలించాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో %జీూజ% జిల్లా సెక్రటరీ జనరల్ పి.రాజశేఖర్ రావు, %ు+ూ% అదనపు సెక్రటరీ డి.సత్యనారాయణ రెడ్డి %ూ=ుఖ ఖూ%,కో చైర్మన్ డాక్టర్ యం.శ్రీధర్ శర్మ, టిఎస్ యుటిఎఫ్ కె.శ్రీధర్ రావు.ఎస్టీయు సిహెచ్ వెంకట్,ఫైనాన్స్ సెక్రటరీ షర్ఫోద్దీన్ %ుచీ+ూ,%పెన్షనర్ అసోసియేషన్ వైస్ చైర్మెన్ శ్రీధర్, సురేందర్ రెడ్డి, డి.మురళి, ఆర్.కృష్ణ, లక్ష్మీనరసింహ రావు, నిరంజన్ యాదవ్, రమేష్, పబ్లిసిటీ సెక్రెటరీ కె.రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉదండాపూర్ రిజర్వాయర్ ముంపు బాధితులకు అన్నం పెట్టి అండగా నిలిచిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

– ఉదండాపూర్ నిర్వాసితులకు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి భరోసా – రూ.250 కోట్ల ప్యాకేజీ మంజూరుకు కృషి – నిర్వాసితుల గుండెల్లో గౌరవ స్థానం సంపాదించిన ఎమ్మెల్యే
– వెళ్లి అన్నం వడ్డించిన ఎమ్మెల్యే – అనిరుద్ రెడ్డి ఆత్మీయతకు నిర్వాసితుల నుంచి ఘన అభినందన – డిసెంబర్ 9లోపు ప్యాకేజీ పూర్తి చెల్లింపు – సీఎం హామీని తెలియజేసిన అనిరుధ్ రెడ్డి





**జడ్చర్ల నియోజకవర్గం , ఆగస్టు 03, ప్రజా జ్యోతి** డిసెంబర్ 9 లోపు సీఎం హామీతో ప్రతి రూపాయిని ఉదండాపూర్ వల్లూరు ముంపు గ్రామస్తుల ఇంటికి చేర్చే బాధ్యత తనదేనని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 175 కోట్ల రూపాయలను ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద విడుదల చేసిన శుభ సందర్భంగా ఆదివారం ఉదండాపూర్ రిజర్వాయర్లో ముంపు గ్రామాల ప్రజలకు సామూహిక భోజనాలు ఏర్పాటు చేశారు. విలక్షణ రాజకీయ లక్షణాలతో రాష్ట్రంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఉదండాపూర్ ప్రాజెక్టు నిర్వాసితులకు వినూత్న రీతిలో వేల మందికి భోజనం పెట్టి వారికి రావలసిన ప్రతి పైసా అందే వరకు వారికి అండగా నిలుస్తానని దీనికోసం ఏం చేయడానికైనా తాను సిద్ధమేనని ప్రకటించి నిర్వాసితుల గుండెల్లో కొండంత భరోసా నింపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉదండాపూర్ ప్రాజెక్ట్ నిర్వాసితుల గూడును గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పట్టించుకో పోగా వారి సమస్యలను గాలికి వదిలేసిన నేపథ్యంలో వారికి అండగా నిలబడతానని అవసరమైతే సర్కారుతోనైనా కలబడుతానని హామీ ఇచ్చి రంగంలోకి దిగిన అనిరుద్ రెడ్డి తన నిర్విరామ ప్రయత్నాలతో ఒకవైపు నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని రూ.25 లక్షల కు పెంచే విషయంగా ప్రభుత్వ పెద్దలపై ఒత్తిడి తెస్తూనే, మరొకవైపు మూడు విడతలుగా రూ.250 కోట్లను నిర్వాసితుల ప్యాకేజీ కోసం మంజూరు చేయించారు. లక్షల మంది రైతుల బాగు కోసం ఉదండాపూర్ నిర్వాసితులు చేసిన త్యాగం అమూల్యమైనది. ఆ త్యాగదనుల కోసం చివరి వరకు తాను అండగా నిలబడతానని ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే ఉదండాపూర్ ప్రాజెక్టు లో భాగమైన వల్లూరు గ్రామం వద్ద వేలాదిమంది నిర్వాసితులతో సహపంతి భోజనం చేశారు. వారికి తానే స్వయంగా అన్నం వడ్డించారు. పుట్టి పెరిగిన ఊర్లను, ఇళ్లను పోగొట్టుకుంటున్నామన్న బాధతో కంటతడి పెట్టుకుంటున్న వారికి భుజం తట్టి ధైర్యం చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాకు ఫోన్ చేసి ఉదండాపూర్ భూ నిర్వాసితులకు మనం అండగా ఉండాలి, నీవు వెళ్లి వారికి నా తరపున భోజనం పెట్టమని చెప్పారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. డిసెంబర్ 9వ తారీకు లోపు ఉదండాపూర్ భూ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నిధులను పూర్తిగా చెల్లిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే చెప్పారు. ఈ సందర్భంగా ఉదండాపూర్ నిర్వాసితులు తమకు అండగా నిలిచిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిని గజమాలతో ఘనంగా సత్కరించారు. తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి అనిరుద్ రెడ్డి గవర్నమెంట్ అని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నిధులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు శ్రీను, రామాంజనేయులు, జలంధర్, మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి, కౌన్సిలర్లు చైతన్య చౌహన్, కుమ్మరి రాజు, సుంకసారి రమేష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బుర్ల వెంకటయ్య, టౌన్ అధ్యక్షుడు మినాజోద్దీన్, మాజీ ఎంపీపీ నిత్యానందం, లైన్స్ క్లబ్ అధ్యక్షుడు బాద్మీ ధ్రువ, మాజీ సర్పంచ్ బుక్క వెంకటేశం, నేతలు అశోక్ యాదవ్, అనిల్ కుమార్, వంశీధర్ రెడ్డి, వంశి చారి, జగదీశ్వర చారి, భాస్కర్ రెడ్డి, లక్ష్మణ్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

### స్నేహితుడి కుటుంబాన్ని ఆదుకున్నందుకు తోటి స్నేహితులకు పలువురు అభినందనలు



**జనగామ (కొడకండ్ల) ఆగస్టు 03 (ప్రజాజ్యోతి) :** తోటి స్నేహితుడు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి అండగా నిలిచారు తనతో పదో తరగతి చదివిన స్నేహితులు జనగామ జిల్లా కొడకండ్ల మండలంలోని మొండ్రాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-04 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన బానోతూ జంభా గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో నాటి పదో తరగతి బ్యాచ్ స్నేహితులు అంతా కలిసి జమ చేసిన రూ. 68000 వేల నగదును మృతి చెందిన స్నేహితుడి భార్య కు అందించారు. మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన తోటి స్నేహితుల ఔదార్యాన్ని పలువురు అభినందించారు.

## స్నేహబంధాలను పదిలపరుచుకోవాలి

### తొర్రూరు సిఐ గణేష్




**తొర్రూరు, ఆగస్ట్ 3 (ప్రజాజ్యోతి) :** స్నేహ బంధాలను పదిల పరుచుకోవాలని తొర్రూరు సిఐ గణేష్ అన్నారు. ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని విశ్రాంతిభవనంలో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీఐ గణేష్ సమక్షంలో కేక్ కట్ చేసి, ఫ్రెండ్షిప్ బాండ్లు కట్టుకున్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కష్టాన్ని తెలుసుకొని బాధలను తొలగించేందుకు మనసా వాచా ఇష్టపడే బంధమే స్నేహమన్నారు. మానవ సంబంధాలు నానాటికి మృగ్యం అవుతున్న ఈ రోజుల్లో స్నేహబంధం ఇప్పటికీ తన ఉనికిని చాటుతుందని తెలిపారు. ఆరోగ్యకర స్నేహాన్ని పెంపొందించుకోవాలని, చెడు స్నేహాలు చేసి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు. యువత డ్రగ్స్, మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని కోరారు. మంచి స్నేహాల వల్ల జీవితంలో అభివృద్ధి సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్,ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు దూలం శ్రీనివాస్,చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మచ్చ సురేష్, నిర్వాహకులు కల్లూరి నాగేంద్ర చారి, గోపారపు నాగేశ్వరరావు, దామెర సరేష్, శ్రీరామ్ రాజమౌళి, బోనగిరి శంకర్, దేవరకొండ కృష్ణ ప్రసాద్, కె.కృపాకర్ రాజు, మదర్ వాలంటరీ అధ్యక్షుడు సిరికొండ విక్రమ్,లయన్ రేవూరి వెంకన్న, సిరి శ్రీనివాస్, ధరావత్ జై సింగ్, వేర్పుల వెంకన్న, గుణగంటి శ్రీనివాస్, జర్నలిస్టులు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లకురుమలు అన్ని రంగాల్లో ముందుండాలి

### జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్



**తొర్రూరు, ఆగస్ట్ 3 (ప్రజాజ్యోతి) :** గొల్ల కురుమలు సంఘటితమై రాజకీయ ఆర్థిక రంగాలలో ముందుండాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ కోరారు. ఆదివారం మండలంలోని వెలికట్ట గ్రామంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జీఎంపిఎస్ సభ్యత్వ నమోదును గ్రామ పెద్ద గొల్ల పోసాని రాములు సొసైటీ అధ్యక్షులు నక్క కొమురెల్లి ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొల్లం అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఇటీవల బ్లూ టంగ్ వ్యాక్సిన్ (నీలి నాలుక) ఉచితంగా వేస్తున్నారని గొర్ల కాపర్లు పశువైద్యంతో మాట్లాడి వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. నేటి గొల్ల కురుమ యువత సంఘటితమై రాజకీయంగా ఎదిగేందుకు కృషి చేయాలని.... గొల్ల కురుమ హక్కుల సాధన కోసం ఉద్యమాలకు కూడా సిద్ధం కావాలని అన్నారు. గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం గొర్ల కాపరుల కోసం నిరంతరం పోరాటం చేస్తూ ఎన్నో హక్కులను సాధించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య, జిల్లా నాయకులు పోసాని సంతోష్ యాదవ్, ఎద్దు మల్లేష్ యాదవ్, వెలికట్ట గ్రామ యాదవులు యువకులు గొర్ల కాపర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలు వినియోగించుకోవాలి

### - బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గుగులోత్ స్వరూప



**కొత్తగూడ ఆగస్టు 3 ప్రజాజ్యోతి :** కేంద్ర ప్రభుత్వం పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థుల గెలుపుకై కృషి చెయ్యాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గుగులోత్ స్వరూప పిలుపునిచ్చారు.కొత్తగూడ మండల కేంద్రం లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాల కు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వపథకాలు వివరిస్తూ మండల కేంద్రం లోని వర్తక,వ్యాపార సంస్థల వారికీ మరియు ప్రజలకు పంపిణీ చేశారు. నరేంద్ర మోదీ గారి నాయకత్వం లో దేశం అభివృద్ధి చెందుతుందని, గ్రామ స్థాయి వరకు కేంద్ర ప్రభుత్వ పథకాలు చేరుతున్నాయని నేడు గ్రామాల్లో సీసీ రోడ్లు,ఉచిత బియ్యం,మరుగుదొడ్లు,యూరియా సబ్సిడీ ఉచిత గ్యాస్,ముద్ర యోజన, విశ్వకర్మ యోజన, ఇలా అనేక పథకాలు లబ్ధిదారులకు అందిస్తున్నారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బోనాల ప్రవీణ్ చారి, బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ. నవీన్ నాయక్,సీనియర్ నాయకుడు తోటకూరి మధు, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు కొట్టె శ్రీనివాస్,సీనియర్ నాయకులు బానోత్ హరిలాల్, తుపాకుల పరుశు రాం,గుగులోత్ రూప్లా నాయక్,చేవ్వ రాంచందర్,వాసు,గంగాపురపు బిక్షపతి, బోడ సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## నిరుపేదల సేవ చేయడం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ లక్ష్యం

### ఎస్సార్ అర్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి







**రాయపర్తి ఆగస్టు 3 ప్రజా జ్యోతి :** సమాజంలో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న, ఏలాంటి ఆస్తులు పాస్తులు లేక ఇబందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు సేవ చేయడమే తన లక్ష్యమని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, చేరికల కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వివిధ గ్రామాలలో తండా బాట కార్యక్రమంలో భాగంగా సుడిగాలి పర్యటన చేసి వివిధ అనారోగ్య కారణాలతో అవస్థలు పడుతూ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆర్తులను అనాధలను ఎలాంటి ఆసరా లేని వారిని గ్రామాల్లో వారి ఇండ్లకు వెళ్లి పరమర్శించి మనోధైర్యాన్ని కల్పించి బియ్యం, నిత్యావసరాలు, ఆర్థిక సహాయం అందించిన శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ప్రజలు ఆయన ను వేనోళ్ల కీర్తించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మండలంలోని మైలారం గ్రామంలోనీ ఎస్సీ కాలనీలో చిర్ర కులస్తుల అభ్యర్థన మేరకు వారి కుల దైవం ఎల్లమ్మ గుడి నిర్మాణం కోసం స్థలం ఖరీదు చేయడానికి 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. అలాగే కొండూరు, ఎర్రగుంట తండా, జింకురారం తండా జయరామ్ తండా (కె,), తేట్టేకుంట తండ, రాయపర్తి, ఏ ఏకే తండా, సూర్య తండా, బిలు నాయక్ తండా, బురహాన్ పెల్లి తదితర గ్రామాలలో మృతుల కుటుంబాలను పరామర్శించారు. జయరామ్ తండాలో వధూవరులను ఆశీర్వదించి పెళ్ళికానుకలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ట్రై సైకిలను పంపిణి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మాజీ సర్పంచులు గారె నరసయ్య, కర్ర రవీందర్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, ఉబ్బని సింహాద్రి,ఎల్ల స్వామి, ఎం డి యూసఫ్, మధుకర్ రెడ్డి, చందు రాము, లక్ష్మణ్, అయిత రామచందర్ ఏకే తండా, సూర్య తండా, నాయక్ తండ మాజీ సర్పంచులు టిఆర్ఎస్ కార్యకర్తలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికారం లక్ష్యంగా బిసిలు అందరూ ఏకం కావాలి

### మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఆవుల వెంకట్ యాదవ్




**జనగామ (కొడకండ్ల) ఆగస్టు 03 (ప్రజాజ్యోతి) :** రాజ్యాధికారం లక్ష్యంగా బిసి లు అందరూ ఏకం కావాలని మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఆవుల వెంకట్ యాదవ్ పిలుపునిచ్చారు. బీసీలు ఏకం కావాలి అనే సంకల్పంతో మన కోసం మన పిల్లల భవిష్యత్తు కోసం మన అందరి విముక్తి కోసం బీసీల చైతన్యమే లక్ష్యంగా మన ఆలోచన సాధన సమితి ఏర్పాటు అయిందని అన్నారు. ఆదివారం కొడకండ్ల మండల కేంద్రంలో మన ఆలోచన సాధన సమితి జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఆలోచన సాధనజసమితిలో అనేకమంది మేధావులు, కార్మిక కర్షక సంఘాల నాయకులు, విద్యార్థి, యువజన, ఉద్యోగ మహిళ సంఘాల నేతలు అనేకమంది జత కలిశారని అన్నారు. మొదటి విడత గ్రామ బాట కార్యక్రమంలో భాగంగా జూన్ 1న 37 శాసనసభ నియోజకవర్గాల పరిధిలో ని 135 ప్రాంతాల్లో గ్రామ గ్రామాన జెండా ఆవిష్కరణ సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. రెండో విడత ఆగష్టు 3 ఆదివారం నాడు గ్రామ గ్రామాన జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరుగుతున్నాయని, దానిలో భాగంగా ఆదివారం కొడకండ్ల, ఏడునూతుల గ్రామాలలో జెండా ఆవిష్కరణ నిర్వహించినట్లు తెలిపారు. కులాలు, పార్టీలకు అతీతంగా బీసీలందరూ ఏకం కావలసిన సమయం ఆసన్నమైనదనీ, దేశవ్యాప్తంగా సగానిపైగా ఉన్న బీసీలందరూ 50 శాతం పైగా ఉన్నప్పటికీ ఒకటి నుంచి రెండు శాతం మించని అగ్ర వర్ణాలు పాలకులై పరిపాలిస్తున్నారు. మన అనైక్యతే వారికి బలం. రాష్ట్రంలో 119 శాసనసభ స్థానాల్లో ఎస్సీ ఎస్టీలు కలిపి 31 స్థానాలు పోతే 88 స్థానాలకు గాను బీసీలు కేవలం 19 స్థానాలలో మాత్రమే ఉన్నారని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో స్వాతంత్రం వచ్చిన తర్వాత 1951లో జరిగిన మొట్ట మొదటి సార్వత్రిక ఎన్నికల నుండి మొన్న జరిగిన 2023 -24 వరకు జరిగిన ఎన్నికలలో శాసనసభ పార్లమెంటు ఎన్నికల్లో అగ్రవర్ణాల వారు పోటీ చేసి గెలుపొంది పరిపాలన చేశారని, కేవలం రెండుసార్లు మాత్రమే బీసీలు పోటీ చేసే అవకాశం వచ్చినప్పటికీ పద్మశాలి ముద్దుబిడ్డ నల్ల నరసింహులు, మాచర్ల జగన్నాథం గౌడ్ పోటీ చేసినప్పటికీ బీసీలకు బీసీలే ఓట్లు వేయక ఓడగొట్టారని, దీనికి కారణం బిసిలు ఐక్యమత్యంగా లేకపోవడమే చైతన్యం లేకపోవడమేనని అన్నారు. ఆ చైతన్యము ఐకమత్యం తీసుకురావడం రాజ్యాధికారమే లక్ష్యంగా చేసుకుని ఏర్పడింది మన ఆలోచన సాధన సమితి అని తెలిపారు. వినూత్నమైన రీతిలో అట్టడుగు స్థాయి నుండి బీసీ ఉద్యమం బలంగా నిర్మించాలని స్పష్టమైన రోడ్ మ్యాప్‌తో రాజకీయ పార్టీలకు అతీతంగా, క్రియాశీలకంగా ప్రతి ఒక్కరిని కదిలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంకరనేని కోటేశ్వర్, ముంజల శ్రీనివాస్, బోయిన కమలాకర్, నర్మెట్ట శ్రీనివాస్ గౌడ్, దూదిగాని నాగరాజు, బోయిని జనార్దన్, బట్టు రవి, బోయిని రామకృష్ణ ,తుమ్మ వెంకన్న, తుమ్మ గోవర్ధన్, పసునూరి లక్ష్మణ్, అక్కనాపల్లి విగ్నేష్ ,పెనుగొండ భాస్కర్, కోల నరేష్, కడారిఉపేందర్, తదితరులు పాల్గొన్నారు. ఏడునూతుల గ్రామంలోని కార్యక్రమంలో రాయారపు కన్నయ్య, నీరటి శంకరయ్య, పాము లక్ష్మీనారాయణ, మా శెట్టి శ్రీనివాస్, ఎలికట్టే మధు, ఎలికట్టే శ్రీనివాస్, దేశగానీ సురేష్ ,కుదురుపాక యాదయ్య, మిట్టపల్లి వీరస్వామి, ముంజాల శ్రీనివాస్, బోయిని కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు..అండగా"వాసూరి పౌండేషన్ ట్రస్ట్"..

### గౌడుగు నాగేశ్వరి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన వాసం అరుణాదేవి-సురేందర్






**సంగెం, ఆగస్టు 03 (ప్రజాజ్యోతి) :** కష్టకాలంలో ఉన్న కుటుంబాలకు వాసూరి పౌండేషన్ ట్రస్ట్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ట్రస్ట్ చైర్మన్ వాసం సురేందర్ దంపతులు అన్నారు.ఆదివారం రోజున వాసం అరుణదేవీ సురేందర్ దంపతుల కుమారుడు వాసం విశ్వతేజ అమెరికాలో టేస్లా కంపెనీలో ప్రాసెస్ ఇంజనీరుగా పనిచేస్తున్నాడు.తన సొంత గ్రామం అయినా సంగెం మండలం కొత్తగూడెంలో ఇటీవల ప్రమాదవషాత్తు మరణించిన గౌడుగు రమేష్ కుమార్తె అయినా గౌడుగు నాగేశ్వరి డిగ్రీ రెండవ ఇయర్ చదువుతుండగా తనకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నట్టు గ్రామస్థులు తన తండ్రి అయినా వాసం సురేందర్(డిఎస్పీ)కీ తెలపగా,ఆ విషయం తన తండ్రి ద్వారా తెలుసుకున్న విశ్వతేజ తన తల్లిదండ్రుల పేరున వాసూరి ఫౌండేషన్ ట్రస్ట్ స్థాపించి తన తల్లిదండ్రులు వాసం అరుణ దేవీ సురేందర్ మాజీ సర్పంచులు వాసం సాంబయ్య,వాసం సురేష్ బాబు,ఎనబోతుల సదయ్య,డీలర్ వాసం సాంబయ్య,ననుమాస యాకయ్య,ననుమాస శ్రీను,హంస సారయ్య,కొండా నరేష్,దడిగేలా రామస్వామి,వాసం వర్ధరాజులు,రాజేందర్,వాసం శివ సమక్షంలో రూ.ఇరవై అయిదు వెల రూపాయల చెక్కును గౌడుగు నాగేశ్వరి వాళ్ళ కుటుంబ సభ్యులు తల్లి గౌడుగు మంజుల,అన్నలు శివ నాగరాజు లకు అందచేయడం జరిగింది.ఈ సందర్భంగా వాసం విశ్వతేజ మాట్లాడుతూ..గ్రామస్థుల సహాయ సహకారాలు ఉంటే మున్ముందు ఇంకా పేద విద్యార్థుల చదువు కోసం వాసూరి ఫౌండేషన్ ద్వారా ఎల్లప్పుడూ తాను సహాయం చేస్తూ ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సంక్షేమ పతకాలు ప్రజలకు వివరించాలి

### - మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజుగౌడ్



**టేకుమట్ల ఆగస్టు 3 ప్రజాజ్యోతి :** టేకుమట్లమండలంలోని రామకృష్ణాపూర్(టీ) గ్రామంలో బిజెపిపార్టీ మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ పథకాలను ప్రజలకు వివరిస్తూ మహా సంపార్క్ అభియాన్ కరపత్రాలను పంపినిచేశారు. ఈ కార్యక్రమంలో మండలప్రధానకార్యదర్శులు బండారి సమ్మయ్య,గాజుల అజయ్,ఉపాధ్యక్షులు సంద ప్రభాకర్, రాజేందర్ రెడ్డి,జిల్లా సీనియర్ నాయకులు కూర సురేందర్ రెడ్డి,ప్రశాంత్,రాజేందర్ రెడ్డి,బూతు అధ్యక్షులు మండల నాయకులు వివిధ మోర్చా నాయకులు తదితరులు పాలుగోన్నారు.

## ఆపదలో అండగా సామాజిక సేవ యూత్

**మహాముత్తారం,ఆగస్టు 3. ప్రజాజ్యోతి :** మండలంలోని నిమ్మగూడెంలో 16 సంవత్సరాలుగా ఒక పాప వికలాంగులుగా బాధపడుతుందని నిమ్మగూడెం యూత్ సభ్యులు కొంతమంది యామనపల్లి సామాజిక సేవ యూత్ దృష్టికి తీసుకెళ్లారు.స్పందించిన సామాజిక సేవ యూత్ సభ్యులు డబ్బులు పోగుచేసుకొని పాపకు ఆదివారం వీల్ చైర్ అందించారు.

ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ రత్నం లక్ష్మణస్వామి వైస్ ప్రెసిడెంట్ జనగం రాజారాం రత్నం రఘు జాడి తరుణ్ జాడి మంజునాథ్ రత్నం సిద్ధూ అంతర్గాం రామకృష్ణ అంతర్గం లక్ష్మీరాజులు పాల్గొన్నారు. స్పందించిందిన సామాజిక సేవ యూత్ సభ్యులకు నిమ్మగుడం యూత్ కృతజ్ఞతలు తెలిపారు.



## జయగిరి-లక్నవరం గ్రామంలో గ్రావెల్ రోడ్డు పనులు ప్రారంభం



**హసన్‌పర్తి, ఆగస్టు 03(ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండల అభివృద్దే ప్రధాన లక్ష్యంగా జయగిరి గ్రామంలోని లక్నవరం రోడ్డుకు గ్రావెల్ రోడ్డు వేసే పనులు ప్రారంభమయ్యాయి. వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు హసన్‌పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ పనులు చేపట్టారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులైన రేణికుంట్ల పవిత్ర మహేష్ ఇంటి వద్ద కాంగ్రెస్ నాయకులు ముగ్గు పోసే కార్యక్రమం లోనూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హసన్ పర్తి మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, జయగిరి గ్రామ పార్టీ అధ్యక్షులు రామంచ ప్రభాకర్, ఆత్మకూరు మార్కెట్ డైరెక్టర్ పల్లె దయాకర్, మాజీ ఎంపీటీసీ రేణికుంట్ల పరమేశ్వరి, హసన్‌పర్తి మండల నాయకులు సందరాజు సంతోష్, జయగిరి గ్రామ ఉపాధ్యక్షులు కసరబోయిన సుభాష్, ప్రధాన కార్యదర్శి జనగాని సంతోష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రేణికుంట్ల ప్రవీణ్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు గొర్రె సతీష్, మాజీ సర్పంచ్ పిట్టల రామస్వామి, ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు బొజ్జ రాజకుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పిట్టల రాజకుమార్, జనగాని రమేష్, పోగుల రాజకుమార్, రేణికుంట్ల ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్నేహితుల దినోత్సవం

### - రాయపర్తి బస్టాండ్ సెంటర్లో కేక్ కట్ చేసి సంబరాలు



**రాయపర్తి ఆగస్టు 3 ప్రజాజ్యోతి :** రాయపర్తి మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్లో ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పాల్గొని కార్యకర్తల ఆనందోత్సవాల మధ్య కేక్ కట్ చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి తండ్రి గురువు తర్వాత స్నేహితుడే ముఖ్యమని ప్రతి వ్యక్తికి ఆస్తులు అంతస్తులు ముఖ్యం కాదని తనను తననుగా చూసే ఉండడం అదృష్టం అన్నారు. ప్రతి ఒక్క వ్యక్తి మంచి స్నేహితులను పొందాలని సంఘంలో మంచి పేరును సాధించుకోవాలని, సౌఖ్యమే కాకుండా స్నేహితులను కూడా మంచి చెడు కార్యక్రమాలను కూడా పాలు పంచ్ చుకునేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ మండల జిల్లా నాయకులు యువకులు టిఆర్ఎస్ కార్యకర్తలు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

## లావుడియా వెంకన్న కుటుంబాన్ని పరామర్శించిన కృష్ణమాచారి





**రాయపర్తి ఆగస్టు 3 ప్రజాజ్యోతి :** పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం లౌడ్యా వెంకన్న కుటుంబాన్ని పరామర్శించిన పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ టీఎంకృష్ణమాచార్యులు.

రాయపర్తి మండలం, జయరాం తండా గ్రామానికి చెందిన లౌడ్య బధ్రు కుమారుడు లౌడ్య వెంకన్న ఇటీవల ఆనారోగ్యంతో మరణించగా ఆదివారం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆర్థిక సహాయం అందించిన పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ టీఎం కృష్ణమాచార్యులు ఈ కార్యక్రమంలతోట సుదర్శన్, జక్కుల సారంగం, గజ్జి వెంకటయ్య, గజ్జి చిన్న వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు లౌడ్యా అనిల్, లౌడ్యా శ్రీనివాస్, లౌడ్యా జేతురాం తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి మారుపేరు కడియం శ్రీహరి

### గంగమ్మ తల్లికి పూలు జల్లి స్వాగతం పలికిన గుడి వంశీధర్ రెడ్డి



**లింగాల గణపురం, ఆగస్టు, 3 (ప్రజా జ్యోతి) :** మండలంలోని జీడికల్లు గ్రామంలో దేవుని చెరువుకు స్టేషన్ఘన్పూర్ రిజర్వాయర్ నుండి గోదావరి జలాలు విడుదల చేయగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చెరువుతో గ్రామంలోని దేవుని చెరువు నిండడం రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని రైతుల పక్షాన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి శివకుమార్,మండల నాయకులు,సమన్వయ కమిటీ సభ్యులు, పిఎస్‌సిఎస్ చైర్మన్లు, దేవస్థాన కమిటీ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు,రైతులు,గ్రామశాఖ అధ్యక్షులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ పట్టణంలో ఘనంగా బోనాల పండుగ

### వైభవంగా శ్రావణమాస బోనాలు

కోదాడ టౌన్, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):
సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను కోదాడ పట్టణ వాసులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున





తలపై బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా తరలి వెళ్లి పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురుగా, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న ముత్యాలమ్మ తల్లి ఆలయల చుట్టూ ప్రదక్షిణాలు చేసి అమ్మవారికి నైవేద్యం, చీరలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. ప్రత్యేక అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో వర్షాలు బాగా కురిసి చెరువుల నుండి పాడిపంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులను కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

## రణభేరి సభకు తరలి వెళ్లిన ఆర్యవైశ్యులు

### ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి
### ఆర్యవైశ్య మహాసభ సూర్యపేట జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు

కోదాడ టౌన్, ఆగస్టు 3 ( ప్రజా జ్యోతి):
హైదరాబాదులో జరిగే వైశ్య రాజకీయ రణభేరి సభకు కోదాడ పట్టణం నుంచి ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ర్యాలీని ప్రారంభించారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న అన్ని ఎన్నికల్లో అన్ని పార్టీలు తమ జనాభా ప్రాతిపదికన తమకు అవకాశాలు కల్పించాలన్నారు. ఆర్యవైశ్యులకు ఏ పార్టీలో అవకాశం కల్పించిన అందరూ కలిసికట్టుగా ఉండి గెలిపించుకోవాలని సూచించారు. సామాజిక సేవా కార్యక్రమాలు, వ్యాపారాల్లో ముందున్న ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదిగినప్పుడే తగిన గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ విభాగం అధ్యక్షులు కుక్కడపు బాబు, ఉపాధ్యక్షులు బండారు శ్రీను, గరినే శ్రీధర్, ఓరుగంటి ప్రభాకర్, గురునాథం, గాదంశెట్టి శ్రీను, యాద సుధాకర్, పురుషోత్తం, పైడిమర్రి నారాయణరావు, వెంకటనారాయణ, వంగవీటి శ్రీను, పత్తి నరేందర్, నూనె నాగన్న, పైడిమర్రి సతీష్, వంగవీటి లోకేష్, నాగరాజు, చీదెళ్ల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని బంధాల కంటే స్నేహబంధం ఎంతో విలువైనది

### మహర్షి డిగ్రీ కళాశాలలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 03(ప్రజాజ్యోతి):
సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల మహర్షి డిగ్రీ కళాశాలలో ఆదివారం స్నేహితుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్స్ కట్టుకొని స్నేహితుల దినోత్సవ శుభాకాం క్షలు తెలిపి ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ పల్లె న గేష్, క ర స్పాండెంట్ నారాయణ ప్రవీణ్ రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ జిన్నె రమాదేవి



మాట్లాడుతూ అన్ని బంధాల కంటే స్నేహబంధం ఎంతో విలువైనది,సృష్టిలో అత్యంత మధురమైనది స్నేహమని అన్నారు.ప్రపంచంలో స్నేహానికి మించింది ఏమీ లేదని,స్నేహం ఒక్కటే శాశ్వతమని తెలిపారు. కులాలకు,మతాలకు అతీతమైనది స్నేహమని అన్నారు.విద్యార్థులంతా కలిసి స్నేహితుల దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు.

## పార సీతయ్య మిత్రమండలి ఆధ్వర్యంలో ఘనంగా స్నేహితుల దినోత్సవం

కోదాడ టౌన్ ,ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):
పార సీతయ్య మిత్రమండలి ఆధ్వర్యంలో ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కోదాడ పట్టణంలో మిత్ర మండలి సభ్యులు అంతా కలిసి ముత్యాలమ్మ తల్లిని దర్శించుకుని అనంతరం



ఆత్మీయంగా ఒకరి చేతికి ఒకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకొని స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అన్ని బంధాల కన్నా స్నేహబంధం ఎంతో గొప్పమైనదని స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అంటూ స్నేహితుల దినోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వెయ్యాలి

### ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 03(ప్రజాజ్యోతి):
ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పెద్దపీట వేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆగస్టు,సెప్టెంబర్ మాసాలలో ప్రజా సమస్యలపై సర్వేలు నిర్వహించి మండల కేంద్రాలలో ఆందోళన,పోరాటాలు నిర్వహిస్తామన్నారు.జిల్లాలో అనేక సమస్యలు దశాబ్దాలుగా ఉన్నాయని వాటిని పాలకులు పరిష్కరించడంలో ఘోరంగా వైఫల్యం చెందాయని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్న ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు.జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాల మూలంగా ప్రజలుటైఫాయిడ్,చికెన్ గున్యా,డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులతో బాధపడుతున్నారని అన్నారు.ప్రతి ఇంట్లోఒకరు జ్వరంతో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విష జ్వరాలు,అంటూ వ్యాధుల బారి నుండి ప్రజా ఆరోగ్యాన్ని రక్షించడంలో సిబ్బందిని పంపించి సంచారా వైద్య బృందాల ద్వారా ప్రజలందరికీ వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని కోరారు.ఖాళీగా ఉన్న డాక్టర్,స్టాఫ్ నర్స్ పోస్టులను వెంటనే



వైద్య,ఆరోగ్యశాఖ మొద్దు నిద్రలో ఉందని విమర్శించారు.అంటూ వ్యాధులు,విష జ్వరాలు ప్రబలకుండా ఉన్నందుకు అన్ని గ్రామ,పట్టణలలో పారిశుధ్య చర్యలు వేగవంతం చేసి,దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు.పి.హెచ్.సి సెంటర్లలో మందుల కొరత లేకుండా చూడాలన్నారు.అన్ని వార్డులలోవైద్య,ఆరోగ్య భర్తీ చేయాలని కోరారు.సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కో లిశెట్టి యాదగిరిరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు,నాగారపు పాండు,మట్టి పెల్లి సైదులు,కోట గోపి,చెరుకు ఏకలక్షి పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయం..!

### – ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, ఆగస్టు 03,(ప్రజాజ్యోతి):
పేద ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయటం అభినందనీయ





మన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). ఆదివారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓజోన్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సతీమణి మాధవితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఎల్ఆర్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజల కోసం మెరుగైన విద్య వైద్యం అందించేందుకు తాను నిరంతరం కృషి చేస్తున్నానని, తన కృషిలో భాగంగా స్వచ్ఛంద సంస్థలు రైస్ మిల్లర్స్ పలువురు ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందించటం శుభసూచకం అన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ నియోజకవర్గంలో నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఈ శిబిరంలో రోగులకు జనరల్, ఆర్థో, న్యూరో, కార్డియాలజీ, ఆప్తమాలజీ, ఈసీజీ,2డి ఈకో, బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ప్రముఖ జనరల్ సర్జన్ డాక్టర్ భరత్ కుమార్, కార్డియాలజిస్ట్ డాక్టర్ సురేష్ గుడే, న్యూరో సర్జన్ డాక్టర్ నిఖిల్ దేశ్ ముఖ్, ఆర్థోపెడిక్ డాక్టర్ కళ్యాణ్, గైనకాలజిస్ట్ డాక్టర్ అరుణ, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ఇంద్రసేనారెడ్డి లు వైద్య సేవలు అందించారు. ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన ఓజోన్ హాస్పిటల్ డైరెక్టర్స్ మధుసూదన్ రెడ్డి, రవీందర్ రెడ్డిలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి , గోదాల జానకిరామ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు క్రికెటర్ జానీ, రవి నాయక్, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## సూర్యాపేట ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షునిగా రాందేని ఆదినారాయణ

సూర్యాపేట టౌన్,ఆగస్టు 03(ప్రజాజ్యోతి):
సూర్యాపేట పట్టణ ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షునిగా రాందేని ఆదినారాయణ రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆదివారం అంజనాపురి కాలనీ సమీపంలో గల ఆదిత్య ట్రాక్టర్ గ్యారేజీ లో సూర్యాపేట ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు,మెకానిక్ సభ్యుల సమక్షంలో రాందేని ఆదినారాయణను ఏకగ్రీవంగా రెండవసారి ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను రెండవసారి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.నా మీద నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు నేను యూనియన్ సభ్యుల కోసం అన్ని విధాల సహకరిస్తూ ఎలాంటి సమస్యలు వచ్చినా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.మెకానిక్ లు అందరూ కలిసిమెలిసి ఉండాలని ఎలాంటి సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు.మొదటిసారి అధ్యక్షునిగా ఉన్నప్పుడు యూనియన్ సభ్యులకు లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు చేయించాను,అదేవి



ధంగా అకాల మరణం చెందిన మెకానికుల కుటుంబాలకు అందరూ కలిసి ఆర్థిక సాయం చేసి వారి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోకుండా నిలబడ్డాము.ఇక ముందు కూడా మెకానికులకు ఎలాంటి సమస్య వచ్చినా నేను ముందుండి సమస్యను పరిష్కరిస్తాను.సమాజంలో ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ ఆదర్శంగా ఉండేలా చూస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ముఖ్య నాయకులు అనుముల పుల్లయ్య చారి,సుంకు కృష్ణ,ఎస్. కె. యూసుఫ్,రావి పహాడ్ శ్రీనివాసరావు,కుంచారపు నాగిరెడ్డి,బంధనాదం రాజు,గౌరవ సలహాదారులు,మెకానిక్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చిట్టి చేతులు.. స్నేహ హస్తాన్ని అందించాయి!

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా ఫ్రెండ్షిప్ డే వేడుకలు

మిర్యాలగూడ, ఆగస్టు 03,(ప్రజాజ్యోతి):
పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యేకు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియపరచి, ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టి స్వీట్స్ తినిపించారు. కార్యకర్తలు నాయకుల పిల్లలు చిట్టి చేతులతో ఎమ్మెల్యేకు ఫ్రెండ్షిప్ బ్యాండ్స్ కట్టి, స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. వారి ఆప్యాయతతో మురిసిపోయిన ఎమ్మెల్యే చిన్నారులతో కలిసిపోయి సరదాగా కబుర్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితంలో స్నేహితుడి పాత్ర ఎంతో ముఖ్యమైనదని అన్నారు. అన్ని బంధాల కంటే కూడా నిజమైన స్నేహబంధం గొప్పదని, ఆ బంధానికి కుల మత భేదాలు, కలిమిలేములు, వయస్సుతో సంబంధం లేని గొప్ప బంధం అన్నారు. ప్రతి మనిషి స్నేహితులను కలిగి ఉండటం అదృష్టం అన్నారు. ఆహ్లాదకరంగా జరిగిన ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, గోదాల జానకిరామ్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## ఘనంగా స్నేహితుల దినోత్సవం

### అన్ని బంధాల కన్నా స్నేహబంధం ఎంతో విలువైనది
### వసతి గృహ సంక్షేమ అధికారి వంగపల్లి పద్మ

కోదాడ టౌన్ ,ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):
కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్ లో గల ప్రభుత్వ గిరిజన కళాశాల వసతిగృహంలో ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. వసతి గృహ సంక్షేమ అధికారి





వంగపల్లి పద్మ విద్యార్థులకు స్నేహితుల దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విద్యార్థులు ఒకరి చేతికి ఒకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్స్ కట్టుకొని స్నేహానికి గుర్తుగా విద్యార్థులు అంతా కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని బంధాల కన్నా స్నేహబంధం ఎంతో విలువైనదని స్నేహితులు ఇచ్చిన సలహాలతో సమాజంలో గొప్పవారైన వ్యక్తులు ఎంతోమంది ఉన్నారని అన్నారు. అనంతరం ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు తెలిపారు.

## స్నేహితుల దినోత్సవం రోజున పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సూర్యాపేట పట్టణంలోని సిద్ధార్థ హైస్కూల్ లో 1989- 90 విద్యా సంవత్సరపు ఎస్ ఎస్ సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఆ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఎన్నో ఏళ్ల తర్వాత కలుసుకున్న



వారంతా ఆత్మీయంగా పలకరించుకొని భావోద్వేగానికి లోనయ్యారు.స్నేహితుల దినోత్సవం రోజున ఒక చోట చేరి సందడి చేశారు.ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ మర్రు హనుమంతరావును ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుకున్న నాటి విద్యార్థులంతా నేడు వివిధ ఉన్నత స్థాయిలలో ఉండటం పట్ల ఆనంద వ్యక్తం చేశారు.ఎంతో మంది విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు సిద్ధార్థ హై స్కూల్ పునాది వేసిందన్నారు. నాటి విద్యార్థులు మాట్లాడుతూ తాము 2013లో మొదటిసారిగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించామన్నారు.తమతో చదువుకున్న విద్యార్థికి ఆర్థిక చేయూతని అందించామని తెలిపారు.మరలా 12 సంవత్సరాల తర్వాత స్నేహితుల దినోత్సవం రోజున తామంత ఒకచోట కలుసుకోవటం ఆనందంగా ఉందన్నారు.సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో రాధిక, శిరీష, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్,హనుమంతరావు,విజయకృష్ణ, మంజుల, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ను ప్రారంభించిన కొప్పుల వేణారెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 03(ప్రజాజ్యోతి):
సూర్యాపేట పట్టణంలోని పబ్లిక్ క్లబ్ బ్యాడ్మింటన్ ఇండోర్





స్టేడియంలో సూర్యాపేట పట్టణ స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట పట్టణ స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క్రీడలకు అన్ని విధాలా కృషి చేస్తుందని ఇలాంటి టోర్నమెంట్ లు మున్ముందు మరెన్నో నిర్వహిస్తామని తెలిపారు.

## ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కుంభం

వలిగొండ ఆగస్టు 3 (ప్రజా జ్యోతి ప్రతినిధి):
మండల పరిధిలోని అప్పారెడ్డి గ్రామంలో కొలువైన ముత్యాలమ్మ ఆలయంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదివారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్యాల మ్మ ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో పాడిపంటలతో సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, తుమ్మల శ్రీనివాస్, తదితరు లు పాల్గొన్నారు.



# గడపగడప బిజెపి ప్రచారం నిర్వహిస్తున్న మండల అధ్యక్షులు సత్యనారాయణ




**ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్** ఇందల్వాయి మండల కేంద్రంలోని గన్నారం గ్రామంలో గడపగడప ప్రోగ్రాం ని ప్రారంభించిన ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ఆయనతోపాటు జిల్లా అధ్యక్షులు కులచారి దినేష్ పాల్గొన్నారు దినేష్ మాట్లాడుతూ తెలంగాణలో మార్పు రావాలి బ్రతుకులు మారాలి అని కులచార దినేష్ అన్నారు గత ఎలక్షన్లో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన హామీలు హామీలుగానే మిగిలిపోయినయని ఆయన గుర్తు చేశారు అని ఆయన నినాదం పలికారు పది సంవత్సరాల పాలల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమి లేదని ఎక్కడ చేసినా గొంగడి అక్కడే ఉందని ఆయన అన్నారు మరో మాట చెప్పాలంటే రెండు సంవత్సరాల గడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు చెప్పుకుంటూ నే పోతుంది గాని నెరవేర్చిన దాఖలాలు లేవని ఆయన అన్నారు అవినీతికి కంచుకోట కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన గుర్తు చేశారు ప్రభుత్వం 6 గ్యారంటీలు ఇచ్చిన వాటిని ఇప్పటివరకు నెరవేర్చకపోయిందని దినేష్ అన్నారు గత అసెంబ్లీ ఎన్నికల్లో మార్పు పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ దారుణంగా మోసం చేసింది అని ఆయన అన్నారు తెలంగాణలో 10 ఏళ్ల టిఆర్ఎస్ అరాచక పాలనకు కొనసాగింపుగా కాంగ్రెస్ పాలన ఉంది నెరవేర్చని హామీలు అవినీతికి విధానాలు అసమర్థ అస్తవ్యస్త ఆర్థిక విధానాలు పేద అన్నగారిన వర్గాల పట్ల నిర్లక్ష్యమని ఆయన అన్నారు ఇప్పుడు గడపగడప ప్రోగ్రాంలో మన ప్రధానమంత్రి 11 సంవత్సరాలు గడిచిన ఆయన ఎలాంటి అవినీతికి పాల్పడకుండా ప్రజల పట్ల రైతుల పట్ల ఆయన చేస్తున్న సేవలను ప్రజలు మర్చిపోరని ఆయన గుర్తు చేశారు అనంతరం ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ అన్నదాతకు అండగా బిజెపి నిలిచి అన్నదాత అకౌంట్లో ఆరు నెలలకు ఒకసారి వారికి పంట రుణ మందిస్తుందని సూర్యనారాయణ అన్నారు యువత భవిత కోసం బిజెపి ఉద్యోగాలు కల్పించే స్థాయికి యువత ఎదిగేలా ముద్ర యోజన ద్వారా 75,9 లక్షల ఖాతాలో 70,546,7 కోట్ల రుణం భవితకు అందించిందని సూర్యనారాయణ అన్నారు ఆడబిడ్డ బిజెపి వందనం కట్టెల పొయ్యి పొగ నుండి మహిళలను విముక్తి కలిగించింది ఉజ్వల యోజనతో గ్యాస్ సిలిండర్లను పంపిణీ చట్టసభలో 33% రిజర్వేషన్ ఇండ్లు తలకా రద్దు వంటి కీలక నిర్ణయాలతో సౌకర్యమైన మహిళలకు సాధికారతను అందించింది అని ఆయన అన్నారు ఈరోజు 11 సంవత్సరాలు గడిచిపోతున్న ఆయన ప్రధాన మంత్రిగా మన ముందున్నాడు అంటే ఎలాంటి అవినీతికి పాల్పడలేదని ఆయన గుర్తు చేశారు గ్రామీణ అభివృద్ధి విషయంలో మహాత్మా గాంధీ ఆశయాలు నెరవేర్చాలని మోడీ సంకల్ప సహకారం కావాలన్న అంకితభావం ప్రతి ఒక్కరు ఉండాలని ఆయన అన్నారు ప్రతి ఒక్కరు గడపగడప ప్రోగ్రాంలో పాల్గొని బిజెపి చేస్తున్న ప్రతి మంచి పనిని గుర్తించాలని గన్పాల్ సూర్యనారాయణ అన్నారు మీ ఊరిలోనే బిజెపి బలపరుస్తుంది బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించి మీ గ్రామ అభివృద్ధికి తోడ్పడుతుందని ఆయన అన్నారు ప్రతి ఒక్కరూ బిజెపితో నడవాలని ఈ గడపగడప ప్రోగ్రాంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు ఈరోజు ఈ గన్నారం గ్రామంలో మొదలుపెట్టిన ఈ ప్రోగ్రాం గెలుపు అంతా వరకు సాగుతుందని సూర్యనారాయణ అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ మాజీ అధ్యక్షులు నాయుడు రాజన్న కె.పి రెడ్డి మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి%ఎ% అశోక్ ఉంగరాల శ్రీనివాస్ గోపి రాజు వాసు బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి





**ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్** ఇందల్వాయి మండల కేంద్రంలోని గన్నారం క్రాసింగ్ వద్ద అతివేగంగా వస్తున్న రెండు బైకులు డి ఒకరు మృతి కామారెడ్డి వైపు నుండి రెండు బండ్లు అక్కడ నుండే వస్తుండగా క్రాసింగ్ వద్ద ఎత్తుతాండ గ్రామ పంచాయతీకి చెందిన బాదావత్ హర్జ నాయక్ (65) మూలమలుపు వద్ద రాగానే వెనుక నుంచి వచ్చిన బైక్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు మరో వ్యక్తి లాల్ సింగ్ స్వల్ప గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు స్థానికులు తెలిపారు హైదరాబాదు నుంచి వస్తున్న మరో బైక్ వ్యక్తి స్వల్ప గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు స్థానికులు తెలిపారు ఇతని మరణానికి కారణం అతివేగం అని మూలమలపే కారణమని స్థానికులు అన్నారు

# మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై అవగాహన

– జిల్లా బిజెపి అధ్యక్షులు నీలం చిన్న రాజులు– మండల అధ్యక్షుడు నోముల సందీప్




**రామారెడ్డి ఆగస్టు 03 (ప్రజా జ్యోతి)** బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మహాసంపర్క్ అభియాన్ లో భాగంగా ఆదివారం రామారెడ్డి మండల కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో సాధించిన ప్రగతిని, చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, నెరవేర్చని హామీలపై కరపత్రాలు, స్టిక్కర్ ల ద్వారా ప్రజలకు వివరించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు నోముల సందీప్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గడ్డం ప్రసాద్,బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు గంగాధర్ రావు, బీజేపీ యువమోర్చ జిల్లా కార్యదర్శి ఇసాయిపేట నరేష్ , మండల ప్రధానకార్యదర్శులు వడ్ల కృష్ణ, రేకుల బాలరాజు, మాజీ మండల ప్రధానకార్యదర్శి పూర్ణచందర్ , కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి పందుల గోపి , బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు అంజయ్య , సీనియర్ నాయకులు కృష్ణ యాదవ్, ఇసన్నపల్లి గ్రామ యువమోర్చ అధ్యక్షులు కార్తీక్ రెడ్డి, నిఖిల్ గౌడ్, హరీష్, మని, నిశాంత్ గౌడ్, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు కామారెడ్డికి ప్రతీ ఒక్కరూ కదలిరావాలి

**బీర్కూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 03** బీర్కూర్ : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీయస్) వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ మంగళవారం రోజున కామారెడ్డికి విచేస్తున్నందున ఆసరా పింఛన్



దారులు, ఎంఆర్పీయస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు ప్రతీ ఒక్కరూ కదిలిరావాలని ఎంఆర్పీయస్ బీర్కూర్ మండల సీనియర్ నాయకులు మెక్క శివరాజ్ అన్నారు. ఈ సందర్భంగా అయన ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అదేవిదంగా ఆసరా పింఛన్ దారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అన్నారు. వాటి సాధనలో భాగంగా పోరాటం చేస్తూ, ప్రభుత్వాన్ని ఎండగట్టే కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా కేంద్రానికి విచ్చేస్తున్న మంద కృష్ణ మాదిగ సభకు తరలి రావాలని అయన కోరారు.

# కేంద్ర ప్రభుత్వం బీసీల రిజర్వేషన్ అమలు చేయాలి



**మోర్తాడ్ ఆగస్టు 03( ప్రజా జ్యోతి)** కేంద్ర ప్రభుత్వం బీసీల రిజర్వేషన్ తప్పకుండా అమలు చేయాలని మోర్తాడ్ డి ఎస్ ఎస్ ఉపాధ్యక్షుడు ఎం గంగాధర్ ఎం రాజేందర్ డిమాండ్ చేశారు ఆదివారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భారత రాజ్యాంగం వర్ధిల్లాలి మనువాదం నశించాలని బీసీ 42% శాతం రాజ్యాంగబద్ధం న్యాయమైనయి కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్ లో చేర్చాలి బీసీలకు వాటా న్యాయమైన డిమాండ్ కేంద్ర ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లు అమలు చేసి తీరాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో డిఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి జాంబవ చమార్ కార్యదర్శి బి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్‌లో చనిపోయిన గుండ్ల శ్రీనివాస్‌కు 5 లక్షల ఎక్స్‌గ్రేషియా




**ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్** ఇందల్వాయి మండల కేంద్రంలోని చంద్రాయన్ పల్లి గ్రామంలో గత సంవత్సరం క్రితం గల్ఫ్ లో చనిపోయిన బొండ్ల శ్రీనివాస్ కు చనిపోయిన వారికి ఎన్నారై తరఫున బొండ్ల శ్రీనివాస్ భార్య %ఎశీఅంశ్రీఖ% సుజాత అకౌంట్లో 5 లక్షల రూపాయలు బ్యాంకులో వేయడం జరిగింది సుజాత ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలపడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ఎమ్మెల్యే గుర్తు చేశారు ప్రతి ఒక్కరిని ఆదుకుంటుందని ఎమ్మెల్యే అన్నారు అరుగులు గ్రామంలో జరిగిన ఓ సభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రతి ఒక్కరిని ఆదుకుంటుందని సన్నబియమే గాని ఉచిత బసే గాని రైతు భరోసా గాని ప్రతి ఒక్కరిని ఆదుకుంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నవీన్ కాంగ్రెస్ విలేజ్ సీనియర్ నాయకులు గడ్డం గంగారెడ్డి కుమ్మరి గంగాధర్ మురళి తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ వికాసం బీజేపీతోనే సాధ్యం

– తెలంగాణలో మార్పు రాలే.. బతుకులు మారలే – బిఆర్ఎస్, కాంగ్రెస్ దొందు దొందే – స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపికి పట్టం కట్టాలని పిలుపు



**సదాశివనగర్ ఆగస్టు 3 (ప్రజాజ్యోతి)** గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యమని బిజెపి నాయకులు అన్నారు. ప్రభుత్వాలు మారిన తెలంగాణ ప్రజలలో మార్పు రాలేదని, బతుకులు మారలేదని, బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు ఒకటేనని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి పోటీ చేసే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఆదివారం బిజెపి సదాశివనగర్ అధ్యక్షులు కుంటా రా%శీ%రెడ్డి ఆధ్వర్యంలో పద్మాజివాడి ఎక్స్ రోడ్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా పోస్టర్లను ఆవిష్కరించారు. బిజెపి పార్టీ పరంగ చేపడుతున్న మహా సంపర్గ్ అభియాన్ లో భాగంగా ప్రతి ఇంటికి బిజెపి– ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణలో మార్పు రాలే.. ప్రజల బతుకులు మారలే అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్ళబోతున్నట్లు తెలిపారు. ప్రధాని మోడీ పాలనలో సాధించిన ప్రగతి, చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మార్పు పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ దారుణంగా మోసం చేసింది. తెలంగాణలో 10 ఏళ్ల బీఆర్ఎస్ అరాచక పాలన సాగింపుగా కాంగ్రెస్ పాలన ఉంది. నెరవేర్చని హామీలు, అవినీతి విధానాలు, అసమర్థ పాలన, అస్తవ్యస్త ఆర్థిక విధానాలు మరియు పేదలు అనగారిన వర్గాల పట్ల నిర్లక్ష్యం తెలంగాణలో కొనసాగుతున్నందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు అమృత భూంరావు, చక్రధర్ గౌడ్, సీనియర్ నాయకురాలు హారిక గోపాల్, రమేష్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు సాగర్, గంగాధర్, బాలకృష్ణ, కార్యవర్గ సభ్యులు సాయి రెడ్డి, వల్లకొండ రాజిరెడ్డి, శక్తి కేంద్రం ఇన్చార్జి శ్రావణ్, శ్రవణ్, భూత్ అధ్యక్షులు దత్త రెడ్డి, సుబ్బారావు, మాజీ సర్పంచ్ ఆనంద్, రమేష్ రెడ్డి, గంగాధర్ చారి, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి ఉపాధ్యక్షులు నవీన్ మరియు పద్మజ వివిధ పదాధికారులు, బిజెపి పూర్వ పెద్దలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా అథ్లెటిక్స్‌లో సత్తా చాటిన రెంజల్ మైనార్టీ రెసిడెన్సియల్ పాఠశాల విద్యార్థులు



**రెంజల్, ఆగస్టు 03(ప్రజాజ్యోతి):** జిల్లా అథ్లెటిక్స్ క్రీడా పోటీలలో రెంజల్ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల విద్యార్థినీలు సత్తా చాటారు. ఇటీవల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అథ్లెటిక్స్ క్రీడా పోటీలను నిర్వహించారు. అండర్ 18 విభాగంలో షాట్ పుట్ మరియు లాంగ్ జంప్ లో గోల్డ్ మెడల్ సాధించారు. లాంగ్ జంప్ లో మరో విద్యార్థి కాన్షియపతకాన్ని చేజిక్కించుకున్నారు. అండర్ 18 విభాగంలో ఓవరాల్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకొని ఔరా అనిపించారు. రాష్ట్ర అథ్లెటిక్స్ క్రీడా పోటీలకు ఇద్దరు విద్యార్థినీలు ఎంపిక అయినట్లు ఫిజికల్ డైరెక్టర్ భాగ్యశ్రీ, పిఈటి శ్యామల తెలిపారు. క్రీడా పోటీలలో సత్తా చాటిన విద్యార్థినీలను ఆదివారం పాఠశాల ప్రిన్సిపల్ హర్షియా నజామ్, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది అభినందించి మెమొంటోలను అందజేసి జిల్లా అథ్లెటిక్స్ లో రెంజల్ మండల విద్యార్థులు రాణించడం మండలానికే గర్వకారణం అని కొనియాడారు.

# గ్రామ పంచాయతీ భవనం జనరల్ ఫంక్షన్ హాల్ ప్రారంభించారు




**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 3.** బాన్సువాడ నియోజకవర్గం చందూర్, మోస్రా మండల



సముదాయ భవనాలు, మోస్రా లో జనరల్ ఫంక్షన్ హాల్, చందూర్ గ్రామపంచాయతీ భవనాల ప్రారంభోత్సవాలకు హాజరై భవనాలను ప్రారంభించిన నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి , రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క , శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి , జహీరాబాదు పార్లమెంటు సభ్యులు సురేష్ శెట్కర్ , ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు , మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి , నాయకులు పోచారం సురేందర్ రెడ్డి పాల్గొన్న నిజామాబాద్ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి , బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ,ఉమ్మడి వర్ని మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు సురేష్ బాబా , ఉమ్మడి బీర్కూర్ మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు దుర్గం శ్యామల శ్రీనివాస్ , కోటగిరి మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు గైక్వాడ్ హన్మంతు , బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, మహిళలు.తదితరులు పాల్గొన్నారు.

# మహా సంపర్క్ అభియాన్



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 03.** ఆదివారం బాన్సువాడ మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అధ్యక్షులు మజ్జిగ శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ జిల్లా కార్యదర్శి పయ్యాల శంకర్ గౌడ్ జిల్లా కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు మండల కన్వీనర్ దర్జీ మహేష్ బూత్ అధ్యక్షులు మహేందర్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# యోగా కేంద్రం ప్రారంభం



**ప్రజా జ్యోతి : ఆదివారం ఆగస్టు 03** నిజామాబాద్ పట్టణ ప్రజలకు ఆరోగ్య యోగా కేంద్రం ఆదివారం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందుర్ పట్టణంలోని ప్రెసిడెన్సి కిడ్స్ స్కూల్ పక్కన వినాయక్ నగర్, శ్రీనగర్ కాలనీలో యువ కేంద్రం ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శరీరం మనసు ఆరోగ్యంగా ఉండే చోటు యోగతోనే అని అన్నారు ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు వినియో గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచరెడ్డి లింగం లావణ్య , యోగా మాస్టర్ రంజిత్, భరత్ తదితరులున్నారు

# మారేపల్లి గ్రామంలో మహా సంపార్క్ అభియాన్ కార్యక్రమం

– సర్పంచ్ ఎన్నికల్లో బిజెపికే మెజార్టీ – భాజపా మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని మారేపల్లి గ్రామంలో మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహా సంపార్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ప్రభారీ సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ సర్పంచ్ లు గెలుపించుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు అన్నారు, వృద్ధులకు వితంతులకు పెంచతమన్నా పెన్షన్ పెంచలేదు,రైతు రుణ మాఫీ కూడా పూర్తి స్థాయిలో జరుగులేదు, గ్రామల్లో సర్పంచ్ లు లేక గ్రామాలు అభివృద్ధి లేదు. చాలా గ్రామాల్లో నీటి కొరత లాంటివి ఎన్నో సమస్యలు ఉన్నాయి అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిపించలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శివ, కృష్ణ గౌడ్, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేన్ దేశ్ పాండే,జిల్లా కౌన్సిల్ సభ్యులు రాజేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆంజనేయులు, బుచ్చయ్య, భూపాల్ గౌడ్, ప్రశాంత్, మల్ల రెడ్డి, ప్రశాంత్ మల్లేశం, మధు గౌడ్, నరేష్, శంకర్, రాకేష్, భాను తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఆ గ్రామ మాజీ ఉప సర్పంచ్ రఘునాథ్ రెడ్డి తండ్రి అనారోగ్యంతో మరణించినవారి కుటుంబాన్ని పరామర్శించారు. తేర్పోల్ గ్రామానికి చెందిన బోయినీ ప్రసాద్ అనే కార్యకర్త అకాల మరణం పట్ల వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబాలకు బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తను ప్రజల సమస్యలకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వెంట మండల పార్టీ అధ్యక్షులు మ్యాకం విఠల్, జనరల్ సెక్రటరీ గోవర్ధన్ రెడ్డి, నాయకులు ఇంద్రారెడ్డి, వహీద్, కిరణ్, జాలిల్, రాములు, భూపాల్ గౌడ్, అజీమ్,కుమార్, శ్రీశైలం అజీమ్, నర్సింలు,సంగమేశ్వర్ తేర్పోల్ లో మాజీ ఎంపీటీసీ మోహన్ గౌడ్, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ శేఖర్, కిష్ట రెడ్డి, హరిదాస్ పూర్ మాజీ సర్పంచ్ షాపి, మమ్మద్, డి నారాయణ, ఏ ప్రభు, ఎర్ర నందు, రహీం, పార్టీ కార్యకర్తలు,యువకులు పాల్గొన్నారు.

# దివ్యాంగురాలికి వీల్ చైర్ అందజేత



**చిన్నశంకరంపేట (ప్రజాజ్యోతి)** ఓ మారుమూల గ్రామమైన గజగట్లపల్లి చెందిన ముంద్రాతి లక్ష్మి అనే దివ్యాంగురాలుకు సానిక్ష ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ శివ ఆదివారం వీల్ చైర్ అందించారు. ఆయన మాట్లాడుతూ,మానవతా దృక్పథంతో తన ఫౌండేషన్ ద్వారా భవిష్యత్తులో అన్ని విధాల ఆదుకుంటానని భరోసానిచ్చారు ఈ కార్యక్రమంలో వీకెండ్ మేక్ ఏ చేంజ్ టీం అధ్యక్షుడు భార్గవ్ ఆర్యన్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అశోక్ నాయక్, పృథ్వీరాజ్, సురేష్ గౌడ్, నర్సింలు, సిద్ధూ, సత్యం, సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి సొసైటీ ఎల్లవేళలా కృషి చేస్తుంది

– సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి





**తొగుట ఆగస్టు 03 (ప్రజా జ్యోతి ):**మండలంలోని ఎల్లారెడ్డిపేట గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు యూరియాను అందజేసినట్లు సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి తెలిపారు. అనంతరం మాట్లాడుతూ సొసైటీ రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులతో మాట్లాడి ఎల్లారెడ్డిపేట సొసైటీ గోదాంకు యూరియాను తీసుకురావడం జరిగింది అన్నారు ప్రభుత్వం రైతులకు కావలసినంత యూరియా వచ్చేవరకు సొసైటీ అండగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వంలో ఎలాంటి ఆంక్షలు విధించకుండా రైతులకు కావలసిన యూరియా అందజేసామని గుర్తు చేశారు. రైతులు వేసిన పంటలకు కావలసిన సమయంలో యూరియాను అందించి రైతుల ఎదుగుదలకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వేల్పుల స్వామి,మాజీ సర్పంచ్ నర్సింలు, సొసైటీ సీఈవో గంగారెడ్డి, ఏఈఓ నాగార్జున మరియు రైతులు పాల్గొన్నారు.

# తిగుల్‌లో ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

– పీఏసిఎస్ డైరెక్టర్ కామల్ల భూమయ్య





**జగదేవపూర్: ఆగష్టు 03(ప్రజాజ్యోతి)** ఆదివారం మండలం తిగుల్ గ్రామంలో శ్రీకృష్ణ న్యూరో హాస్పిటల్, కేబి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పేద ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. కేబి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామంలో మరిన్ని సేవ కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైద్యులు శ్రీనాథ్, ఏఎంసి వైస్ మాజీ చైర్మన్ బట్టు సుధాకర్ రెడ్డి, నాయకులు ఎల్లారెడ్డి, అశోక్, ఎల్లయ్య, వెంకట్ గౌడ్, కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మల్లేశం, వేంకటేశ్వర్ తదితరులు ఉన్నారు.

# నేడు జగ్గారెడ్డి ఆధ్వర్యంలో వెంకటేశ్వర గార్డెన్‌లో కార్యకర్తల సమావేశం



**కొండాపూర్ ప్రజాజ్యోతి)** టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు నేడు ఉదయం 11 గంటలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నియోజకవర్గ స్థాయిలో ఉంటుందని సంగారెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యకర్తల సమావేశానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు యూత్ కాంగ్రెస్ ఎన్ఐసియు అందరూ సకాలంలో హాజరుకావాలని అన్నారు.

# ఎల్విడిఫ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**చేర్యాల(మద్దూరు)ఆగస్టు3(ప్రజాజ్యోతి):** మద్దూరు మండలంలోని లింగాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద శ్రీ మంజునాథ హాస్పటల్ సిద్దిపేట సహకారంతో ఎల్విడిఎఫ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శి గడ్డం రాజు ప్రారభించారు. ఈ శిబిరంలో డాక్టర్ల బృందం సాయిశ్రీ డిజిఓ, రవితేజ గౌడ్, ప్రశాంత్ నేతృత్వంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్విడిఫ్ సభ్యులు తాటికొండ నవీన్, గద్దల మహేందర్ ,శిరీష ,వి వో అధ్యక్షులు లావణ్య, గ్రామ పెద్దలు గుణుకుల రామ్ రెడ్డి,భూపతి, కె రామయ్య,రాజు, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వంటిమామిడి మార్కెట్ యార్డు అభివృద్ధికి సహకారం అందించండి

– మంత్రి వివేక్‌ను సన్మానించిన చైర్మన్ విజయ మోహన్



**గజ్వేల్ ఆగస్టు 03 (ప్రజా జ్యోతి ):**గజ్వేల్ నియోజకవర్గంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఆదివారం రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరు కాగా, వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్ ఖడ్గం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలోనే అతిపెద్ద కూరగాయల మార్కెట్ వంటిమామిడి మార్కెట్ యార్డు అభివృద్ధికి సహకరించాలని కోరారు. అలాగే మార్కెట్ యార్డును విస్తరించాలని, ఇందుకోసం సేకరించిన స్థలంలో నిర్మాణాలు చేపట్టి రైతులకు సదుపాయాలు కల్పించాలని, అవసరమైన నిధులు మంజూరీ చేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతో సంబంధిత అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చారు.

# సత్తిరెడ్డి కుటుంబానికి పూర్వ విద్యార్థుల ఆర్థికసహాయం



**రాయపోల్‌హాఆగస్టు 3 ప్రజా జ్యోతి** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాయపోల్ మండల కేంద్రానికి చెందిన గల్వ సత్తి రెడ్డి కుటుంబాన్ని వారి స్నేహితులు ఆదివారం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993 పదవ తరగతి బ్యాచ్ స్నేహితులలో ఒకరైన గల్వ సత్తిరెడ్డి లారీ ఢీ కొట్టిన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడం చాలా బాధాకరంగా ఉందన్నారు. ప్రపంచ స్నేహితుల దినోత్సవం రోజు స్నేహితులందరూ శుభాకాంక్షలు తెలియజేస్తూన్న తరుణంలో మా స్నేహితుడు సత్తిరెడ్డి మా నుండి దూరమై విషాదాన్ని మిగిల్చాడు. సత్తిరెడ్డి మృతితో కుటుంబానికి, స్నేహితులకు తీరని లోటు కలిగించాడు. పూర్వ విద్యార్థులందరూ వాట్సాప్ గ్రూపు సమాచారం ద్వారా వారికి తోచిన సహాయం చేస్తూ మా స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలని రూ.51 వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. అధైర్య పడవద్దని కష్టసుఖాలలో స్నేహితులందరం మీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. సత్తిరెడ్డి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ స్నేహితులు దరువు అంజన్న, బాగాన్నగారి జయేందర్ రెడ్డి,గుమ్మల్ల అశోక్ రెడ్డి, హరీశ్ రెడ్డి, సోమేశ్వర్ పంతులు, కమ్మరి యాదగిరి, సత్తుగారి మహేందర్ రెడ్డి, లోట్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**జగదేవపూర్: ఆగష్టు 03(ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండలంలోని తిగుల్ గ్రామానికి చెందిన బునారి నరేందర్ ఉరి వేసుకుని హాత్మహత్య చేసుకున్నాడు అతనికి ఒక్క పాప ఇద్దరు బాబులు ఉన్నారు సూర్యాపేట జిల్లా పెన్ ఫహాడ్ మండలం లింగాల గ్రామానికి చెందిన గార్లపాటి శివారెడ్డి గారు తిగుల్ గ్రామానికి వచ్చి స్థానిక పీఏసిఎస్ డైరెక్టర్ కామల్ల భూమయ్యతో కలిసి ఆదివారం వారీ కుటుంబ సభ్యులను పపరామర్శించి ఆడబిడ్డ పేరున 20. 000 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఐలయ్య యూత్ నాయకులు మహేందర్ రెడ్డి కరుణాకర్ రెడ్డి మనోజ్ నిఖిల్ రెడ్డి లోకేష్ పలువురు పాల్గొన్నారు.

# వర్గల్ మండల్‌లో మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదగా రేషన్ కార్డ్ పంపిణీ



**గజ్వేల్ ఆగస్టు 03 (ప్రజా జ్యోతి )** కాంగ్రెస్ అధికారంలో వచ్చేనాటికి రాష్ట్రం రూ 8 లక్షల కోట్ల అప్పుల్లో ఉన్నప్పటికీ సంక్షేమ, అభివృద్ధి రంగాలకు పెద్దపీట వేస్తున్నట్లు రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. ఆదివార%శీ% సిద్దిపేట జిల్లా, గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని వర్గల్, గజ్వేల్, ములుగు, జగదేవపూర్, మర్కుక్ మండలాల పరిధిలో లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత 10 ఏండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదలు రేషన్ కార్డు కోసం ఎదురుచూసినప్పటికీ ఫలితం లేకపోయిందని, అయితే ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి పేదకు సీఎం రేవంత్ రెడ్డి రేషన్ కార్డు మంజూరి చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే సిద్దిపేట జిల్లాలో 3967 రేషన్ కార్డులు ఇస్తూ%శీ%డగా, 11 వేలకు పైగా అర్హులైన వారికి ఆడింగ్ చేసినట్లు చెప్పారు. దీంతో ఒక లక్ష 85 వేల కిలోల సన్న రేషన్ బియ్యం లబ్ధిదారులకు చేరిందని అన్నారు. జిల్లాలో 12 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేయగా, ఇప్పటికే 8 వేల ఇండ్ల పనులు ప్రారంభమై రూ లక్ష చొప్పున బిల్లులు పొందుతున్నట్లు స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే క్రమంలో రెండు లక్షల ఉద్యోగాల భర్తీలో భాగంగా పదివేల ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దే క్రమంలో రూ 36 కోట్లతో మరమ్మత్తులు చేపట్టి అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. జిల్లాలో రెండు లక్షలకు పైగా గృహాలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుండగా, నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేస్తున్నట్లు చెప్పారు. గృహలక్ష్మి పథకం కింద 41 వేల మందికి రూ 22 కోట్ల సబ్సిడీతో రూ 500కే వంట గ్యాస్ సిలిండర్ అందించినట్లు స్పష్టం చేశారు. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇస్తూ ఏకకాలంలో రూ రెండు లక్షల పంట రుణమాఫీ వర్తింపజేయడంతోపాటు జిల్లాలో 32 లక్షల మంది రైతులకు రూ 3055 కోట్లు రైతు భరోసా కింద ఖాతాలలో జమ చేసినట్లు గుర్తు చేశారు. మహిళలకు 4 కోట్ల ఉచిత బస్సు టికెట్లు అందజేయగా, సన్న బియ్యం పంపిణీకి 12 వేల కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ రూ 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథక%శీ% వర్తింపజేస్తుండగా, సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్ఓసిలు కూడా అందజేస్తూ పేదల ఆరోగ్య రక్షణ కల్పిస్తున్నట్లు అన్నారు. అయితే జిల్లాలో ఇప్పటి వరకు రూ 900 కోట్ల సీఎంఆర్ఎఫ్ నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. అలాగే మహిళ సాధికారతకు కృషి చేస్తూ రూ 4 కోట్ల వడ్డీ లేని రుణాన్ని డ్వాక్రా సంఘాల మహిళలకు విడుదల చేసినట్లు చెప్పారు. ముఖ్యంగా గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు తదితర పనులకు ప్రాధాన్యత ఇచ్చి నిధులు మంజూరీ చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, సిద్దిపేట డిసిసి అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హైమావతి, అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్, ఆర్డీవో చంద్రకళ, గజ్వేల్, వంటిమామిడి, కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, విజయ మోహన్, శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్లు ప్రభాకర్ గుప్త, సర్దార్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డుల పంపిణీ





**మర్కూక్ ఆగస్టు 03(ప్రజాజ్యోతి )** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి మెదక్ జిల్లా ఇన్చార్జి రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన మరియు గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, జిల్లా కలెక్టర్ హైమావతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలోని లబ్ధిదారులకు 92 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి, పాత రేషన్ కార్డులలో 1018 మంది లబ్ధిదారుల పేర్లను చేర్చి ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రజల సమస్యలను తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద మధ్యతరగతి ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, నాణ్యమైన ఉచిత విద్య, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరుగుతుందని తెలిపారు. పేద మధ్యతరగతి ప్రజలు కడుపునిండా తృప్తిగా తినాలనే సదుద్దేశంతో 12 వేల కోట్ల రూపాయలతో రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ పథకం అమలు చేస్తున్నామని అన్నారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా అనేక పథకాలు వర్తిస్తాయని, లబ్ధిదారులు వీటిని ఉపయోగించుకోవాలని సూచించారు. గత పది ఏళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేయని ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేశామని కొనియాడారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయం పెరగలేదు కానీ ఖర్చు మాత్రం పెరిగిందని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రజల సమస్యలను తీర్చాలనే సదుద్దేశంతో ఇతర ఖర్చులను తగ్గించుకొని మరి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్, ఆర్డీవో చంద్రకళ, మండల తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో అశోక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, ఉపాధ్యక్షులు బబ్బూరి మల్లేశం గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనకయ్య గౌడ్, మర్కుక్ గ్రామ శాఖ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ర్యాకం యాదగిరి,వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి నర్సింలు, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ సినియర్ నాయకులు నర్సింలు, క్రాంతి కుమార్, శ్రీనివాస్ రెడ్డి, బిక్షపతి గోపాల్ రెడ్డి, నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# వర్గల్‌లో మంత్రి వివేక్‌ను సత్కరించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**గజ్వేల్ ఆగస్టు 03 (ప్రజా జ్యోతి )** రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామిని ఆదివారం శాకారంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి ఆధ్వర్యంలో మంత్రి వివేక్ వెంకటస్వామి, డిసిసి అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డిలను గజమాలతో స్వాగతం పలికారు. కాగా మొదటగా గౌరారం రాజీవ్ రహదారి నుండి భారీ కాన్వాయ్ శాకారం వరకు వెంటరాగా, అనంతరం లబ్ధిదారులకు మంత్రి వివేక్ వెంకటస్వామి రేషన్ కార్డుల మంజూరి పత్రాలు పంపిణీ చేశారు.

## పరిగిలో ఘనంగా స్నేహితుల దినోత్సవం..

### కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్న పూర్వ విద్యార్థులు



**పరిగి, ఆగస్టు 03 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లాపరిగి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెంబర్ 2 ఆవరణలో ఆదివారం 2002-2003 సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థులు స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అందరూ కలిసి కేక్ కట్ చేసి స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. అందరం కలిసి మెలిసి కష్టకాలంలో ఉన్న స్నేహితులకు అండగా నిలువాలని నిర్ణాయించుకున్నారు. తమ బ్యాచ్ తరపున గత కోన్ని రోజుల నుండి వివిధ సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించమన్నారు. తర్వలో కూడా మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని వారు తెలియజేశారు. ఫ్రెండ్షిప్ బ్యాండ్స్ చేతులకు వేసుకోని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు రాజశేఖర్, శ్రీనివాస్, పర్షమోని బాబులను పలువురు స్నేహితులు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాజశేఖర్, శ్రీనివాస్, మల్లేష్, సందీప్, బాబా, ప్రవీణ్, బాబు, నరేష్, రవి, నరసింహ, వెంకటేష్, చిమ్నా, హన్ను, వెంకటేష్, ఖయ్యూం, సురేష్, బిచ్చయ్య యూనూష్, యాదయ్య, మీరా హుస్సేన్, రాజు, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఎన్నిక

### – హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ తరపున ఘన సన్మానం



**పూడూరు మండలం (ప్రజాజ్యోతి) :** పరిగి నియోజకవర్గంలోని పూడూరు మండలానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి పరిగి మండల వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ జిల్లా కార్యాలయంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నేషనల్ సెక్రెటరీ శ్రీమతి జనగాం చందన వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో అనుసంధానంగా పనిచేసే ఆత్మ కమిటీ చాలా కీలకమైంది అన్నారు. ఈ కమిటీకి నాయకత్వం వహించేందుకు శ్రీనివాసరెడ్డి ముందుకు రావడం మాకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది అని అన్నారు. శ్రీనివాస్ రెడ్డి శ్రమ దృఢ సంకల్పం ద్వారా మండల వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందుతుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు. సన్మాన కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ షా మొహమ్మద్ హుస్సేన్ , నడుల్ల వెంకట్ ముదిరాజ్ ,బుచ్చన్న జిల్లా ప్రధాన కార్యదర్శి, బి శివరాజ్ జిల్లా కార్యవర్గ సభ్యులు, సత్యనారాయణ రెడ్డి,జైపాల్ రెడ్డి,ఎంవీఎఫ్ రాములు, ఎండి గఫార్, కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, నర్సింలు, శ్రీనివాస్, మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆత్మ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతుల బాగోగులే నా లక్ష్యం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని రైతుల వరకు తీసుకెళ్లడమైన ప్రథమ కర్తవ్యం అని అన్నారు. ఈ సందర్భంగా నా నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

## యలల మాజీ ఎంపీపీ బాలేశ్వర గుప్తకు ఉత్తమ అవార్డు పరిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వం



**యాలాల్ ఆగస్టు 3 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా యాలాల మండలం యాలాల మాజీ ఎంపీపీ టీ బాలేశ్వర్ గుప్తకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవలు అందించినందుకు గుర్తించి అవార్డును అందించడం జరిగింది. హైదరాబాద్ లో చిక్కడపల్లిలో నిర్వహించిన సాంస్కృతిక సినీ రంగాలలో తోపాటు వివిధ కళాకారులకు సేవ కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తులకు ఈ అవార్డులను ప్రధానం చేశారు ఈ వార్డుల కార్యక్రమంలో తొమ్మిది రాష్ట్రాలకు సంబంధించిన పలువురు ప్రముఖులు హాజరు కావడం జరిగింది రుద్రరాజు పద్మరాజు ఎమ్మెల్సీ సినిమా రంగ ప్రముఖులు శివాజీ రాజ్ జనార్ధన్ రావు పాల్గొని ఈ అవార్డులు చేశారు ధారా లక్ష్మణ్ సభాధ్యక్షులుగా నిర్వహించి వీరి ఆధ్వర్యంలో ఉత్తమ సేవ రంగంలో బాలేశ్వర గుప్తకు అవార్డును సత్కరించి సన్మానించారు ఈ సందర్భంగా బాలేశ్వర గుప్త అభిమానులు ఎంతో ఆనందాన్ని సంతోషాన్ని వ్యక్తం చేశారు ఇటువంటి అవార్డులు రానున్న రోజులలో మరెన్నో అందుకోవాలని ఆశిస్తున్నట్లు వారు తెలిపారు.

## అంత్యక్రియల కోసం ఆర్సి గౌడ్ 5వేల ఆర్థిక సహాయం



**తాండూర్ ఆగస్టు 3 ప్రజాజ్యోతి :** తాండూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన వెంకటమ్మ అనే మహిళా మృతి చెందారు. ఇట్టి విషయం తెలుసుకున బీ.ఆర్.ఎస్ పార్టీ తాండూర్ మండల బీసి సెల్ అధ్యక్షుడు ఆర్.సి గౌడ్ మృతురాలీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు తన వంతు సహాయంగా మృతురాలు వెంకటమ్మ అంత్యక్రియల కోసం రూ 5000 వేల రూపాయలు అందించడం జరిగిందని ఆర్.సి గౌడ్ యువ సేన సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్కాపూర్ గ్రామంలోని పేదలకు ఎలాంటి ఆపదలు వచ్చినా ముందుండి సహాయం అందించే ఒకే ఒక నాయకుడు ఆర్సీ గౌడ్ అని గుర్తు చేశారు. తాను అందుబాటులో లేకపోయిన కూడ గ్రామానికి చెందిన యువనాకుడు జగదీష్ గౌడ్ ద్వారా మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించే విధంగా సూచనలు చేశారని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో యువ నాయకుడు బోయిని రమేష్, ఎన్ రమేష్, ఎస్ వెంకటప్ప, ఆర్.సీ గౌడ్ యువసేన సభ్యులు, మృతురాలి బంధువులు కుటుంబ సభ్యులు ఉన్నారు.

## బోనాల వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





**శేరిలింగంపల్లి, ఆగస్టు 03 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల లింగంపల్లి విలేజ్ లో బోనాల పండుగను పురస్కరించుకుని పోచమ్మ తల్లి,మహంకాళి తల్లి,నల్ల పోచమ్మ తల్లి ఆలయాల్లో విలేజ్ కమిటీ వారి ఆహ్వానానికి శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ, ఎంబీసీ ఛైర్మెన్ జెరిపేటి జైపాల్ తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. కార్పొరేటర్ మాట్లాడుతూ.. అమ్మవారి కృప ఎల్లప్పుడూ శేరిలింగంపల్లి ప్రజలపై ఉండాలని, ప్రతి ఇంట్లో ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం నిలకడగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. బోనాల వేడుకను, ఫలహారం బండి, తొట్టేల ఊరేగింపుల్లో అందరూ కులమతాలకు అతీతంగా జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్, ఎస్ఎల్ విడి సి ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, కమిటీ జెనరల్ సెక్రెటరీ దేవులపల్లి శ్రీనివాస్, పాశం రాజు, అధ్యక్షులు మేకల కృష్ణ, సోమయ్య యాదవ్, నీలి జ్ఞానేశ్వర్,ప్రణయ్ ముదిరాజ్, బుయ్య మల్లేష్ గౌడ్,సుభాష్ రాథోడ్,సూర్య రాథోడ్, పిల్లి అనిల్, రవి, శశి కిరణ్, బ్యాండ్ రాజు,బ్యాండ్ రమేష్,నవీన్ గౌడ్, నరేష్, గోపాల్ యాదవ్,నయీమ్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి మున్సిపాలిటీలోని డ్రైనేజీలో డ్రమ్ము, పెద్ద పెద్ద బండ రాళ్లు

- డ్రైనేజీ మ్యాన్ హోల్స్ శుభ్రం చేస్తుండగా గుర్తించిన మున్సిపల్ అధికారులు
- అతి కష్టం మీద డ్రమ్ము, బండరాళ్లు తొలగించిన మున్సిపల్ అధికారులు








**రాజేంద్రనగర్, ఆగస్టు 03 (ప్రజాజ్యోతి) :** డ్రైనేజీ మ్యాన్ మ్యాన్ హోల్ మున్సిపల్ సిబ్బంది శుభ్రం చేస్తుండగా అందులో డ్రమ్ము, పెద్ద బండరాళ్లు గుర్తించిన ఘటన నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవులలో చోటుచేసుకుంది. ఆదివారం నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో వర్షాకాలం నార్సింగి మున్సిపాలిటీ లోని ముంపు ప్రాంతాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మ్యాన్ హోల్స్ లో ఉన్న సిల్ట్ తొలగించే పనులకు మున్సిపల్ సిబ్బంది ప్రారంభించారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల బాలాజీ నగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లో సీల్ట్ తొలగిస్తుండగా అక్కడ మ్యాన్ హోల్ లో ఒక పెద్ద డ్రమ్ము, రెండు పెద్ద బండరాళ్లు కనిపించడంతో పారిశుద్ధ కార్మికులు ఆశ్చర్యానికి గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన మున్సిపల్ సిబ్బంది వాటిని జెసిబి సహాయంతో పెద్ద కష్టం మీద వాటిని తొలగించడం జరిగిందన్నారు. దీంతో బాలాజీ నగర్ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## మహా సంపర్క్ అభినయ కార్యక్రమములో రవికుమార్ యాదవ్





**శేరిలింగంపల్లి, ఆగస్టు 03 (ప్రజాజ్యోతి) :** మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మియాపూర్ డివిజన్, నడిగడ్డ తాండలో గడిచిన 11 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి చేసినటువంటి అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకువెళ్తూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా తాండలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ మియాపూర్ డివిజన్ నడిగడ్డ తాండ లో డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని ఉద్దేశించి రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం గడిచిన 11 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రానికి ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఇండ్ల నిర్మాణం, రైతులకు ఆర్థిక సహాయాల గురించి అంతేకాకుండా రహదారుల నిర్మాణం, విద్యుత్ సరఫరా మెరుగుదల,రైల్వే అభివృద్ధి, అటల్ పెన్షన్ యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా, ప్రధానమంత్రి కిసాన్ సమాన్ నిధి, బేటి బచావో బేటి పడావో, సుకన్య సమృద్ధి యోజన, ఆయుష్మాన్ భారత్ వంటి మౌలింగా సదుపాయాల గురించి ప్రజలందరూ అవగాహన చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలు, నాయకులను కోరుతున్నానని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత కావున రాష్ట్ర పార్టీ సూచన మేరకు ప్రతి ఒక్కరూ తమ తమ బూత్ లలో అమ్మ పేరుతో చెట్టు నాటి కేంద్ర ప్రభుత్వం దేశ ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు కరపత్రాల ద్వారా ఇంటింటికి తిరుగుతూ కేంద్ర పథకాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్రరావు, బుచ్చిరెడ్డి, నాగులు గౌడ్,మణి భూషణ్, లక్ష్మణ్, పట్టాభిరామ్, గణేష్, మనోహర్, చందు, రఘు, శివారెడ్డి ,శ్రీనివాస్, సురేష్, ప్రభాకర్ రెడ్డమ్మ సుగుణ మొదలగు వారు పాల్గొన్నారు.

## జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో మురుగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేయడం సరైనది కాదు

- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి నిరుపేదల గుండెల్లో గుబులు
- హైడ్రా, మూసి సుందరీకరణ, ఇప్పుడు ఎస్టిపి ప్లాంట్ పేరుతో ప్రజలకు బెదిరింపులు
- బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి
- గంధంగూడలో ఎస్టిపి ప్లాంట్ వద్దంటూ కాలనీవాసులు ధర్నా, ర్యాలీ
- హాజరైన బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి





**రాజేంద్రనగర్, ఆగస్టు 03 (ప్రజాజ్యోతి) :** జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో మురుగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేయడం సరైనది కాదని బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధం గూడలో ఒకటో వార్డు కేకే నగర్ 2, బృందావన్ కాలనీ, రంగారెడ్డి కాలనీ, విగ్నేశ్వర్ కాలనీ, దత్తాత్రేయ కాలనీ, దాదాపు పది కాలనీల ప్రజల ప్రజలు ఉన్న ప్రాంతంలో మురికి నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేస్తామంటూ అధికారులు చెప్పడంతో పెద్ద ఎత్తున కాలనీవాసులు ఎస్ టి పి ప్లాంట్ వ్యతిరేకంగా ధర్నా, ర్యాలీ నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మద్దతు పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్టిపి కేంద్రం ఏర్పాటు చేస్తే దుర్వాసన కాలుష్యం పరిసరాల పరిశుభ్రత దెబ్బతినే అవకాశం ఉంటుందని, మురుగునీటి శుద్ధి కేంద్రం నుంచి దుర్వాసన వ్యర్థపదార్థాలు పరిసర ప్రాంతాల వాతావరణాన్ని కలుషితం చేస్తాయని అన్నారు. ఎస్టిపి కేంద్రం ఏర్పాటు చేసే ముందు కాలనీల ప్రజల అభిప్రాయాలను తీసుకోవాలని, వారి అభిప్రాయాలు మేరకు ప్రజా ప్రతినిధులు నడుచుకోవాలని అన్నారు.గతంలో హైడ్రా పేరుతో ప్రజలని ఇబ్బందులు పాలు చేశారని అన్నారు. మూసి సుంద్రీకరణ పేరుతో ఎఫ్టిఎల్, బఫర్ జోన్, అంటూ ఇండ్లు కూల్చివేత కార్యక్రమం మొదలుపెట్టారని దీనిని గట్టిగా ఎదుర్కొన్నది కేవలం బిఆర్ఎస్ పార్టీ అని కార్తిక్ రెడ్డి అన్నారు.కాలనీవాసులకు అండగా నిలిచి హైడ్రాని ఎదుర్కోవడం జరిగిందని, అప్పుడు హైడ్రా పేరుతో ముసి పరివాహంలో ఉన్న ప్రజలకు ఇబ్బందులు గురిచేసి నానా ఇబ్బందులకు గురి చేశారని, మళ్ళీ ఇప్పుడు ఎస్టిపి పేరుతో మురుగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేయడానికి ప్రయత్నించడం కాలనీల ప్రజలకు ప్రశాంతత లేకుండా వారికి ఇబ్బందులకు గురి చేయడం హేయమైన చర్య అన్నారు. ఎస్టిపి నిర్మాణాన్ని జనావాసాల మధ్య ఏర్పాటు చేయడం తగదని దీనిని అడ్డుకుంటామని అన్నారు. ప్రజల అభిప్రానికి వ్యతిరేకంగా ఎస్టిపి ప్లాంట్ నిర్మాణం చేపడితే కాలనీలో ప్రజలకి బిఆర్ఎస్ పార్టీ అండదండగా ఉంటుందని, ఎస్టిపి ప్లాట్ నిర్మాణాన్ని ఆపే వరకు వారికి మద్దతుగా నిలుస్తామని కార్తీక్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రావుల కోళ్ల నాగరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ రాముడు యాదవ్, ఉపాధ్యక్షులు వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగాని రవికుమార్, సుధాకర్ గౌడ్, యూత్ ప్రెసిడెంట్ ఉదయ్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు శాంతి నాయక్, శాంతి కుమార్, చంద్రశేఖర్, పాండు, పెంటయ్య యాదవ్, ఇస్మాయిల్, ఇంతియాజ్, సయ్యద్ హాజీ, శాముల్, రాజ్ కుమార్, నరసింహ, కీర్తి కాంత్, జ్యోతి, మాధవి, రాధిక, దేవి, సుగుణ, మహేష్, యుగంధర్, జావేద్, రాజు,మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

## మాదాపూర్‌లో హాస్పిటల్ ల్యాబ్ ఫార్మసిని ప్రారంభించిన వి జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ఆగస్టు 03 (ప్రజాజ్యోతి) :** ఆసుపత్రులు సమాజ అభ్యున్నతిలో కీలకపాత్ర పోషిస్తూ, ప్రతి వర్గానికి నాణ్యమైన ఆరోగ్య సేవలు అందిస్తున్నాయని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఆదివారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ నందు నియోజకవర్గ నాయకులు స్థానిక ప్రజలతో కలిసి కొత్తగా ఏర్పాటు చేసిన మాదాపూర్ హాస్పిటల్స్ ల్యాబ్ & ఫార్మసీని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు కేవలం రోగాలను మాత్రమే నయం చేయకుండా, ప్రజాలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంలో,నివారణాత్మక సేవలు అందించడంలో కూడా ప్రధాన స్తంభాలుగా నిలుస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్ నాయక్, కృష్ణ, ప్రభు, జగన్, ప్రేమ్ యాదవ్, సురేష్, గోపాల్, సర్దార్, శ్యామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గండిపేట జలాశయంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**రాజేంద్రనగర్, ఆగస్టు 03 (ప్రజాజ్యోతి) :** నీటిలో తేలియాడుతూ ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని గండిపేట జలాశయంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా గండిపేట జలాశయంలో ఉద్యోగిగా పనిచేస్తున్న మునీర్ అలియాస్ ముజీబ్ మియా జలాశయంలోని నీటిమట్టం పరిశీలించేందుకు ఆదివారం వాటర్ పంప్ వద్దకు వెళ్ళగా అక్కడ ఒక గుర్తి తెలియని మూగ వ్యక్తి శవం నీటిలో తెలియాల్సిన కనిపించింది. వెంటనే నార్సింగి పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకొని నీటిలో నుండి మృతదేహాన్ని బయటకు తీసి పరిశీలించగా మృతుడి వయస్సు 40 నుండి 45 సంవత్సరాల మధ్యలో ఉంటుందని అన్నారు. మృతుడు చేపలు పట్టేందుకు వచ్చిన సమయంలో ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతి చెందినట్లు నార్సింగి పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతి చెందిన వ్యక్తి గురించి సమాచారం ఉంటే లేదా అతని గుర్తించగలిగితే నార్సింగి పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలన్నారు.

## అమ్మవారి దీవెనలు ఉంటే అన్ని సమకూరుతాయి

- గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి
- అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పిస్తూ నిర్వహించుకునే వేడుక బోనాల పండుగ



**శేరిలింగంపల్లి, ఆగస్టు 03 (ప్రజాజ్యోతి):** గోపన్‌పల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ చిత్తారమ్మ తల్లి దేవాలయం నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీ రవికుమార్ యాదవ్,ఎంబీసీ ఛైర్మెన్ జెరిపేటి జైపాల్,సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్.పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లి గ్రామంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ చిత్తారమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించిన శ్రావణ మాస బోనాల పూజ కార్యక్రమంలో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్,ఎంబీసీ ఛైర్మెన్ జెరిపేటి జైపాల్, సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు

నిర్వహించారు.ఆలయ అర్చకులు వారిని పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి శాలువాతో సత్కరించారు. ఆలయ అర్చకులు వారికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దాదాపు మూడు వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ బోనాల ఉత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరికి అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు.శ్రావణ మాసం లో బోనాల పండుగను తెలంగాణ ప్రజలు ఎంతో భక్తితో నిర్వహిస్తారని తెలిపారు.మన సంస్కృతి,సంప్రదాయాలకు బోనాల పండుగ ఒక ప్రతీక. అమ్మవారి దీవెనల కోసం బోనమెత్తే ప్రతి ఆడబిడ్డ హిందూ సంస్కృతికి నిజమైన వారసురాలు.అమ్మవారికి నైవేద్యం సమర్పించి చీడ పీడల నుంచి మమ్మల్ని కాపాడు తల్లి అంటూ భక్తులు గ్రామ దేవతను మొక్కుకుంటూ ఘనంగా నిర్వహించే వేడుక బోనాలు అని అన్నారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. శ్రీశ్రీ చిత్తారమ్మ తల్లి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. బోనాల పండుగలో పాల్గొన్న భక్తులకు అయిన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అమ్మవారి ఆశీస్సులతో డివిజన్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని సీనియర్ నాయకులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ అధ్యక్షులు, బీజేపీ పార్టీ నాయకులు దేవాలయ కమిటీ సభ్యులు ,భక్తులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# సూర్య దేవాలయం లో పల్లకి సేవ

జగిత్యాల, ఆగస్ట్ 03, ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణంలోని చింతకుంట సమీపంలో కొలువై ఉన్న శ్రీ సూర్య దనవంతరిఆలయంలో2025ఆగస్ట్ 3 ఆదివారం రోజున శ్రావణ మాసం, శుక్ల పక్షం, నవమి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయ



ములో ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు.ఆదివారం – సూర్య భగవానుని ప్రత్యేక దినంఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్లఆరోగ్యము,ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయనివిశ్వాసంఉంది.తదియపర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు యిట్టి కార్యక్రమములో ఫౌండర్ ,ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైసింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస, గౌరవ అధ్యక్షులు నాయిని విద్యాసాగర్ రావు, ధర్మకర్తలు భారతాల రాజసాగర్, పెద్ది శ్రీనివాస్ మరియు రమేష్, ఉమాపతి, రాజేష్,అర్చకులు నాగరాజు,తదితరభక్తులు, మాత లు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకై డ్రైవర్లకు శిక్షణ కార్యక్రమం

జగిత్యాల టౌన్,ఆగస్టు03,(ప్రజాజ్యోతి)

జగిత్యాల్ డిపోలో ప్రమాదాల నివారణకై డ్రైవర్లకు శిక్షణ,రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రమాదాలు జరగకుండా ఉండాలని కార్యక్రమన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో సెల్ఫోన్ మాట్లాడుతున



డ్రైవింగ్ చేయరాదు మద్యం తాగి బస్సును నడపకూడదు ట్రాఫిక్ రూల్స్ పాటించుతూ డ్యూటీకి వచ్చేటప్పుడు ఏకాగ్రతతో రావాలి అని వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రమాదాల నివారణకు డ్రైవర్లు అందరూ కృషి చేయాలని డ్రైవర్లకు పలు సూచనలు చేశారు డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ బద్రి నాయక్. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు రామారావు ప్రమీల, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ షేక్ రియాజ్ డిపో మేనేజర్ కల్పన, ఏఈఎం కవిత సేఫ్టీ వార్డెన్ ఎస్ జె రెడ్డి పాల్గొన్నారు.

# భూ తగాదాలతో వృద్ధుడి హత్య

మల్లాపూర్ ఆగస్టు 03,ప్రజాజ్యోతి:

భూ తగాదాలతో వృద్ధుడు హత్యకు గురైన ఘటన మండలంలోని వేంపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..వేంపల్లి



గ్రామానికి చెందిన సఖినపల్లి కాశీం(60) కి ఇద్దరు కుమారులు పెద్ద కొడుకు లక్ష్మి నర్సయ్య, చిన్న కొడుకు సాయిలు ఉన్నారు. కాగా గత కొంతకాలంగా నెలకొకరు బాగోగులు చూసుకుంటున్నారు. సఖినపెల్లి కాశీం శనివారం రాత్రి పెద్ద కొడుకు లక్ష్మి నర్సయ్య ఇంటివద్ద భోజనం చేసి తన పాత ఇంటికి వెళుతున్న క్రమంలో మార్గమధ్యంలో ఇద్దరు వ్యక్తులు దాడిచేసి దారుణంగా హత్యచేసారు. సంఘటన స్థలాన్ని మెట్ పల్లి సిఐ అనిల్ కుమార్, మల్లాపూర్ ఎస్ఐ రాజు పరిశీలించారు. భూ తగాదాల కారణంగానే తన తండ్రిని హత్య చేసారని మృతుడు కాశీం నివాసం వుంటున్న ఇంటి వద్ద గల నాలుగుంటల భూమి కి సంబంధించి గతంలో పలుమార్లు గొడవలు జరిగాయని పాత కక్షలతోనే ఆ భూమిని కొనుగోలు చేసిన నానం హనుమండ్లు, నానం రాకేష్ తన తండ్రి కాశీం ను హతమార్చారని పెద్దకొడుకు లక్ష్మి నర్సయ్య ఫిర్యాదు చెయ్యగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# భాషా పండితుల పదోన్నతులకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

ఆర్.యు.పి.పి.టి అధ్యక్షులు ఎండి అబ్దుల్లా

కరీంనగర్ టౌన్, ఆగస్టు 03 ,ప్రజాజ్యోతి:

భాషా పండితులకు పదోన్నతులకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని త్వరలోనే పదోన్నతులు కల్పిస్తుందని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎండి అబ్దుల్లా అన్నారు,ఆదివారం కరీంనగర్ లోని కేకే హైస్కూల్లో ఏర్పాటు చేసిన ఆ ర్. యు. పి. పి. టిలో నూతన సభ్యత నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎండి అబ్దుల్లా



హాజ ర య్యారు, ఈ సందర్భంగా ఆయన సంఘంలో సభ్యత్వం స్వీకరించిన నూతన ఉపాధ్యాయు లకు శుభాకాంక్షలు తెలిపారు,రాష్ట్రంలో ఎనిమిది వందల మంది భాషా పండితుల పోస్టులు ఉన్నతికరణకు ఫైలును ప్రభుత్వానికి పంపించుటకు కృషి చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి నాగుల బిక్షపతి, మధుసూదన్ రెడ్డి, గోపాల్, ఎండి జహంగీర్,స్వామి,సునీత, బాల్ రెడ్డి, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు

# శాశ్వత విజయ రహస్యం – ఆత్మను కాపాడుకున్నవాడే నిజమైన విజేత!

ప్రొఫెసర్ డాక్టర్ గంప విజయ్ కుమార్

జగిత్యాల, ఆగస్ట్ 03, ప్రజాజ్యోతి

భగవద్గీత మనిషి జీవితానికి శాశ్వత మార్గదర్శి. యుద్ధరంగంలో అర్జునుడు విసిగిపోయినపుడు శ్రీకృష్ణుడు చెప్పిన గీతాసారం నేటికీ మానవజీవన దిక్సూచి. భగవద్గీత 2.22లో ఇలా చెప్పబడింది: "వాసాంసి జీర్ణాని యథా విహాయ నవాని గృహ్ణాతి నరోపరాణి" — పాత బట్టలు వదిలి కొత్త బట్టలు ధరించుకున్నట్లు, ఆత్మ శరీరాన్ని విడిచి కొత్త శరీరాన్ని స్వీకరిస్తుంది. ఇది మనకు గొప్ప పాఠాన్ని చెబుతోంది — ధనం, కీర్తి, అధికారమంతా నశించేవే; కానీ ఆత్మ నిత్యమైనది. ప్రాపంచిక విజయాల కోసం ఆత్మను కోల్పోతే, ఆ విజయం శూన్యమే. గీతా మరో శ్లోకం 2.48 మనకు జీవన విధానాన్ని చెబుతుంది: "యోగస్థః కురు కర్మాణి సంగం త్యజ్య ధనంజయ, సిద్ధ్యసిద్ధ్యోః సమో భూత్వా సమత్వం యోగ ఉచ్యతే." — యోగచేతనతో, ఫలాసక్తిని విడిచిపెట్టి, విజయాపజయాల్లో సమత్వంతో కర్తవ్యాన్ని చేయి; అదే యోగం. ఈ గీతా సారమే మన జీవితం యొక్క హృదయరూపం: ఆత్మశుద్ధి, ఆత్మస్వేచ్ఛను కోల్పోకపోవడం జీవితానికి నిజమైన విజయము.ఈ తాత్వికత ఇతర మతాల బోధనల్లో కూడా ప్రతిధ్వనిస్తుంది. బుద్ధుడు హెచ్చరిస్తూ చెప్పారు: "తన స్వంత మనస్సుని జయించని వాడికి ప్రపంచ విజయం



శూన్యమే." జైన ధర్మం సత్యం, అహింస, తపస్సుతో ఆత్మ శుద్ధిని ప్రధానంగా చూసింది. సిక్కు గురుబాణీలు కూడా ధన, లోభం, అహంకారం మన ఆత్మను బానిసల్ని చేస్తాయని హెచ్చరిస్తాయి. క్రైస్తవ బైబిల్ లోనూ అదే ప్రశ్న: "ప్రపంచమంతా గెలిచినా, తన ఆత్మను కోల్పోయిన మనిషికి లాభమేమిటి?" (మత్తయి 16:26). ఈ ప్రశ్న మానవ చరిత్రంతా ప్రతిధ్వనిస్తూ వచ్చింది.భారతీయ రాజ్యాంగం ప్రతి పౌరునికి జీవన హక్కు (ఆర్టికల్ 21) ప్రసాదించింది. ఇది కేవలం శారీరక జీవనం మాత్రమే కాదు; మానసిక, ఆధ్యాత్మిక, వ్యక్తిత్వ పరిపుష్టికి సంబంధించినది. కానీ నేటి సమాజంలో డబ్బు, అధికారం, కీర్తి కోసం మనిషి తన ఆత్మను తాకట్టు పెడుతున్నాడు. అవినీతి నిరోధక చట్టాలు (భారతీయ శిక్షాస్మృతి పాత సెక్షన్లు 7, 8, 13; ప్రస్తుతం భారతీయ న్యాయసంహిత 2023లో సమ్మిళితమైనవి) మనకు హెచ్చరిక. లంచం తీసుకోవడం అంటే ఆత్మ విలువను కోల్పోవడం. మానవ విక్రయం నిరోధ చట్టం (2000) చెబుతున్నది — శారీరక, మానసిక బానిసత్వం అంటే ఆత్మపై అత్యాచారం. మానసిక ఆరోగ్య హక్కు చట్టం (2017) కూడా ప్రతి మనిషి ఆత్మ ప్రశాంతంగా జీవించేందుకు హక్కు కల్పిస్తుంది. ధనం, పదవి కోసం మతం మారటం కూడా ఆత్మ విక్రయమే.ఈ గ్లోబల్ విలేజ్ అయిన పోటీ ప్రపంచంలో విద్యా వ్యవస్థ వాణిజ్యీకరణకు లోనవుతోంది; మార్కులు, డిగ్రీలు మార్కెట్ వస్తువులుగా మారిపోతున్నాయి. తల్లిదండ్రులు, మంచి ఆశలు పెట్టుకొని కూడా ఫలితాల ఒత్తిడి ద్వారా తమ పిల్లలలో స్వీయ అహంకారం, తక్షణ ఫలితాలకు ఆరాటం, ఆత్మ సమతుల్యత కొరత పెరుగుతోంది. అంతే కాదు, నైతికంగా నిలబడ్డ ఉపాధ్యాయుడు తన బాధ్యతలు నిర్వర్తించాలనుకుంటున్నపుడు, విద్యార్థి యూనియన్లు, కొన్నిసార్లు తల్లిదండ్రులు, స్థానిక పోలీస్, ప్రెస్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ఇలాంటి నైతిక ఉపాధ్యాయుడిపై ప్రశ్నలు, ఒత్తిళ్లు, విచారణలు, అవగాహనా లోపాలు సృష్టిస్తుంటాయి. నిజంగా సరైనది చెప్పే వారికి అవమానం, వ్యతిరేక ప్రచారం ఏర్పడుతుంది. ఇలాంటి స్థితులలో ఉపాధ్యాయుడు గీతా చెప్పిన యోగస్థ భావనతో సమత్వాన్ని పాటిస్తూ, ఫలాన్ని కాకుండా ధర్మాన్ని దృష్టిలో పెట్టుకొని పని చేస్తేనే సమాజానికి, యువతకు సచ్చిత్తుని బోధన సరైనదిగా నిలవగలదు.ధర్మశాస్త్రం చెబుతున్నది సులభమే — "ధర్మో రక్షతి రక్షితః" (మనుస్మృతి 8.15) — ధర్మాన్ని కాపాడితే, అదే మన ఆత్మను కాపాడుతుంది. ప్రాపంచిక విజయాల కోసం ఆత్మను కోల్పోతే, చివరికి మిగిలేది శూన్యమే. ప్రపంచమంతా గెలిచినా, తన ఆత్మను కోల్పోయిన మనిషికి లాభమేమిటి? ప్రాపంచిక సంపద అంతా లబ్ధి కాదు; ఆత్మ స్వేచ్ఛ, ఆత్మశుద్ధి మించినది మరొకటి లేదు. ఇదే భారతీయ ధర్మం, గీతా సారం, ప్రపంచ తాత్వికత అందించే శాశ్వత సందేశం.

# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

– పలు సంఘాలకి ప్రొసీడింగ్ పత్రాల అందజేత

– రాష్ట్ర నాయకులు చిట్నేని రఘు

మల్లాపూర్ ఆగస్టు 03,ప్రజాజ్యోతి:

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర నేత చిట్నేని రఘు అన్నారు. మండలంలోని ముత్యంపేట, మల్లాపూర్,పాత ధామ్ రాజ్ పల్లి,వాల్గొండ, గ్రామాల్లో పలు సంఘ భవనాల నిర్మాణాలకు ఎంపీ ల్యాండ్స్ కింద మంజూరైన ప్రొసీడింగ్ పత్రాలను మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి సంఘాల సభ్యులకు ఆదివారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు



పనిచేసి అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరిబాబు, మండలాధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి,మండల ఇంచార్జీ వడ్డెపల్లి శ్రీనివాసన్, బీజేవైఎం మండలాధ్యక్షుడు పందిరి నాగరాజ్,జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి,నాయకులు లవంగ శివ, నర్సారెడ్డి,గజ్జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హోటల్స్ ,చికెన్ సెంటర్ల లపై మున్సిపల్ అధికారులు తనిఖీలు జరిమానాలు

- వ్యాపార యజమానులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి

- కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్

కోరుట్ల,ఆగస్ట్ 03 ప్రజాజ్యోతి ప్రతినిధి

పట్టణంలోని రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, చికెన్ సెంటర్లు లో తనిఖీలు నిల్వ ఉంచిన పదార్థాలు మరియు నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై మున్సిపాల్ అధికారులు తనిఖీ చేపట్టారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్న రెస్టారెంట్లు చికెన్ సెంటర్లు మరియు టిఫిన్ సెంటర్లు లకి అకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ మరియు నిలువ ఉంచిన పదార్థాలు ను స్వాధీనం పరుచుకొని సుమారుగా 13500/– రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచులు వాడాలని తెలిపారు.దీనిని ఉదేశించి మున్సిపల్ కమీషనర్ రవీందర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలి లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుంది మరియు ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలి అని ఆయన తెలపడం జరిగింది. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే



మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు లేనిచో ఎస్.డబ్ల్యూ.ఎం–2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడును.ఈ తనిఖీలు సానిటరీ ఇన్స్పెక్టర్లు బాలే అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, వార్డ్ ఆఫీసర్లు మధు, రాహుల్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది , రమేష్,హేమంత్, మరియు జవాన్ రమేష్ మరియు రాజేష్ పాల్గొన్నారు.

# పరిహారం అడిగితే పోలీస్ స్టేషన్ కు పంపారు

- ఏడాది దాటిన హామీ నెరవేర్చని ఎమ్మెల్యే అంటూ రైతు ఆగ్రహం....

- మంత్రుల పర్యటనతో ముందస్తు భూ బాధితుల అరెస్టు..

- ఇదెక్కడి న్యాయం అంటూ ప్రభుత్వంపై ఆగ్రహం..

రామడుగు,ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)

భూ పరిహారం అడిగితే పోలీస్ స్టేషన్కు పంపారని రైతు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశాడు.వివరాల్లోకి వెళితే.... రామడుగు మండలం కేంద్రంలో మోతే వాగు పై నిర్మించిన వంతెనకు స్థానిక రైతులైన కడారి బీరయ్య, మొగిలి కనకయ్య లు తమ భూములను కోల్పోయారు. పరిహారం 15 రోజులలో ఇస్తానని స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భూ నిర్వాసితులకు హామీ ఇచ్చిన నేటికి నయా పైసా ఇయ్యలేదని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం మంత్రుల పర్యటన ఉన్నందున తమ పరిహారం మీరైనా ఇప్పించండి అని అడిగేందుకు వెళుతున్న రైతులను అడ్డుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు.ఈ స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేసి 15 రోజులలో నష్టపరిహారం ఇస్తామని హామీ ఇచ్చి నేటికి నయా పైసా ఇవ్వకుండా మమ్ములను అరిగోస పెడుతున్నారని భావోద్వేగానికి గురయ్యారు. ప్రభుత్వ నుండి నిధులు మంజూరు చేశామని పత్రికల్లో వార్తలు




రాయించుకున్నారే తప్ప నేటికీ డబ్బులు ఇవ్వకుండా జిల్లా కలెక్టర్కు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం ఏమీ లేకుండా పోయిందని కన్నీటి పర్యంతం అయ్యారు.ఇప్పటికైనా స్పందించి మా నష్టపరిహారం ఇవ్వాలని లేనియెడల ఆత్మహత్య శరణ్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న కాంగ్రెస్

చొప్పదండి, ఆగస్టు3(ప్రజా జ్యోతి):

ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అపహాస్యం చేస్తున్నదని బిఆర్ఎస్ యువజన విభాగం చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జ్ బందారపు అజయ్ కుమార్ అన్నారు. రైతులు వర్షాలు లేక సాగునీటికి ఇబ్బంది పడుతున్నారని, నీళ్లు విడుదల చేయమని అడిగితే అరెస్టు చేయడం బాధాకరమని



అన్నారు. ముందస్తు అరెస్టులతో గొంతు నొక్కుతున్నారని చెప్పారు. ఆదివారం అరెస్టు అయ్యి విడుదల అయిన వారిలో బి ఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గంగారెడ్డి, మహేష్, వెంకటరమణారెడ్డి, చంటిబాబు, మధు తదితరులు పాల్గొన్నారు.

# బావిలోకి దూకి వృద్ధురాలి ఆత్మహత్య

చొప్పదండి, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):

చొప్పదండి మండలం చిట్యాలపల్లికి చెందిన రాపల్లి అనసూయ (65) శనివారం రాత్రి వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. గత నాలుగు సంవత్సరాల నుండి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న దని, మనస్థాపంతో జీవితపైవిరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడ్డట్లు వివరించారు. మృతురాలి కొడుకు అనిల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగే బిజెపి సభను జయప్రదం చేయండి

జిల్లా ఉపాధ్యక్షురాలు కాసగోని నిర్మల దేవి

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 3

ఈనెల 5 మంగళవారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రానికి నూతనంగా బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన ఎన్ రామచంద్ర రావు వస్తున్నట్లు ఆమె తెలిపారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో బిజెపి మండల కన్వీనర్ ముల్కోజు వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో ఆదివారం రోజున




ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో గల బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు సల్ల చంద్రమౌళి ఎండి రఫీక్ రాగుల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరి సంపత్ కుమార్ జన్మదిన వేడుకలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 3

కాల్వ శ్రీరాంపూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు చిలువేరి సంపత్ కుమార్ జన్మదిన వేడుకలను బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు వసతిగృహంలోని విద్యార్థులకు స్వామి వివేకానంద జీవిత చరిత్ర పుస్తకాలను పంపిణీ చేశారుఆసుపత్రిలోని రోగుల కు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఉప్పుల కుమార్ తోట శ్రీధర్ గరిడె కిషన్ పూరెల్ల దిలీప్ దాసరి కృష్ణ కొత్తగట్టు నాగరాజు కారుపాకల శంకర్ సంపంగి తిరుపతి మంద రాకేష్ గరిగంటి రాంబాబు బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# వెల్లి విరిసిన స్నేహా సుమం

## త్రివేణి పాఠశాలలో స్నేహితుల దినోత్సవం

## విద్యార్థిని విద్యార్థులు ఒకరికొకరు శుభాకాంక్షలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో స్నేహితుల దినోత్సవానికి సంబంధించిన వేడుకలు జరిగాయి ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఫ్రెండ్షిప్ బ్యాండ్ ధరించారు.



ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి స్నేహం జీవితానికి ఒక మంచి తోడని స్నేహమే జీవితం గా ఉండే స్నేహితులు ఒకరికొకరు ఎప్పుడు తోడై ఉంటారని ఆయన అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ స్నేహం అందులోను మంచి స్నేహం మనిషికి మంచి తోడని అందువలన మనిషి ఎప్పుడు సుఖాన్ని సుఖాన్ని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బల్లెం చిరంజీవిని పరామర్శించిన డాక్టర్ మట్టా.

సత్తుపల్లి ఆగస్టు03(ప్రజా జ్యోతి).

పట్టణానికి చెందిన సీనియర్ రిపోర్టర్ బల్లెం చిరంజీవి ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నారు. ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్



సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వారి స్వగృహానికి వెళ్లి ఆయనను పరామ ర్శించారు. ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది, విధిగా మందులు వాడాలని, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు అవసరమని,పలు సూచనలు,సలహాలు అందించారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు,కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి,సుఖబోగి రాము తదితరులు ఉన్నారు.

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న డాక్టర్ మట్టా.

సత్తుపల్లి ఆగస్టు03(ప్రజా జ్యోతి).

పట్టణ శివారులోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ నందు ముప్వా శ్రీనివాస చౌదరి, మధుర వాణిల మనవడు నిహాల్ పంచకట్టు వేడుకలు ఆదివారం



ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై చిన్నారిని ఆశీర్వదించినారు. అదేవిధంగా పట్టణంలోని ద్వారకాపురి కాలనీకి చెందిన కోటా రఘు, నారాయణ రంగమ్మ దంపతుల కుమారుడు మనోజ్ కుమార్,లక్ష్మీల పంచల వేడుకలు ఏర్పాటు చేయగా,ఆ కార్యక్రమానికి హాజరై చిన్నారులను దీవించి అభినందించారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు పట్టణ అధ్యక్షుడు చెన్నారావు,కమల్ పాషా, చల్లగుండ్ల నరసింహారావు, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, గఫార్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన టి జి ఐ డి సి చైర్మన్ మువ్వ

కల్లూరు ఆగస్టు 0 3 ప్రజా జ్యోతి

కల్లూరు పట్టణంలో పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, మువ్వ విజయ్ బాబు అనుచరుడు కాటేపల్లి కిరణ్ ఆధ్వర్యంలో అద్దేపల్లి శ్రీనివాసరావు, పద్మ ల కుమారుడు వివాహం ఇటీవల జరిగింది. వారి స్వగృహానికి వెళ్లి నూతన వధూవరులకు పట్టు వస్త్రాలను బహుకరించి ఆశీర్వదించారు. తర్వాత అనారోగ్యంతో బాధపడుతున్న బాలసాని వెంకటేశ్వరరావు ని పరామర్శించి. ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఏకలవ్య కాలనీ చెందిన సాయి, గంగ ల కుమారుడు ఇటీవల మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించి.నివాళులు అర్పించి ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఫ్యాన్సీ షాపును ప్రారంభించిన డాక్టర్ మట్టా.

సత్తుపల్లి ఆగస్టు03(ప్రజా జ్యోతి).

మండల పరిధిలోని గంగారం గ్రామంలో నిఖిత ఫ్యాన్సీ, బుక్,ఇంటర్నెట్ సెంటర్ ను ఏర్పాటు చేసుకున్నారు. ఆదివారం ఆ షాపును కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలపైనే ఆధారపడకుండా, వ్యక్తిగతంగా తన కాళ్ళ మీద తాను నిలబడే విధంగా ప్రయత్నాలు చేసుకోవడం ఎంతో అభినందనీయమని అన్నారు. మానవులకు ఉన్న తెలివితేటలను ఉపయోగించుకొని, జీవితాలను సరిదిద్దుకోవచ్చని తెలియజేశారు. అనంతరం షాప్ యజమానుకు అభినందనలు తెలియజేశారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ దాసరి



వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు,కమల్ పాషా ,కోలగట్ల చెన్నారావు, కావేటి అప్పారావు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

# యువతపై సోషల్ మీడియా ప్రభావం.

## సత్సంగం ఆధ్యాత్మిక జీవనానికి ఆక్సిజన్...స్వామి తత్పదానంద మహారాజ్.

సత్తుపల్లి ఆగస్టు03(ప్రజా జ్యోతి).

యువత పెడదోవ పట్టకుండా వారిని సక్రమ మార్గంలో నడపటానికి స్వామి వివేకానంద బోధనలు ఎంతగానో



దోహదపడతాయని, హైదరాబాద్ రామకృష్ణ మఠం స్వామీజీ తప్పదానంద మహారాజ్ పేర్కొన్నారు. ఆదివారం సత్తుపల్లి శివారులో లో గల హ్యూమన్ ఎక్సలెన్స్ భవనం( వివేకానంద (ప్రాంగణం) లో జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. మంచి ఆలోచనలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. తాగి తందనాలు ఆడటానికి బదులు, సమయాన్ని సత్కర్మలకు ఉపయోగించాలని సూచించారు. తనను తాను తెలుసుకొని నలుగురికి ఉపయోగపడడానికి ఆధ్యాత్మిక చింతన, దైవభక్తి అవసరమన్నారు. సత్సంగం ఆధ్యాత్మిక జీవనానికి ఆక్సిజన్ లాంటిది అన్నారు. సత్సంగం ద్వారా ఆత్మను ఉత్తేజ పరచడం, ఆనందం ,సంతృప్తి ,ప్రశాంతత లభిస్తుందన్నారు. ప్రస్తుత సమాజంలో మనిషికి శీల సంపద ఎంతో అవసరం అన్నారు. సత్సంగం ఆత్మను ఉత్తేజపరుస్తుంది. మనలోని ఒంటరితనాన్ని పోగొడుతుంది. ప్రశాంతతను కలిగిస్తుంది అని వివరించారు. అన్ని మతాల సారాంశం ఆధ్యాత్మిక జీవనం, తోటి వారికి సహాయం చేయడమే అన్నారు. ఈ కార్యక్రమానికి ముందు భగవంతున మనన ,స్మరణ, ధ్యానము, భజన కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ భావ ప్రచార పరిషత్ తెలంగాణ మాజీ కన్వీనర్ సూర్య ప్రకాష్, యూవ ప్రచార పరిషత్ ఉపకన్వీనర్ పవన్ , ఖమ్మం జిల్లా కన్వీనర్ కె ఎస్ పి రాయ్ , పాల్గొన్నారు. రామకృష్ణ సేవా సమితి సత్తుపల్లి నిర్వాహకులు చీకటి శ్రీనివాసరావు, చల్లగుల్ల శ్రీనివాస్, చల్లగుండ్ల అప్పారావు, గట్టే వాసు, ఆధ్యాత్మిక సంస్థలు, విద్యాసంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లోకి ఇరవై కుటుంబాలు చేరిక

చర్ల , ఆగష్టు 03:(ప్రజా జ్యోతి ):

చర్ల మండలంలో ఆదివారం పెద్ద మిడిసిరిలేరు గ్రామపంచాయతీ లో చర్ల మండల కో ఆప్షన్ నెంబర్ సిపిఐ నాయకులు
ఎస్ కే సాదిక్ ఆధ్వర్యంలోసిపిఐ సీనియర్ నాయకులు శ్యామల రామారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రావులపల్లి రాంప్రసాద్ నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ సమక్షంలో 20 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు .
ఈ సందర్భగా వారు మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాయని మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం రావాలని ఆకాంక్షించారు
పార్టీలో చేరిన వారిలో కారం కోటేశ్వరరావు, షేక్ వహిద్,



బాబ్జి, జీడికుంట్ల బులెబ్బాయ్, వర్స రాము, షేక్ అమున్, బీరబోయిన కృష్ణవేణి, నిమల్ల రమణమ్మ, బట్ట విరమ్మ, వర్స మానస,వర్సా లక్ష్మి, సోయం నర్సమ్మ, మగ్రం కుమారి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమం లో భద్రాచలం మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్. చర్ల మండల సీనియర్ నాయకులు తెల్లం లక్ష్మి నారాయణ. మాజీ సర్పంచ్ నూపా కన్నరవు, మాజీ ఎంపీటీసీ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు
.

# విజయ విఘ్నేశ్వరునికి వెండి బహూకరణ

అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 3,ప్రజా జ్యోతి:



అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల ప్రసిద్ధి క్షేత్రమైన శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో ఉన్న విజయ విఘ్నేశ్వర స్వామివారికి ఆదివారం ఖమ్మం పట్టణానికి చెందిన భరద్వాజస గోత్ర వాస్తవ్యులు కుమార్ రాజు%-%కమలాదేవి కుటుంబ సభ్యులు, కొమర్రాజు లక్ష్మీనరసింహ ప్రవీణ్ చైతన్య దంపతులు, సర్వేశ్ కుటుంబ సభ్యులు, కుమార్ రాజు రామచంద్ర, నవీన్, ప్రియాంక, ఈషా, నిఖిల్ కలిసి భక్తిశ్రద్ధలతో వెండి అభరణాలను సమర్పించారు.
విజయ విఘ్నేశ్వరునికి 2.306 గ్రాముల వెండితో తయారు చేసిన తొడుగులు, సూర్యకిరీటం, శంఖు%-%చక్ర హస్తాలు, అభయ హస్తం, లడ్డూ చేయి, తొండం, బొజ్జ, నామాలు, కళ్ల వంటివి ఆలయానికి తీసుకొని వచ్చి సమర్పించారు.
అదేకాక, ఆలయంలోని శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు మకరతోరణములు కూడా సమర్పించారు.
ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు, గ్రామ పెద్దలు పర్సా వెంకట్, ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.
వెండి బహూకరించినవారిని శాలువాలతో సత్కరించారు.
ఆలయ మేనేజర్ పి.వి. రమణ ఆలయ మర్యాదలతో తీర్థ ప్రసాదాలు అందజేస్తూ, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# 13.130 కేజీ ల ఎండు గంజాయి, ఒక స్కోడా కారు, ఒక హెూండా యాక్టివా స్కూటీ పట్టివేత



భద్రాచలం టౌన్, ఆగష్టు 3(ప్రజాజ్యోతి)

తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి.జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్ , కే.తిరుపతి ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్ ఐ. సిహెచ్.శ్రీ హరి రావు,సిబ్బంది కలిసి భద్రాచలం పట్టణం లోని కూనవరం రోడ్డు లో తనిఖీలు నిర్వహిస్తుండగా భద్రాచలం ఇసుక రీచ్ సమీపం లో అనుమానాస్పదంగా కనిపించిన ఒక స్కోడ కారు,హెూండా యాక్టివ్ స్కూటీ లను ఆపి తనిఖీ చేయగా ఒడిశా రాష్టం లోని మల్కాన్ గిరి నుండి హైదరాబాద్ ఔరంగాబాద్ (మహారాష్ట్ర) లకు తరలిరిస్తున్న సయ్యద్ యూనిస్ మాలిక్ బోధ పవన్ ల వద్ద 13.130 కేజీ ల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం ఇట్టి గంజాయిని, ముద్దాయిల ను భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ లో అప్పగించారు. తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ కరీం, కానిస్టేబుల్స్ సుధీర్,వెంకట్,హరీష్, వీరబాబు , ఉపేందర్ పాల్గొన్నారు.

# కనీస వేతనాన్ని అమలు చేయాలి ఏ ఐ టీ యూ సీ.

కల్లూరు ఆగస్టు 03 (ప్రజా జ్యోతి)

అసంఘటిత రంగంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం 18000 చెల్లించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్లూరు లోని ఆదివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ అసంఘటిత రంగంలో



కార్మికులకు విభాగాలను బట్టి వేరు వేరుగా జీతాలు చెల్లించడం సబబు కాదని అన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం కనీస వేతనం 18000 వేయాల్సి ఉండగా అది చెల్లించడం లేదని అన్నారు. చట్టాలను పటిష్టంగా అమలు చేయాల్సిన ప్రభుత్వమే నిర్లక్ష్యం చేస్తూ హక్కులను కాలరాస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో కార్మికులకు అవగాహన కల్పించి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ, ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు వేము రాంబాబు, సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు, ఏఐటీయూసీ నాయకులు వజెర్మియా ఊడల కృష్ణ, ప్రకాష్, చింత పల్లి శ్రీను, జగదీష్, చార్లెస్, లతో పాటు సునీత, నాగమణి, కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా గుప్పు పల్లెకు ముప్పు

- మండలంలో మూడు పువ్వుల ఆరు కాయలుగా సార దందా
- అధికారానికి పరిమితులైన అధికారులు

అశ్వాపురం,
ఆగస్టు 3,ప్రజాజ్యోతిదినపత్రిక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం జగ్గారం గ్రామం లో విచ్చలవిడిగా సారా తయారవుతుందని సమాచారం మళ్లీ సారాయి వైపు పల్లె ప్రజల అడుగు వెళ్తే చాలా నష్టపోయేపరిస్థితి ఉందని వాపోతున్న గ్రామ ప్రజలు గత కొన్నిసంవత్సరాలుగా సారాయి లేకుండా ఉండడంవల్ల చాలా కుటుంబాలు బాగుపడ్డాయి. ఇప్పుడు మళ్లీ ఆ సారాయి మహమ్మారి పల్లెలకు పట్టణాలకు వ్యాపిస్తుంది.. దీనివలన మళ్లీ ఎన్ని కుటుంబాలు నాశనం అవుతాయని కొంతమంది మండల ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారని సమాచారం. గతంలో రాష్ట్ర ప్రభుత్వం సారాయి లేకుండా జాగ్రత్తలు తీసుకుంది మళ్లీ ఇప్పుడు ఆ సారాయి మళ్లీ వెలుగులోకి వస్తుంది. గతంలో ప్రభుత్వం అక్రమంగా సారాయి తయారు చేస్తే వాళ్ళ పై పిడి యాక్టు కింద కేసులు నమోదు చేయాలని తెలియజేశారు.మళ్ళీ ఇప్పుడు గుడుంబా వెలుగులోకి వస్తుంది. దీనిపై ఇప్పటికైనా అధికారులు స్పందించి సారాయి వ్యాప్తి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను కోరుకుంటున్న మండల ప్రజలు,

# ఇల్లందులో పర్యటించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

ఇల్లందు, ఆగస్ట్ 3, ప్రజాజ్యోతి:

సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్మెంట్), చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బాదావత్ వెంకన్న ఆదివారం ఇల్లందు ఏరియాలో పర్యటించారు. ఏరియా లోని నూతన జెకె కోల్





మైన్ ప్రాజెక్ట్ కు సంబంధించిన స్థలాలను పరిశీలించి, అక్కడ జరుగుతున్న పనులను జియం వీసం. కృష్ణయ్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తరువాత సిహెచ్పిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లక్ష్యాలను అధిగమించాలని, బొగ్గు రవాణాకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. బొగ్గు నాణ్యత, సామర్థ్యం పెంచే బొగ్గు ఉత్పతి ఐయే లాగా చూడాలన్నారు. ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలు, రక్షణతో కూడిన ఉత్పత్తి, రవాణా చేయాలని తెలిపారు. నూతన జెకె కోల్ మైన్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుకు సంబంధించిన స్థలాలను పరిశీలించి రివ్యూ చేశారు. నూతన ఓసికి సంబంధించిన పనులను త్వరగా పూర్తి చేసి బొగ్గు రవాణా జరిగేలా కోరారు. అనంతరం జియం కార్యాలయములో బాదావత్ వెంకన్నను జియం, ఇతర అధికారులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెకె కోల్ మైన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎ.కృష్ణ మోహన్ రావు, ఏజియం (ఐఈడి) గిరిధర్ రావు, ఏరియా సేఫ్టీ అధికారి జాకీర్ హుస్సేన్, డీజియం (పర్సనల్) అజ్మీరా తుకారాం, డీజియం (సివిల్) రవికుమార్, డీజియం (ఫైనాన్స్) మధు బాబు, అధికారులు వి.రామ మూర్తి, యస్. దిలీప్ కుమార్, కె. రామదాస్, ఆర్. సుధాకర్, అంజి రెడ్డి, వీరు నాయక్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై సీఎం వ్యాఖ్యలు తీవ్ర ఆక్షేపణీయం

## వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్

హైదరాబాద్, ఆగస్టు 03: జర్నలిస్టుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర ఆక్షేపణీయం,అభ్యంతరకరమైనవని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) పేర్కొంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉండి పాత్రికేయుల పట్ల ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ లు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టులను పదే పదే తిట్టడం, అవమాన పర్చటం ఆయన హోదాకు తగనిదని,అసహ నంతో అహంకారపూరిత మాటలతో జర్నలిస్టులను బెదిరించడం భావ్యం కాదని అన్నారు. అ ఆ లు రాని వాడు పాత్రికేయుడు ఎలా అవుతారని, అలాంటి జర్నలిస్టులు సీఎం ప్రెస్ మీట్లకు ఎలా వెళతారని, జర్నలిస్టులను లాగి చెంప మీద కొట్టడానికి వాళ్ళేమైనా సీఎం గుమస్తాలా?అని వారు ప్రశ్నించారు. సోషల్ మీడియా, యూటూబ్ చానళ్ళ వల్ల ఇవాళ జర్నలిస్టుల సంఖ్య పెరిగిందని, ప్రజలు, పాత్రికేయులు ప్రభుత్వాలను ప్రశ్నించే పరిస్థితులు పెరిగాయని, అంత మాత్రాన అధికారంలో ఉన్న పాలకులు అసహనంతో ఊగిపోతే ఎలా అని అన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి ఒకరిద్దరు జర్నలి స్టులను దృష్టిలో పెట్టుకుని పదేపదే మొత్తం జర్నలిస్టులను ఉద్దేశించి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని వారన్నారు. జర్నలిస్టుల పట్ల ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన ఏడాది న్నరలో జర్నలిస్టుల సంక్షేమం కోసం ఒక్క పథకం తీసుకురాకపోగా, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని అన్నారు. తరుచూ మీడియా మీద విమర్శలు చేయడం, జర్నలిస్టులను తిట్టడం మాత్రం పెద్ద ఎత్తున చేస్తున్నారని అన్నారు.ముఖ్యమంత్రి స్థాయి సమావేశా లకు మీడియా పాసులు ఉన్న జర్నలిస్టులే వెలుతుంటారు.



ఇప్పటికే ముఖ్యమంత్రి బహిరంగ సభలకు సైతం అక్రెడిటేషన్ కార్డు ఉన్నప్పటికీ, రక రకాల కారణాలతో కొందరికే అనుమతి ఇస్తున్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో మీడియా పట్ల తనకున్న అభ్యంతరాలను 'చట్టం' రూపంలో చేయాలే కానీ అనవసరంగా జర్నలిస్టులను తిడుతూ సమాజంలో చులకన చేయడం సరైంది కాదని కోరారు. నిజంగా సీనియర్ జర్నలిస్టుల పట్ల ముఖ్యమంత్రి కి గౌరవం ఉంటే, పక్క రాష్ట్రం కర్ణాటక లో కాంగ్రెస్ ప్రభుత్వం సీనియర్ జర్నలిస్టులకు అమలు చేస్తున్న పెన్షన్ విధానాన్ని తెలంగాణ లో అమలు చేయాలని, అదేవిధంగా జర్నలిస్టులకు ఇల్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.సమాచార శాఖ ఎంప్యానెల్ మెంట్ కూడా ఒక క్యాలెండర్ ప్రకారం కాకుండా, తమకు నచ్చిన వారికి చేస్తున్నారని, చిన్న పత్రిక లకు ప్రభుత్వం జారీ చేసిన ప్రకటనల బిల్లులు పెండింగ్ లో ఉన్నా పట్టించుకునే నాధుడే లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

# బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటే సహించం

## కేంద్ర మంత్రులు అర్థం లేని మాటలు
## బీసీ రిజర్వేషన్ల విషయంలో బిజెపి నాయకుల మాటల్లో స్పష్టత లేదు
## బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

నల్లగొండ ఆగస్టు 3(ప్రజా జ్యోతి ) బిజీ రిజర్వేషన్లను అడ్డుకుంటే సహించమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఆదివారం పట్టణంలోని రత్న ఫంక్షన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.బీసీ రిజర్వేషన్ల విషయంలో రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,బిజెపి నాయకులు ఇష్టం వచ్చినట్లుగా



మాట్లాడుతున్నారని విమర్శించారు. బీసీ జాబితాలో ముస్లింలను కలిపినారు అని వంకతో కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లను అడ్డుకోవడా నికి కుట్ర చేస్తుందన్నారు. రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు తమ వైఖరి మార్చుకోకపోతే వారి పర్యటనలను ఆడుకుంటామన్నారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని ఆగస్టు రెండో వారంలో సడక్ బంద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. రిజర్వేషన్ల విషయంలో చర్చించడానికి బిజెపి నాయకులు రావాలని సవాల్ విసిరారు.హైద రాబాద్లోని ఎల్బీ స్టేడియంలోకి వచ్చిన కూడా ఏమీ లేదని, సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నైనా చర్చించుకుందాం అని సవాల్ విసిరారు. అవసరమైతే హైదరాబాద్ లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన చర్చ పెడదామన్నారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిజీ కూడా బీసీ రిజర్వేషన్ల గురించి మాట్లాడకపో వడం విడ్డూరంగా ఉందని అన్నారు. రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓ సి ఐ కూడా బీసీ రిజర్వేషన్లకు మద్దతు తెలిపారని హర్షం వ్యక్తం చేశారు.రాహుల్ గాంధీ కూడా బీసీ రిజర్వేషన్లకు మద్దతు తెలపడం హర్షనేమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కాసోజు విశ్వనాథం,నేలపట్ల సత్యనా రాయణ, నాయకులు చొల్లేటి రమేష్, గోపాలకృష్ణ, ఆదినారాయణ,కేసబోయిన శంకర్ ముదిరాజ్, నల్ల మధు యాదవ్, లాలయ్య, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పాతికేళ్ల జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు...!

**- రియాన్ కాలేజీలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం**

మిర్యాలగూడ, ఆగస్టు 03,(ప్రజాజ్యోతి) : స్నేహితుల దినోత్సవ శుభ సందర్భాన పాతికేళ్ల నాటి విద్యార్థులు చేసిన అల్లరి, చూపిన ఆప్యాయత అనురాగాలతో పాటు నాటి తీపి జ్ఞాపకాలను నేడు గుర్తు చేయడం, పాతికేళ్ల తర్వాత స్నేహితులు ఒకటి కావటం ఆనందంగా ఉందని విద్యోదయ పాఠశాల వ్యవస్థాపకులు పుప్పాల సత్యం అన్నారు. ఆదివారం 1999 – 2000 బ్యాచ్ కి సంబంధించిన విద్యార్థులు కేశవ్ నగర్ లోని రియాన్ బీఈడీ కాలేజీలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. 25 సంవత్సరాల క్రితం పదో తరగతి చదువుకున్న ప్రతి విద్యార్థి తనకు జ్ఞాపకం ఉన్నారని ఆనాటి విద్యార్థులు నేడు ఎంతో ప్రయోజకులుగా మారి తన ముందు నిలబడడం ఎంతో



ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులుగా, వ్యాపారవేత్త లుగా, విదేశాల్లో స్థిరపడిన వారుగా అన్ని రంగాల్లో నాటి విద్యార్థులు నేడు ఎదగడం శుభ పరిణామం అన్నారు. ఇప్పటికీ ప్రతి ఒక్కరూ అన్యోన్యంగా ప్రేమ ఆప్యాయతలతో ఒకరినొకరు పలకరించుకో వడం భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలబడడం సంతోషదాయకమ న్నారు. టెక్నాలజీ మారిన మన సంస్కృతి సాంప్రదాయాలను మరవ రాదని మాతృభాషను సైతం విస్మరించకుండా తమ చిన్నారులను పెంచాలని కోరారు. ఎంత ఎత్తుకు ఎదిగిన వచ్చిన స్థానాన్ని మరవకుండా భవిష్యత్తును చక్కగా నిర్మించుకోవడంతోపాటు మీ యొక్క క్రమశిక్షణ, పట్టుదల, ప్రేమ ఆప్యాయతలను మీ వారసులకు సైతం అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. అనంతరం నాటి విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలతో తమ వయసును మరిచిపోయి ఆహ్లాదకరంగా గడిపారు. నాటి ఉపాధ్యాయులు జి శ్రీనివాసరావు. ఎం లక్ష్మీనరసింహారెడ్డి. పుప్పాల యాదగిరి, రాపోలు శ్రీనివాస్, ఎస్కే ముస్తఫా, వెంకట్ రెడ్డి , డి సత్యనారాయణ రెడ్డి , రాజేశ్వరరావు పున్నమ్మ, గీతాంజలి. అమృతమ్మ. నీరజ. ప్రమీల. కమలలను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు టి. శోభారాణి, జి.అర్చన, డి. మంగ్తా నాయక్,ఎన్ శ్రీనివాస్, నరసింహ, ఎస్కే నాగూర్ తదితరులున్నారు.

# ఆగస్టు 7న ఇండియా కూటమి కీలక భేటీ

మొదటిపేజీ తరువాయి..

కూటమి నేతలకు డిన్నర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా పలు ముఖ్య అంశాలపై విపక్ష నేతలు చర్చిస్తారని సమాచారం. బిహార్‌లో ప్రస్తుతం ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ, మహారాష్ట్ర ఓటరు జాబితాలపై ఆరోపణలు, ఆపరేషన్ సిందూర్, భారత్ - అమెరికా వాణిజ్య ఒప్పందం, భారత్‌పై ట్రంప్ విధించిన సుంకాలపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. తాను తప్పకుండా ఆగస్టు 7న జరిగే ఇండియా కూటమి సమావేశానికి హాజరవుతానని నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ నేత ఫరూఖ్ అబ్దుల్లా శనివారం రోజే వెల్లడించారు. త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ-జేడీయూ కూటమిని గెలిపించేందుకే బిహార్‌లో ఓటరు జాబితాల సవరణ ప్రక్రియను




చేపట్టారని ఆయన ఆరోపించారు. ఈ అంశాలను సమావేశంలో తాను ప్రస్తావిస్తానన్నారు. బిహార్‌లో ప్రస్తుతం అధికారంలో ఉన్న వాళ్లనే తిరిగి గెలిపించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు చేశారని ఫరూఖ్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. తనకు కూడా రాహుల్ గాంధీ నుంచి పిలుపు వచ్చిందని, ఆగస్టు 7న జరిగే సమావేశానికి హాజరవుతానని సీపీఐ నేత డీ రాజా చెప్పారు. సమావేశ ఎజెండా ఏమిటనేది ఇంకా తెలియదన్నారు. త్వరలోనే అన్ని విషయాలు తెలుస్తాయని పేర్కొన్నారు. బిహార్‌లో ఓటర్ల తొలగింపు, మహారాష్ట్రలో లక్షలాది ఓటర్ల చేరికతో ముడిపడిన ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘం నుంచి సమాధానాలు రావాల్సి ఉందని శివసేన (ఉద్ధవ్) నాయకురాలు ప్రియాంకా చతుర్వేది అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరిగే సమయంలో 45 లక్షల మంది ఓటర్లను ఎలా చేర్చారు? చివరి గంటలో ఓటరు జాబితాల నుంచి 70 లక్షల మంది ఓటర్లను ఎలా తొలగించారు? అనే ప్రశ్నలకు ఈసీ సమాధానం చెప్పాలని ఆమె కోరారు. ఈ అంశాలను ఆగస్టు 7న రాహుల్ గాంధీ నివాసంలో జరిగే భేటీలో ప్రస్తావిస్తామన్నారు. బిహార్‌లో ఓటరు జాబితాల నుంచి ఓటర్ల పేర్లను ఎందుకు తొలగిస్తున్నారు? బిహార్‌కు చెందిన వలస కూలీల ఓట్లకు ఎందుకు ఎసరు పెడుతున్నారు? అనే అంశాలపై క్లారిటీ రావాల్సి ఉందని ప్రియాంకా చతుర్వేది చెప్పారు. పహల్గాం ఉగ్రదాడి సహా ఏ అంశంపైనా జవాబుదారీగా పార్లమెంటుకు బదులిచ్చేందుకు కేంద్ర హోంశాఖ సిద్ధపడటం లేదన్నారు. భారత ప్రజల రక్తాన్ని పణంగా పెట్టి, కేవలం డబ్బుల కోసం పాకిస్థాన్‌తో టీమిండియా క్రికెట్ మ్యాచ్‌లకు మోదీ అనుమతించడం దారుణమని ఆమె పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ వల్ల చోటుచేసుకున్న రక్తపాతాన్ని మరువరాదన్నారు.

# ఎన్నికల కమిషన్ ఆహ్వానం

మొదటిపేజీ తరువాయి..

అధికారికంగా ఆహ్వానించింది. ఈ ప్రతినిధి బృందానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కె. తారకరామారావు నేతృత్వం వహించనున్నారు. కేటీఆర్‌తో పాటు పార్టీ కీలక నేతలు, మాజీ ఎంపీలు బీఆర్ఎస్ ప్రతినిధి బృందంలో ఉండనున్నారు. ఈ మేరకు భారత రాష్ట్ర సమితి పార్టీ కి,




ఈసీఐ కార్యదర్శి అశ్విని కుమార్ మొహాల్ ఒక అధికారిక లేఖలో కోరారు. ఈ ఆహ్వానాన్ని తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి ద్వారా బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌కు కూడా పంపారు. ఢిల్లీలో జరగనున్న ఈ కీలక సమావేశంలో ఎన్నికల సంస్కరణలు, ఇప్పటికే ఈసీఐకి సమర్పించిన వివిధ అభ్యర్థనలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి సంబంధిత అంశాలపై చర్చ జరిగే అవకాశముందని మీడియా వర్గాలు భావిస్తున్నాయి. తాజాగా పలు రాష్ట్రాల్లో జరుగుతున్న రాజకీయ పరిణామాల తరుణంలో కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న ఈ సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# ఏ పార్టీ నాయకులైన బీజేపీలో చేరొచ్చు



మొదటిపేజీ తరువాయి..

అయ్యే ప్రసక్తే లేదని.. మరికొన్ని రోజుల్లో పార్టీ స్వరూపమే మారిపోతుందని వ్యాఖ్యానించారు. హైడ్రాకు వ్యతిరేకంగా ఎక్కువ పోరాడింది బీజేపీయేనని.. హైడ్రాపై ఈటల తీసుకున్న స్టాండ్ బీజేపీదేనని చెప్పారు. కుల ఆధారాంగా బీజేపీలో నియామకాలు ఉండవన్నారు. తనలో ఫైర్ ఇప్పుడే స్టార్ట్ అయ్యిందని.. పైకి మాత్రమే కామ్‌గా కనిపిస్తానని అన్నారు. మరోవైపు తెలంగాణలో జెండా పాతేందుకు కాషాయ పార్టీ ఎప్పటినుంచే కసరత్తు చేస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే అధికారం కోసం తీవ్రంగా ప్రయత్నించినా కమలం పార్టీకి దాదాపు 8 శాసనసభ సీట్లు దక్కాయి. మరింత కష్టపడితే అధికారం దక్కించుకోవచ్చని కమలనాథులు లెక్కలు వేసుకుంటున్న సమయంలో జూబ్లీహిల్స్‌లో బైపోల్ బీజేపీకి మంచి అవకాశంగా మారింది. ఇక్కడ బైపోల్‌లో గెలిస్తే.. గ్రేటర్‌లో పాగా వెయ్యొచ్చని ఆలోచన చేస్తోంది. ఆ తర్వాత రాష్ట్రంలో అధికారం చేజిక్కించుకోవచ్చని హైకమాండ్ భావిస్తోంది. అయితే బైపోల్‌లో ఒంటరిగా వెళ్లకుండా కూటమిగా వెళ్లాలనే ఆలోచనలో బీజేపీ పెద్దలు ఉన్నట్టు తెలుస్తోంది. అందుకే టీడీపీ నేతలతో బీజేపీ నేతలు చర్చించినట్టు ప్రచారం సాగుతోంది. ఇప్పటికే రెండు పార్టీలకు చెందిన జాతీయ స్థాయి నాయకత్వం హస్తినలో ఒకసారి చర్చలు చేసినట్లు తెలుస్తోంది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ ఎస్‌ను దెబ్బకొట్టేందుకు ఇదే కరెక్ట్ టైమ్ అని బీజేపీ పెద్దలు భావిస్తున్నారట. గతంలో ఇక్కడ టీడీపీ విజయం సాధించడంతో ఇప్పటికి ఆ పార్టీకి కొంత ఓటు బ్యాంకు ఉందని గెలుపులో తమ్ముళ్ల ప్రభావం ఉంటుందని స్థానిక నేతలు భావిస్తున్నారు. సెటిలర్లు ఎక్కువ టీడీపీ వైపు మొగ్గు చూపుతారని ఆ పార్టీతో కలిసి వెళ్లితే విజయ తీరాలకు చేరుకోవచ్చని బీజేపీ సీనియర్లు అంచనా వేస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే గ్రేటర్ బీజేపీ నేతలు జూబ్లీహిల్స్‌లో ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే పనిలో ఉన్నారు. ఓవైపు మాధవీలత, మరోవైపు లంకల దీపక్ రెడ్డి జూబ్లీహిల్స్‌ను చుట్టేస్తున్నారు. ఒకవేళ పార్టీ హైకమాండ్ టికెట్ ఇస్తే..తమ అదృష్టాన్ని పరిక్షించుకోవాలని అనుకుంటున్నారు. అయితే ఒంటరిగా వెళితే ఆశాభంగం తప్పదన్న భావనలో రాష్ట్ర బీజేపీ నేతలు ఉన్నట్టు సమాచారం. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దాదాపు లక్షా 20 వేల మందికి పైగా ముస్లిం ఓటర్లు ఉండటం ఇందుకు కారణంగా చెబుతున్నారు. కానీ ఇక్కడ సెటిలర్ల మనసు గెలుచుకుంటే గెలవడం ఈజీ అనే అంచనాకు వచ్చినట్టు సమాచారం. అందుకే కూటమిగా పోటీ చేసే ఆలోచనలో బీజేపీ నేతలు ఉన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఏపీలో కూటమి పార్టీల పాలన సాగుతోంది. జూబ్లీహిల్స్ ఎన్నికల్లోనూ బీజేపీ, టీడీపీ, జనసేన కూటమిగా ప్రజల ముందుకు వెళ్లితే విజయం సాధించవచ్చని లెక్కలు వేసుకుంటున్నట్టు టాక్ వినిపిస్తోంది. 2014 ఎన్నికల్లో మాగంటి గోపినాథ్ అప్పట్లో బీజేపీ, టీడీపీ కూటమి తరుపున విజయం సాధించారు. ఆ తర్వాత ఆయన బీఆర్ఎస్ లో జాయిన్ కావడంతో ఇక్కడ టీడీపీ ఓటు బ్యాంక్ కాస్త తగ్గింది. అయినప్పటికీ గెలుపు ఓటముల్లో ప్రభావం చూపుతామని అంటున్నారు. కూటమికి చెందిన మూడు పార్టీల ఓటు బ్యాంక్ తో సులభంగా విజయం సాధించవచ్చని బీజేపీ నేతలు అంచనా వేస్తున్నారు. మరోవైపు జూబ్లీహిల్స్ గెలిస్తే త్వరలో జరిగే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మేయర్ పీఠం దక్కించుకోవచ్చని అంచనాలో రాష్ట్ర బీజేపీ పెద్దలు ఉన్నట్టు ప్రచారం సాగుతోంది. అటు ఢిల్లీ పెద్దలు కూడా బైపోల్‌లో సత్తా చాటితే రాబోయే ఎన్నికల్లో పార్టీ తన ప్రభావం చూపుతుందని అనుకుంటున్నారట. ఈసారి గత ఎన్నికల మాదిరిగా మూడో స్థానానికే పరిమితమైతే భవిష్యత్తులో తెలంగాణలో అధికారం చేపట్టడం కలగానే మిగులుతుందని భావిస్తున్నారట. అందుకే ఈసారీ ఎలాగైనా అధికారం కోసం గట్టిగా ప్రయత్నించాలని బీజేపీ పెద్దలు చెప్పినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలనపై తీవ్ర వ్యతిరేకత ఉ ఒదనేది టాక్. దాన్ని క్యాచ్ చేస్తే గెలుపు నల్లేరుమీద నడక అవుతుందని పార్టీ నేతలతో హైకమండ్ పెద్దలు చెప్పినట్టు తెలుస్తోంది. మరోవైపు గ్రేటర్‌లో ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. ఈసారి ఖచ్చితంగా మేయర్ పీఠం దక్కించుకోవాలని కమలనాథులు వ్యూహాలు రచిస్తున్నారు. గత ఎన్నికల్లో 43 సీట్ల గెలుచుకుని విపక్ష పార్టీలను ఖంగు తినిపించారు. ఇంకాస్తా కష్టపడితే సగానికిపై సీట్లు తమ ఖాతాలో వేసుకోవచ్చని భావిస్తున్నారు. అందుకోసం ఇప్పటికే కూటమిగా వెళితే భవిష్యత్తు ఎన్నికల్లో గ్రేటర్ పీఠం కాషాయ జెండా రెపరెపలాడటం పక్కా అంటున్నారు. అందుకే బైపోల్‌ను కమలం నేతలు సీరియస్‌గా తీసుకున్నట్టు తెలుస్తోంది. మొత్తంమీద జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థిని రంగంలోకి దింపేందుకు బీజేపీ సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్ల కోసం ఫైట్ చేస్తోంది. ఈ క్రెడిట్‌ను రేవంత్ రెడ్డి ఖాతాలో పడకుండా.. కమలం పార్టీ పెద్దలు బీసీ నేతకు టికెట్ ఇచ్చే ఆలోచనలో ఉన్నారట. అందుకే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో రెండు పార్టీలను దెబ్బతీయడంతో పాటు నిజమైన బీసీ పార్టీ తమదేనని ముద్ర వేసుకునేందుకు బీజేపీ పెద్దలు సరైనా అభ్యర్థి కోసం అన్వేషణ చేస్తున్నట్టు ప్రచారం సాగుతోంది. అయితే కూటమి వెళితే.. బీఆర్ఎస్ తెలంగాణ పై ఆంధ్రా పెత్తనం అని చెప్పి ఓటర్లను డైవర్షన్ చేసే అవకాశాలు లేకపోలేదు. ఇది బీజేపీ ఓటు బ్యాంకు గండి కొట్టి మొదటికే మోసం వచ్చే పరిస్థితులున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో బీజేపీ ఒంటరిగా తాడో పేడో తేల్చుకోవాలని బీజేపీ హార్డ్ కోర్ అభిమానులు చెబుతున్నారు. గట్టిగా ప్రయత్నిస్తే కూటమి మద్దతు లేకుండా బీజేపీ గెలిచే అవకాశాలున్నాయి. కూటమి వెళితే మాత్రం అంతే సంగతులని కింద స్థాయి కార్యకర్తలు చెబుతున్న మాట. మరి అధిష్ఠానం ఈ విషయాన్ని చెవికి ఎక్కించుకుంటుందా అనేది చూడాలి.

# యూపీలో ఘోర ప్రమాదం..

మొదటిపేజీ తరువాయి..

నలుగురు గాయపడ్డారు. మోతిగంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిహాగావ్ గ్రామానికి చెందిన 14 మంది ఒక బొలెరో వాహనంలో ఖర్గుపూర్‌లోని పృథ్వీనాథ్ ఆలయానికి పూజల కోసం బయలుదేరారు. మార్గమధ్యంలో వీరి వాహనం సరయూ కాలువలోకి దూసుకెళ్లింది. వాహనం నీటిలో మునిగిపోవడాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. కొందరు గ్రామ పెద్దకు విషయం చేరవేశారు.
సమాచారం అందుకున్న ఇటియాథోక్ పోలీసులు, స్థానికులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. నీటిలో మునిగిపోయిన వాహనం నుంచి మృతదేహాలను వెలికితీశారు. మృతులలో పురుషులు, మహిళలు, చిన్నారులు కూడా ఉన్నారు. ఈ దుర్ఘటనపై జిల్లా ఎస్పీ వినీత్ జైస్వాల్ మాట్లాడుతూ, “ఆలయానికి వెళుతుండగా బొలెరో వాహనం కాలువలో పడిపోవడంతో 11 మంది మరణించారు. స్వల్ప గాయాలతో బయటపడిన నలుగురిని రక్షించి జిల్లా ఆసుపత్రికి తరలించాం” అని తెలిపారు.
ఈ ప్రమాదంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు తలా రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన ‘ఎక్స్’ వేదికగా వెల్లడించారు.

# ఏఐతో కొన్ని ఉద్యోగాలకు ముప్పు తప్పదు

మొదటిపేజీ తరువాయి..

దేశాలకు ఏఐ ఒక గొప్ప వరంగా మారుతుందని, అనేక రంగాల్లో ఉత్పాదకతను పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఏఐ సామర్థ్యాలపై మాట్లాడుతూ, టెలిసేల్స్, టెలి సపోర్ట్ వంటి పనులతో పాటు సాధారణ కోడింగ్ టాస్క్‌లను కూడా ఏఐ సమర్థవంతంగా నిర్వహించగలదని బిల్ గేట్స్ పేర్కొన్నారు. అయితే, అత్యంత సంక్లిష్టమైన కోడింగ్ సవాళ్లను ఎదుర్కొనే స్థాయికి ఏఐ ఇంకా చేరుకోలేదని స్పష్టం చేశారు. ఈ స్థాయికి చేరడానికి ఒకట్రెండు సంవత్సరాలు పడుతుందా లేక దశాబ్ద కాలం పడుతుందా అనే దానిపై నిపుణుల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నాయని ఆయన వివరించారు. ఏఐ పరిశోధనలో కనిపిస్తున్న వేగవంతమైన పురోగతి తనను ఆశ్చర్యపరిచిందని గేట్స్ తెలిపారు. ముఖ్యంగా అల్ప ఆదాయ దేశాలలో విద్య, వైద్యం, వ్యవసాయం వంటి కీలక రంగాల్లో ఉత్పాదకతను పెంచడానికి ఏఐకి అపారమైన అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సరైన పద్ధతిలో వినియోగిస్తే, ఏఐ మానవాళి అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.
గతంలో పరిశ్రమల్లోకి రొబోటిక్ ఆర్మ్స్ వచ్చినప్పుడు బ్లూ-కాలర్ ఉద్యోగాలపై ఎలా ప్రభావం పడిందో, ఇప్పుడు ఏఐ రాకతో వైట్-కాలర్ ఉద్యోగాలపై అలాంటి ప్రభావమే ఉ ఒటుందని ఆయన పోల్చారు. ఈ మార్పులకు అనుగుణంగా ప్రపంచం సర్దుబాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.

# మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై కవిత సంచలన వ్యాఖ్యలు

కవిత ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ తనపై నల్గొండకు చెందిన నేత వ్యాఖ్యలు చేయడం వెనకాల బీఆర్ఎస్ పార్టీకి చెందిన కీలక నేత ఉన్నారని బాంబు పేల్చారు. అంతే కాకుండా.. నల్గొండలో పార్టీ ఓడిపోవడానికి కారణమైన వ్యక్తి ఈ రోజు నా గురించి కాంట్రవర్సీగా మాట్లాడితే.. బీఆర్ఎస్ సోదరులు స్పందించక పోవడం బాధకరమన్నారు. ఒక ఇంటి ఆడబిడ్డను పట్టుకుని మాట్లాడుతుంటే.. ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు.తన లెటర్ లీకేజీ వెనుకాల కూడా కొంత మంది కుట్రలు ఉన్నాయన్నారు. జగదీష్ గతంలో కవితపై చేసిన వ్యాఖ్యలపై కవిత కౌంటర్ లు ఇచ్చారు . కేసీఆర్ పెట్టిన దయ వల్ల పార్టీలో ఉన్న విషయం గుర్తు పెట్టుకొవాలన్నారు.
నల్గొండలో పార్టీ ఓటమికి కారణమైన లిల్లిపూట్ నేత తన గురించి మాట్లాడటం హస్యాస్పదం అన్నారు. తనకు సీఎం రమేష్ తెలుసని.. కానీ ఇటీవల కాలంలో ఆయనతో మాట్లాడలేదన్నారు. తనను బద్నాం చేసి, పార్టీకి దూరం చేసి ఒంటరిని చేయాలని అనుకుంటున్నారని చెప్పారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967